PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 270 | విజయవాడ, ఆదివారం 5 మే 2024 | 12 పేజీలు +8+ స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 5 May 2024 | Rs

గ్రామీణ ప్రాంతాల్లో క్షీణించిన నిజ వేతనాలు!

- తగ్గిన డిమాండ్, కొనుగోలు శక్తి
- ఫిబ్రవరిలో 3.1శాతం మేర క్షీణత

10

11

టైటిల్ విజేత ముంబయి సిటీ

ఫైనల్లో మోహన్ బగాన్‌పై 3-1గోల్స్ తేడాతో గెలుపు

నేడు నీట్ పరీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్య విద్యా కోర్సులకు సంబంధించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)కు రాష్ట్రంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 29 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, తెనాలి, నరసరావుపేట, మచిలీపట్నం, మంగళగిరి, అమరావతి, అనంతపురం, భీమవరం, చీరాల, చిత్తూరు, ఏలూరు, గూటీ, గూడూరు, కడప, కాకినాడ, నంద్యాల, ఒంగోలు, ప్రొద్దుటూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, సూరంపాలెం (తూర్పుగోదావరి), తాడేపల్లిగూడెం, తణుకు, విజయనగరంలో నీట్ పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని అధికారులు కోరారు.

తిరుమలలో వడగళ్ల వాన

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలో మూడు రోజులుగా వడగళ్లతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. సూర్యుడి భగభగలతో దాదాపు 42 డిగ్రీలుగా ఉన్న ఉష్ణోగ్రతలు వర్షాల రాకతో 20 డిగ్రీలకు తగ్గి శేషాద్రి వాతావరణం చల్లబడింది. గురువారం మొదలై..శనివారం మధ్యాహ్నం కూడా వడగళ్లతో కూడిన వర్షం పడింది. భారీ ఈదురు గాలుల వల్ల యాత్రికులు కొద్దిపాటి ఇబ్బందులకు గురయ్యారు. వేసవితాపంతో విలవిల్లాడిన యాత్రికులు వానజల్లులను ఆస్వాదిస్తూ తడిసిముద్దయ్యారు. భారీగా కురిసిన వర్షానికి తిరుమలలోని నాలుగు మాఢ వీధులు జలమయమయ్యాయి. శ్రీవారి దర్శనానికి వెళ్ళిన యాత్రికులు బయటకు వచ్చిన తర్వాత వర్షంలో తడిచి ముద్దయ్యారు. తిరుమల పరిసర ప్రాంతమంతా వాతావరణం ఆహ్లాదకరంగా చల్లగా మారిపోవడంతో స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

హెచ్‌డి రేవణ్ణ అరెస్టు

మహిళ అపహరణ కేసులో అదుపులోకి తీసుకొన్న సిట్

ఆయన తనయుడు ప్రజ్వల్‌పై బ్లూ కార్నర్ నోటీసులు!

దేవెగౌడ్ నివాసంలో హెచ్‌డి రేవణ్ణను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

బెంగళూరు : మాజీ మంత్రి, హోలెనరసిపుర ఎంఎల్ఎ హెచ్‌డి రేవణ్ణను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. పద్మనాభ నగర్‌లో తన తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ నివాసంలో శనివారం సాయంత్రం 6.45గంటలకు ఈ అరెస్టు జరిగింది. ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు రేవన్న ముందస్తు బెయిల్‌ను తిరస్కరించిన నిముషాల వ్యవధిలోనే అరెస్టు చేశారు. సిట్ బృందాలు రేవన్నను అరెస్టు చేయడానికి వెళ్లినప్పుడు హై డ్రామా నడిచింది. మాజీ ప్రధాని నివాసంలో రేవన్న వున్నారని నిఘా వర్గాల ద్వారా సమాచారం తెలుసుకున్న సిట్ అధికారులు కోర్టు ఉత్తర్వులు వెలువడిన నిముషాల వ్యవధిలోనే పద్మనాభ నగర్ నివాసం గేటు తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. గేట్లు తెరవకపోవడంతో బద్దలు కొట్టడానికి ఆలోచిస్తున్న నేపథ్యంలో రేవణ్ణ స్వయంగా ఇంటి తలుపులు తెరుచుకుని వచ్చి మరీ పోలీసులకు లొంగిపోయారని సంబంధిత వర్గాలు తెలిపాయి. బయట గేట్ల వద్ద ఇంత హై డ్రామా నడుస్తుంటే దేవెగౌడ ఆ సమయంలో ఇంట్లోనే వున్నారని ఆ వర్గాలు ధ్రువీకరించాయి. నగరంలోని సిఐడి హెడ్‌క్వార్టర్స్‌లో సిట్ కార్యాలయానికి రేవణ్ణను తీసుకుని వచ్చారు.

మైసూరు జిల్లాలోని కెఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఈ నెల 2న నమోదైన కిడ్నాపింగ్ కేసులో రేవణ్ణను అరెస్టు చేశారు. లైంగిక బాధితురాలు ప్రస్తుతం పరారీలో వున్న హసన్ ఎంపి, తన కుమారుడైన ప్రజ్వల్ రేవన్నకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పకుండా అడ్డుకునేందుకు గానూ హెచ్‌డి రేవన్న ఆదేశాల మేరకు ఆమెను ఏప్రిల్ 29న కిడ్నాప్ చేశారు. తనను విడిచిపెట్టాల్సిందిగా వేడుకుంటున్నప్పటికీ ప్రజ్వల్ ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టడం ఆ వీడియోలో కనిపిస్తోంది. బాధితురాలి కుమారుడు కెఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో దాని ఆధారంగా రేవణ్ణపై, ఆయన సన్నిహిత సహచరుడు సతీష్ బాబుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సతీష్ బాబును శుక్రవారం అరెస్టు చేశారు.

రేవణ్ణ ముందస్తు బెయిల్‌ను కోర్టు తిరస్కరించడానికి కొద్ది గంటలు ముందుగానే శనివారం మధ్యాహ్నం సిట్ అధికారులు కిడ్నాప్ అయిన మహిళను రక్షించారు. మైసూరు జిల్లా హన్సూర్ తాలుకాలో కలెనహళ్లిలో రేవన్న సన్నిహిత సహచరుడు రాజశేఖర్ ఫార్మ్‌హౌస్‌లో ఆమెను నిర్బంధించారు.

ప్రజ్వల్‌పై బ్లూ కార్నర్ నోటీసులు

హసన్ ఎంపి ప్రజ్వల్ రేవన్నపై సిబిఐ బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేసే అవకాశం వుందని సిట్ అధికారులు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు శనివారం తెలియజేశారు. సిట్ అధికారులతో కీలక సమావేశాన్ని నిర్వహించిన ముఖ్యమంత్రి, ప్రజ్వల్‌ను అరెస్టు చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు సిఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. విమానాశ్రయాల నుండి తమకు సమాచారం అందగానే నిందితుడిని వెనక్కి రప్పించి, అరెస్టు చేస్తామని సిట్ అధికారులు హామీ ఇచ్చారని ఆ ప్రకటన తెలిపింది. అంతర్జాతీయ పోలీసు సహకార సంస్థ ఇంటర్‌పోల్ ఈ బ్లూ కార్నర్ నోటీసు జారీ చేస్తుంది. ఒక వ్యక్తి మిగతా2లో

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఓ తుగ్లక్ చర్య

- కేంద్రం చర్యను చంద్రబాబు ఎందుకు ఖండించట్లేదు : వడ్డే శోభనాద్రీశ్వరరావు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శోభనాద్రీశ్వరరావు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ని రద్దు చేస్తానని చెబుతున్న టిడిపి అధినేత చంద్రబాబు కేంద్ర బిజెపి ప్రభుత్వ చర్యను ఎందుకు నిరసించడం లేదని ప్రశ్నించారు. విభజన హామీలు ఇప్పటికీ నెరవేర్చకపోతే పదేళ్ల కాలంలో రాష్ట్ర పాలకులు ఎందుకు ప్రశ్నించడలేదని నిలదీశారు.

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ని ఎన్నికల ముందు జగన్ నెత్తికెత్తుకోవడం తుగ్లక్ చర్యకు నిదర్శనమని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్, మాజీ ఎంపి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ 2019లో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ని ప్రదిపాదించిందన్నారు. దాన్ని కేంద్రంలోని బిజెపి సర్కారు రాష్ట్రాలకు పంపించిందని వివరించారు. దేశంలో ఈ యాక్ట్‌ను ఎక్కడా అమలు చేయడం లేదని, మోడీకి వీరభక్తుడైన జగన్ మాత్రం రాష్ట్రంలో హడావుడిగా అమలు చేశారని తెలిపారు. అధికారంలోకొస్తే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని తెలిపారు. ఇండియా వేదికను గెలిపించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీ పదేళ్ల పాలనలో దేశ సంపద అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు దోచిపెట్టారన్నారు. పొత్తు కుదుర్చుకోవడం ద్వారా మోడీకి చంద్రబాబు, పవన్ దాసోహమయ్యారని, పరోక్ష పొత్తుతో జగన్ తొత్తుగా మారాడని విమర్శించారు. దేశంలో రైతుల ఉద్యమం, మణిపూర్ అల్లర్లు వంటి ఘటనలప్పుడు కూడా చంద్రబాబు, పవన్, జగన్ నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. జగన్, చంద్రబాబు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడమే తప్ప, మోడీ సర్కార్ చేసే తప్పులను ఖండించడంగానీ, మిగతా2లో

సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రాధిక

న్యాయం చేస్తాం...

- రోహిత్ వేముల తల్లికి తెలంగాణ సిఎం హామీ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

హెచ్‌సియు విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యకు కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రోహిత్ వేముల కేసులో నిందితుల ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు లేవని పోలీసులు కోర్టుకు క్లోజర్ రిపోర్ట్ సమర్పించడం, కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ఆందోళనతో కేసు రీ ఓపెన్ చేస్తామని డిజిపి ప్రకటించిన నేపథ్యంలో రోహిత్ వేముల తల్లి రాధిక, ఇతర కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ కేసులో తమకు న్యాయం చేయాలని ఆమె సిఎంను కోరారు. కేసు పునర్విచారణ చేపట్టి అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించి న్యాయం జరిగేలా చూస్తామని ఆమెకు సిఎం హామీ ఇచ్చారు.

రోహిత్ వేముల కేసు రీ ఓపెన్

- సమగ్ర దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

10

మరో ఇద్దరు మృతి

- ఆగని పింఛను మరణాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పింఛను కోసం బ్యాంకులకు వచ్చి, వడదెబ్బకు గురై మృత్యువాత పడుతున్న సంఘటనలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయి. తాజాగా శనివారం ఇద్దరు మరణించారు. తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం కోటమంగాపురం గ్రామానికి చెందిన ఎం. కన్నెమ్మ (70) తన పింఛన్ సొమ్ము కోసం రెండు రోజులుగా స్వగ్రామం నుంచి పిచ్చాటూరుకు వెళ్లి వచ్చేవారు. మండుటెండలో తిరగడంతో వడదెబ్బకు గురై మరణించారు. బాపట్ల జిల్లా మార్టూరులోని గొట్టిపాటి హనుమంతరావు కాలనీకి చెందిన సయ్యద్ గాలీబ్ (60) తన పింఛను సొమ్మును మార్టూరులోని బ్యాంకు నుంచి తీసుకుని రెండు కిలోమీటర్ల దూరంలోని తన ఇంటికి సైకిల్ మీద వెళ్లారు. వడదెబ్బ తగలడంతో తీవ్ర అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచారు. బ్యాంకుల వద్ద పింఛనుదారుల ఇబ్బదులు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నాయి.

పోస్టల్ బ్యాలెట్ గందరగోళం

- జిల్లా మార్పులతో ఇబ్బందులు

కృష్ణా జిల్లా మచిలీపట్నం ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- యంత్రాంగం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో గందరగోళం నెలకొంది. ఎన్నికల విధులు పాల్గొనే ఉద్యోగులకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది. జిల్లా మార్పుతో ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం తూర్పుగోదావరి జిల్లాలో విలీనమైంది. జగ్గంపేట, గండేపల్లి మండలాలు కాకినాడ జిల్లాలో ఉన్నాయి. గోకవరం మండలంలో పోస్టల్ బ్యాలెట్‌కు 261 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 14 మంది మొదటి రోజు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రానికి వచ్చారు. వారికి అక్కడ ఓట్లు లేవని సిబ్బంది చెప్పారు. జిల్లా మార్పు నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి ఉద్యోగులు తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో ఓటు వేయకుండానే వెనుదిరిగారు. అనంతపురం జిల్లాలోనూ ఇటువంటి పరిస్థితే తలెత్తడంతో కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించారు. రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని ఉద్యోగులకు రాప్తాడులోనే ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో రాత్రి ఏడు గంటల తరువాత పోస్టల్ బ్యాలెట్ నమోదు ప్రారంభమైంది. ఈ కేంద్రానికి చెందిన అనంతపురం జిల్లా ఉద్యోగులు కొందరు శిక్షణ నిమిత్తం వచ్చారు. వీరంతా అనంతపురం జిల్లా పరిధిలోనే ఓటు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు తెలపడంతో గందరగోళం నెలకొంది. ఆ తర్వాత ఉన్నతాధికారుల సూచన మేరకు కదిరిలోనే ఓటు వేసే అవకాశం కల్పించడంతో ఆలస్యమైంది. ఎక్కడ పనిచేసే వారు అక్కడే ఓటు వేయాలనే సమాచారాన్ని అధికారులు ముందుగా ఇవ్వకపోవడంతో ఏలూరు జిల్లాలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో ఉదయం పది గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఉద్యోగులు చొరబడడంతో కొంత గందరగోళం చోటుచేసుకుంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో వైసిపి, టిడిపి ఏజెంట్ల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుని తోపులాటకు దారితీసింది. అల్లూరి జిల్లాలో తొలిరోజు మొత్తం 683 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. ప్రకాశం జిల్లాలోనూ పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైంది. పలు జిల్లాల్లో ఆ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు.

తేదీ మార్పుపై నిరసన

కృష్ణా జిల్లా మచిలీపట్నం చిలకలపూడి పాండురంగ హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఓటు వేసేందుకు వచ్చిన అంతర్ జిల్లా ప్రభుత్వోద్యోగులు ఆందోళనకు దిగారు. 4వ తేదీనే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని తమకు ఆర్డర్ కాపీ ఇచ్చి ఇప్పుడు తేదీ మారిస్తే ఎలా అని అధికారులను ప్రశ్నించారు.

సామాజిక న్యాయానికి బిజెపి తూట్లు

- అటవీ చట్టాలు నిర్వీర్యం, ఉత్పత్తులకు దక్కని 'మద్దతు'
- వంతపాడుతున్న టిడిపి, వైసిపి
- 'ఇండియా' గెలుపుతోనే న్యాయం : వి శ్రీనివాసరావు

కూనేరు సంతలో ఓటరుతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడవిబిడ్డలనూ వదిలిపెట్టడం లేదని, రాజ్యాంగబద్ధంగా సాధించుకున్న హక్కులను హరించి అటవీ సంపదను, వనరులను కార్పొరేట్లకు దోచిపెడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. గడిచిన పదేళ్లలో సామాజిక న్యాయానికి బిజెపి అడుగడుగునా తూట్లు పొడిచిందన్నారు. దానికి రాష్ట్రంలోని టిడిపి, వైసిపి వంత పాడుతున్నాయని వి శ్రీనివాసరావు అన్నారు. వామపక్షాలు, ఇండియా వేదిక గెలుపుతోనే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కొమరాడ, కూనేరు గ్రామాల్లోనూ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండల కేంద్రాల్లోనూ శనివారం జరిగిన సిపిఎం ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. కూనేరు సంతలోనూ, ఇతక గ్రామాల్లోనూ సిపిఎం నాయకులకు పూలమాలలు, హారతులతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జరిగిన సభల్లో శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తోందన్నారు. అందులో భాగంగానే 5వ షెడ్యూల్, పీసా, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి అడవులు, కొండ కోనలను దోచుకోవడానికి, కార్పొరేటర్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు. ఇప్పుడు ముస్లిముల రిజర్వేషన్లు ఎత్తి వేస్తున్న బిజెపి... తరువాత అందరి హక్కులనూ దెబ్బతీస్తుందన్నారు. మత ఘర్షణలు సృష్టించి దేశంలో అధికారం నిలుపుకోవడానికి ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మన్యంలో జీడి, అరకులోయలో కాఫీ సహా అనేక గిరిజన, వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని తెలిపారు. అటవీ సంరక్షణ చట్టం పేరిట పోడు పట్టాలను వెనక్కి తీసుకుంటున్నారన్నారు. వీటన్నిటికీ సిపిఎం, ఇండియా వేదిక అడ్డుకట్ట వేస్తుందని తెలిపారు. అదాని కోసం రాజమండ్రి నుంచి మిగతా2లో

అధికారం కోసమే హిందువుల్లో భయాన్ని సృష్టిస్తున్నారు!

- ప్రధాని మోడీపై ఫరూక్ అబ్దుల్లా విమర్శ

శ్రీనగర్ : అధికారాన్ని అంటిపెట్టుకుని వుండేందుకే ప్రధాని నరేంద్ర మోడీ హిందువుల్లో భయాందోళనలను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా విమర్శించారు. 2014లో తనను ఈ పదవిలో కూర్చోబెట్టిన సామాన్యుల సమస్యల గురించి అస్సలు మాట్లాడడం లేదని అన్నారు. ఈ 'విభజించి పాలించు రాజకీయాలు'కు దూరంగా వుండాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపి అభ్యర్థి అగా సయ్యద్ రుహుల్లాకు మద్దతుగా శ్రీనగర్‌లోని ఖాన్‌యార్ ప్రాంతంలో ఎన్నికల ర్యాలీనుద్దేశించి అబ్దుల్లా శనివారం ప్రసంగించారు. మంగళసూత్రాలు లాక్కుని వాటిని అమ్మి ముస్లింలకు డబ్బిస్తారు అని పదే పదే ప్రచారం చేస్తూ హిందువుల్లో భయాన్ని నెలకొల్పేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారు. మా తల్లులు, సోదరీమణుల మెడల్లోని మంగళ సూత్రాలు లాక్కునే చెడ్డవాళ్లలా మేం కనిపిస్తున్నామా? అని ఆయన ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే, ప్రజల ఆదాయాలపై పన్నులు వేస్తారని, రెండు ఇళ్లు వుంటే ఒకటి లాక్కుని ముస్లింలకు ఇస్తారని ఏవేవో చెబుతున్నారని అన్నారు. 'ముస్లింలు అంటే విద్వేష భావం పాదుకునేలా ప్రధాని వ్యవహరిస్తున్నారు, పైగా ముస్లింలు పిల్లలను ఎక్కువగా కంటారని అంటున్నారు, అనేకమందికి పిల్లలే లేరు, అయిన పిల్లలు లేని ఆయనకు పిల్లల గురించి ఏం తెలుసు? ఆయనకు భార్య అంటే విలువ లేదు, అటువంటప్పుడు పిల్లల విలువ ఎలా తెలుస్తుంది?" అని అబ్దుల్లా ప్రశ్నించారు. దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టాలన్నది ఆయన ప్రయత్నమని, దాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు. అసత్యాలు ప్రచారం చేసే మోడీని గద్దె దింపాలని అబ్దుల్లా పిలుపునిచ్చారు. సామాన్యులు ఎదుర్కొనే సమస్యల గురించే ప్రధాని ప్రస్తావించడం లేదని విమర్శించారు. పదేళ్లలో అన్ని ధరలు పెరిగిపోయాయి. విద్యుత్ లేని ఇళ్లలో కూడా స్మార్ట్ మీటర్లు పెట్టేశారని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా వుండి ఈ విభజన రాజకీయాలను తీవ్రంగా నిరసించాలని కోరారు.

నిజ్జర్ హత్య కేసులో ముగ్గురు అరెస్టు

ఒట్టావా : ఖలిస్తాన్ వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుతో సంబంధమున్న ముగ్గురు భారత జాతీయులను కెనడా పోలీసులు అరెస్టు చేశారు. తమ దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదని, ఈ హత్యలో మరింతమంది పాత్ర వుండి వుండవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. ఎడ్మంటన్‌లో నివసిస్తున్న కరణ్ బ్రార్ (22), కమల్‌ప్రీత్ సింగ్ (22), కరణ్‌ప్రీత్ సింగ్ (28)లపై ఫస్ట్ డిగ్రీ హత్య, హత్యకు పాల్పడేందుకు కుట్ర పన్నిన అభియోగాలను నమోదు చేశారు. కెనడా పౌరుడైన నిజ్జర్ (45)ను బ్రిటీష్ కొలంబియాలోని సర్రేలో గురుద్వారా వెలుపల హత్య చేసేందుకు భారత ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి వుంటుందని భావిస్తున్న బృందంలో వీరు సభ్యులని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు.

7న ఆకాశవాణి, డిడిలో సిపిఎం నేతల ప్రసంగాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆకాశవాణి, దూరదర్శన్‌లో ఈనెల 7వ తేదీన సిపిఎం నాయకుల ప్రసంగాలు ప్రసారం కానున్నాయి. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఏడోతేదీ సాయంత్రం ఐదుగంటలకు ఆకాశవాణిలో ప్రసంగిస్తారు. అదేరోజు సాయంత్రం 8.15 గంటలకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ దూరదర్శన్‌లో ప్రసంగించనున్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై రాజకీయ పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై రాజకీయ పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1178వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంటును పరిరక్షించడానికి నీతినిజాయితీగా ముందుకు వచ్చే వారికే ఉక్కు కార్మికులు, నిర్వాసితుల మద్దతు ఉంటుందన్నారు. విశాఖ ఉక్కును అన్ని విధాలుగా నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ, స్టీల్ యాజమాన్య కుట్రలను తిప్పికొట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. అందుకోసం జరిగే పోరాటాలను అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ అవకాశం

- ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదరరావు కోరారు. ఎన్నికల విధులు కేటాయించటం వల్ల ఏ ఒక్క ఉద్యోగీ తన ఓటు హక్కును కోల్పోరాదని, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించాలని ఇసిని కోరారు. నియోజకవర్గాల పరిధిలో ఎంతమంది ఉద్యోగులను ఎన్నికల విధులకు కేటాయించారు? ఎంతమందికి ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఆర్ఓలు ఇవ్వబోతున్నారో నేటికీ స్పష్టమైన సమాచారం అందుబాటులో లేదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల కొత్తగా ఎన్నికల విధులకు కేటాయించబడ్డ ప్రతి అంగన్వాడీ, కాంట్రాక్టు ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ముస్లింలకు అండగా ఉంటా !

- రిజిస్ట్రేషన్, పింఛన్ల విషయంలో తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు
- హిందూపురం, పలమనేరు, నెల్లూరులో సిఎం జగన్

హిందూపురం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం

ప్రజాశక్తి - యంత్రాంగం

'ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చాం. బిజెపి ప్రభుత్వం ఓ వైపు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని శపథం చేస్తుంటే ఆ పార్టీతో చంద్రబాబునాయుడు పొత్తు పెట్టుకొని ఊసరవెల్లి రాజకీయం చేస్తున్నారు' అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, చిత్తూరు జిల్లా పలమనేరు, నెల్లూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో సిఎం జగన్ ప్రసంగించారు.

ఎన్‌డిఎలో కొనసాగుతూ ముస్లింలకు చంద్రబాబు ఏలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. తాను ధైర్యంగా చెబుతున్నానని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉంచి తీరుతామన్నారు. ఇది జగన్ మాట అని, దీని కోసం ఎంత దూరమైనా పోరాటం చేస్తానని చెప్పారు. చంద్రబాబు ఈ మాట మోడీ సభలో చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఎన్‌డిఎ నుంచి బయటకు రాగలరా? ఓ వైపు ఎన్‌డిఎలో కొనసాగుతూ ముస్లింలకు వ్యతిరేకమైనా వారితోనే ఉన్నారన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు ముస్లింలకు మతం ప్రాతిపదికన ఇచ్చినవి కాదని, వారిలో కూడా పఠాన్, సయ్యద్ వంటి ఉన్నత వర్గాలకు వర్తించడం లేదన్నారు. కేవలం పేదరికం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో ముస్లిముల కోసం ఉర్దూను రెండో అధికార భాషగా చేశానని, నలుగురు. ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలతోపాటు డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ శాసన మండలి స్పీకర్ పదవి ఇచ్చామని వివరించారు. ల్యాండ్ టైటిల్ యాక్టు ద్వారా పేదల భూములను లాగేసుకుంటారంటూ టిడిపి అధినేత చంద్రబాబు చెబుతున్న మాటలు అబద్ధమని చెప్పారు. ల్యాండ్ టైటిల్ యాక్టు అన్నది రైతులకు శాశ్వత హక్కు కల్పించే కార్యక్రమంగా తాము చేపట్టినట్టు వివరించారు. వంద ఏళ్ల నాటి రికార్డులను సరిచేసి ప్రభుత్వం తరపున భూములకు గ్యారెంటీ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూములు లాగేసుకునే వాడు కాదని...భూములు పంచేవాడని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్లలో కార్డు-1 ఉన్న సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసి కార్డు-2 కు తీసుకెళ్లామన్నారు. ప్రజలు మరింత సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా మార్పులు చేపడితే దాన్ని తప్పుబడుతూ టిడిపి ప్రచారాన్ని చేపట్టిందని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలోనూ ఇదే రకమైన తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కి తరువాత అమలు చేయకుండా మోసం చేసారని విమర్శించారు. రాబోవు ఐదేళ్లలో ప్రతి పేదవాడి భవిష్యత్ బాగుపడాలన్నా, సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలన్నా వైసిపిని ఆదరించాలని కోరారు. తమ పాలనలో గ్రామాల్లో దాదాపు 600 రకాల సేవలను గ్రామ సచివాలయాల్లో అందుబాటులోకి తీసుకొచ్చామని, వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటికే పారదర్శకంగా సేవలందిస్తున్నామన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై టిడిపి ఆరోపణలపై నివేదిక ఇవ్వండి

- సిఐడికి ఇసి ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై చేస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అడిషనల్ డిజి సిఐడి (సైబర్ సెల్)ను ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు ఎమ్ఎన్ హరీంధర్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడంతోపాటు ఐవిఆర్ కాల్స్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.. ఎన్నికల కమిషన్‌కు గతనెల 29న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో ఎన్నికల కమిషన్ స్పష్టంగా పేర్కొంది.

ప్రమాదకర స్థితిలో దేశం

- మోడీని గద్దె దింపి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- తిరుపతి ఎన్నికల సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ప్రస్తుతం దేశం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నరేంద్ర మోడీని గద్దె దింపాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. తిరుపతిలో శనివారం జరిగిన ఆ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి పి.మురళీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. తొలుత బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార ర్యాలీని ప్రారంభించారు. రాజీవ్ గాంధీ విగ్రహం సర్కిల్లో జరిగిన సభను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికల్లో కోటీశ్వరులకు.. పేదలకు మధ్య పోటీ ఉందన్నారు. రూ.వందల కోట్లు ఆస్తులు కలిగిన అభ్యర్థులు బరిలో ఉన్నారని, వారితో సాధారణ కార్మికులు, మధ్య తరగతికి చెందిన అభ్యర్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. డబ్బులతో ఓట్లు కొనాలని రకరకాల వ్యూహాలు చేస్తున్నారని, దీనికి ప్రజలు అడ్డుకట్ట వేయాలని కోరారు. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ పేదలకు, మహిళలకు, రైతులకు, కార్మికులకు చేసింది ఏమీ లేదన్నారు. కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ, వాళ్ల వృద్ధి కోసం పని చేశారని విమర్శించారు. మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం చాలా ప్రమాదకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఉచితంగా ఇసుక, టిడ్కో ఇళ్లు

- చింతలపూడి ఎత్తిపోతల కల నెరువేరుస్తాం
- దర్శి, నూజివీడు, కాకినాడలో చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - యంత్రాంగం

ట్రాక్టర్ ఇసుకను రూ.1000 నుంచి రూ.5000 సిఎం జగన్ పెంచారని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక మాఫియాను తుంగలో తొక్కేస్తామని, ఉచిత ఇసుకను అందిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉద్యోగస్తులకు పిఆర్‌సి, ఇంటీరియమ్ రిలీఫ్, మొదటి తేదీన జీతాలు, రిటైర్ ఉద్యోగస్తులకు మొదటి తేదీన పెన్షన్ ఇచ్చే బాధ్యత తమదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రావాల్సిన బకాయిలు ఇస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఉచితంగా అందిస్తామని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు కార్పొరేషన్ రుణాలు అందిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా దర్శి గడియార స్తంభం సెంటర్, ఏలూరు జిల్లా నూజివీడు, కాకినాడలో జరిగిన ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ప్రసంగించారు. నాడు క్వార్టర్ మద్యం రూ.60 ఉంటే నేడు రూ.200కు పెరిగిందని, రూ.140 ఎవరి జేబులోకి వెళుతున్నాయని ప్రశ్నించారు. పట్టాదారు పాసు పుస్తకం చూస్తే జగనన్న భూ హక్కు చట్టం ఉందని, భూమి ప్రజలది బొమ్మ జగన్‌దా? అని ప్రశ్నించారు. 'ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తెచ్చారు. మీ భూమి మీది కాదు. మీ భూమి జగన్ గుప్పెట్లో ఉంది' అని వివరించారు. తన తండ్రి మరణానికి కారణం రిలయన్స్ అని అన్నారని, అధికారంలోకి వచ్చాక ఆ సంస్థ వ్యక్తికే ఎంపి పదవి ఇచ్చారని విమర్శించారు. మనం కట్టే పన్నులతోనే

ప్రకాశం జిల్లా దర్శిలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

వలంటీర్లకు రూ.ఐదు వేలు జీతాలు ఇస్తున్నారని, ఎన్నికల డ్యూటీలో వారిని పెట్టవద్దని చెబితే పేదవాళ్లపై కక్షకట్టి ఏప్రిల్ నెలలో 33 మంది చనిపోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఇప్పుడు నేరుగా ఇంటి వద్ద ఇవ్వకుండా బ్యాంకులో వేస్తున్నారని, బ్యాంకుల చుట్టూ తిరగలేక ఇప్పటికే ఏడుగురు చనిపోయారని చెప్పారు. అందరికీ సెంటు భూమి ఇచ్చి సిఎం మాత్రం వందల గదుల ప్యాలెస్‌లో ఉంటున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే నూజివీడుకు అవుటర్ రింగ్‌రోడ్డు వచ్చేదని, అమరావతికి పూర్వవైభవం తెస్తామన్నారు. జగన్‌ది క్లాస్‌వార్ కాదని క్యాష్ వారని ఎద్దేవా చేశారు. తాను ఇచ్చేవాడినే కానీ తీసేవాడిని కాదని, జగన్ కంటే 20 శాతం అదనంగా ఇస్తామని చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, ఇసుక, మట్టి దోపిడీ సాగిందని ఆరోపించారు. నూజివీడు నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, సమస్యలను తీరుస్తామని, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని, చింతలపూడిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నూజివీడు నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, సమస్యలను తీరుస్తామని, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నూజివీడు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విపరీతంగా పెరిగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉక్కు పాదం మోపుతామని అన్నారు. కాకినాడ పోర్టును బంగారం గనిగా మార్చి అక్రమాలకు పాల్పడుతున్నారని విరుచుకుపడ్డారు. అమరావతిని నాశనం చేయడమే కాక పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని విమర్శించారు. ప్రశాంతతకు మారుపేరు అయిన ఈస్ట్ గోదావరిలో రౌడీయిజం పెరిగిపోయిందని, గోదావరి సాక్షిగా ఈ జిల్లాను నాశనం చేస్తుంటే చూస్తూ వదిలి పెట్టనని హెచ్చరించారు. జగన్ పాలన వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిపోయిందని మండిపడ్డారు. 900 కిలోమీటర్ల సుదీర్ఘ సాగర తీర ప్రాంతం ఉన్నా ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు.

ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచేశారు

సినీ నటుడు బాలకృష్ణ

ప్రజాశక్తి - యలమంచిలి (అనకాపల్లి)

'ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చారు.. అందరి నడ్డి విరిచారు. ప్రశ్నించేవాడిని నోరెత్తకుండా చేశారు... యువతను గంజాయికి బానిసలను చేశారు.. ఆస్తులు కాజేశారు.. భూములు దోచుకోవడం వంటి చర్యలకు పాల్పడి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు' అంటూ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సిఎం జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ దిమిలి జంక్షన్‌లో శనివారం స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో చేపట్టిన ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. జగన్, బొత్స, సుబ్బారెడ్డి, సాయిరెడ్డితో కూడిన దుష్టచతుష్టయానికి తీసిపోని రీతిలో మైనింగ్, భూముల ఆక్రమణ, దౌర్జన్యాలతో ఆరితేరిన ఎమ్మెల్యే కన్నబాబురాజును ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చిన్నప్పటి నుంచీ నోరు తెరిస్తే జగన్ అబద్ధాలే మాట్లాడుతున్నారని ఆయన చెల్లెలే విమర్శిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తొలుత బాలకృష్ణ అనకాపల్లి నుంచి జాతీయ రహదారి మీదుగా యలమంచిలి మున్సిపాల్టీ వరకూ రోడ్‌షో నిర్వహించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు, జనసేన యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ ఉన్నారు.

ఎన్నికల విధుల్లోని ఉద్యోగులకు ఒక రోజు స్పెషల్ లీవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఒక రోజు ప్రత్యేక సెలవును ఎన్నికల కమిషన్ మంజూరు చేసింది. ఈ మేరకు సిఇఓ ముఖేష్‌కుమార్‌మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించి ఇసి సూచనలతో ప్రభుత్వం జిఓఆర్‌టి నెంబరు 845ను విడుదల చేసింది. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల అభ్యర్థన మేరకు క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సెక్రటరియేట్ విభాగాలు/ హెచ్‌ఓడిలు, జిల్లా కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఓ తుగ్లక్ చర్య

మొదటిపేజీ తరువాయి

కనీసం ఇది తప్పని చెప్పడంగానీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. వ్యవసాయం వంటి అంశాలు ఉమ్మడి అజెండాలో ఉన్నప్పటికీ కేంద్రం పెత్తనం చేస్తూ ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నా వీరు ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని పేర్కొన్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కెవిఎల్.రావు తనయుడు విజయ్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు బోడా లక్ష్మీవెంకట ప్రసన్న (రాజమండ్రి సిటీ), బాలేపల్లి మురళీధర్ (రాజమండ్రి రూరల్), ముండ్రు వెంకట శ్రీనివాస్ (రాజానగరం), పెద్దిరెడ్డి సుబ్బారావు (నిడదవోలు), మార్టిన్ లూథర్ (గోపాలపురం), అరిగెల అరుణకుమారి పాల్గొన్నారు.

హెచ్‌డి రేవణ్ణ అరెస్టు

మొదటిపేజీ తరువాయి

గుర్తింపు, ఎక్కడున్నదీ సమాచారం లేదా నేరానికి సంబంధించిన కార్యకలాపాలు వంటి అదనపు సమాచారాన్ని సభ్య దేశాల నుండి సేకరించేందుకు ఈ నోటీసులు జారీ చేస్తారు. భారత్‌లో ఇంటర్‌పోల్ వ్యవహారాలు చూసే నోడల్ సంస్థ సిబిఐని నోటీసులు జారీ చేయాల్సిందిగా సిట్ కోరిందని అధికార వర్గాలు తెలిపాయి. సిబిఐ నోటీసులు జారీ చేస్తే ప్రజ్వల్ ఎక్కడున్నారో సమాచారం తెలుస్తుందని సిట్ భావిస్తోంది. ప్రజ్వల్ రేవన్నను అరెస్టు చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ కేసులో పాత్ర వున్న మిగిలిన వారిపై కూడా నిర్ణయాత్మక, కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మోడీ పర్యటనపై టిడిపిలో ఆందోళన

- హోదా, విభజన హామీలు, 'ఉక్కు' పై స్పందిస్తారా?
- హామీ ఇవ్వకపోతే ఇబ్బంది అంటున్న నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారంపై టిడిపి నాయకుల్లో ఆందోళన నెలకొంది. పోలింగ్‌కు ఐదు రోజులు ముందు పర్యటన ఉండటంతో నేతల్లో ఉత్కంఠకు గురవుతున్నారు. సాధారణంగా జాతీయ స్థాయి నాయకులు ఎన్నికల ప్రచారానికి వస్తే తమకు కొంత బలం వస్తుందని రాష్ట్రస్థాయి నేతలు ఆశిస్తారు. అయితే ఇందుకు భిన్నంగా మోడీ పర్యటనపై టిడిపి నాయకులతో పాటు జనసేన నాయకులు స్పందిస్తున్నారు. టిడిపి-జనసేనతో బిజెపి కలిసిన తరువాత మార్చి 17వ తేదిన ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభను నిర్వహించిన సంగతి తెలిసిందే. నరేంద్రమోడీతో పాటు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఈ సభకు హాజరయ్యారు. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి వంటి వాటిపై కొన్ని హామీలను మోడీ ప్రకటిస్తారని మూడు పార్టీల నాయకులు భావించారు.

రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూశారు. అయితే ఈ అంశాల జోలికే వెళ్లకపోవడంతో కార్యకర్తల నుంచి అగ్రనేతల వరకు మోడీ పర్యటన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలతో పాటు రాష్ట్రానికి ఇస్తున్న జలజీవన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను గురించి మాట్లాడటం తప్ప పదేళ్ల నుంచి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పలేకపోయారు. పసలేని మోడీ ప్రసంగాన్ని ప్రజలు, తమ పార్టీ కార్యకర్తలు మార్చిపోవడానికి చాలా సమయం పట్టిందని టిడిపి అంటున్నారు. ఇప్పుడు పోలింగ్‌కు ఐదు రోజుల ముందు మోడీ పర్యటన ఖరారు కావడంతో వారిలో ఆందోళన నెలకొంది. రాష్ట్రవిభజన హామీలు, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రాజధాని అమరావతి అంశాలపై ఈ సారైనా స్పష్టమైన హామీ ఇవ్వకపోతే తమకు నష్టం కలుగుతుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బిజెపితో పొత్తు వల్ల తమకు మైనార్టీలు దూరమయ్యారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణలో తమకు సహకారం ఉంటుందనే ఆశతో బిజెపితో పొత్తు పెట్టుకున్నామని అంటున్నారు. జగన్‌కు మేలు చేసేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని, అదేవిధంగా డిజిపి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. వీరిద్దరని బదిలీ చేయాలని తాము అనేకసార్లు వినతిపత్రాలు అందించినా స్పందన లేదని చెబుతున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

బిజెపితో దేశం అధోగతే

- నిరుద్యోగ భూతంతో భారత్ సతమతం
- 'దేశ ఆర్థిక పరిస్థితి-మన భవిష్యత్తు' సదస్సులో పరకాల ప్రభాకర్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలవుతుందని ప్రముఖ సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. 'దేశ ఆర్థిక పరిస్థితి-మన భవిష్యత్తు' అనే సదస్సును శనివారం కడప ఐఎంఎ హాలులో ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ సి.ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇటీవల 35 వేల ఖాళీలతో రైల్వే శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌కు 1.25 కోట్ల మంది దరఖాస్తు చేసుకోవడం నిరుద్యోగ తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. దేశంలో 83 శాతం నిరుద్యోగత ఉందని, వీరిలో 68 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో 12 శాతం, జపాన్‌లో ఆరు శాతం, కొరియాలో మూడు శాతం నిరుద్యోగులను ఉన్నారని వివరించారు. జి20 సమావేశాల అనంతరం ప్రధాని 83 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున పిడిఎస్ పంపిణీ చేస్తామని ప్రకటించడం విస్మయాన్ని కలిగించిందని తెలిపారు. జి20 సమావేశాల నినాదమైన వసుధైక కుటుంబ నినాదంలో మణిపూర్ రాష్ట్రానికి చోటు లేదని ఎద్దేవా చేశారు. అమెరికా అక్రమ వలసదారుల్లో భారతీయులే 93 వేల మందితో అగ్రస్థానంలో ఉన్నట్లు అమెరికన్ రికార్డులు చెబుతున్నాయని, ఇందులో 23 వేల మంది వైబ్రంట్ గుజరాతీయులే ఉన్నారని ఎత్తి చూపించారు. హర్యానా ఎన్నికలొస్తే వ్యవసాయ నల్లచట్టాలను ఎవరికీ చెప్పకుండా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారని, ఎన్నికలు అయిపోగానే మళ్లీ ప్రవేశపెట్టారని, ఎవరు ఉపసంహరించమన్నారని, ఎవరు ప్రవేశపెట్టమన్నారో తెలియడం లేదని విమర్శించారు. సమాజంలో కులాల, మతాల మధ్య విద్వేషాగ్నుల్ని రెచ్చగొట్టి దేశాన్ని అతలాకుతలం చేస్తున్నారని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్లు ప్రపంచంలో ఎక్కడా లేని అతిపెద్ద కుంభకోణమని ఆరోపించారు. అంతకు ముందు ఎకనమిక్ రీసెర్చ్ స్టూడెంట్ మల్లె భాస్కర్ మాట్లాడుతూ.. ప్రపంచ ఐదవ ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదిగిందని పేర్కొనడంలో డొల్లతనాన్ని ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో ఎపి సిటీజన్ ఫోరం కో-కన్వీనర్ లక్ష్మీరాజా, వైద్యులు రాజావెంగల్‌రెడ్డి, సునీత, సుదర్శన్‌రెడ్డి, మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు.

అబద్ధాలకు ఓటేస్తే ఆస్తులు పోతాయ్

- దోపిడీ రాజ్యం కూలిపోతుంది
- రేపల్లె, గుడివాడలో పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- యంత్రాంగం

'వచ్చే ఎన్నికల్లో కూటమిదే అధికారం... దోపిడీ రాజ్యం కూలిపోతుంది.. అబద్ధాలకు ఓటేస్తే ఆస్తులు పోతాయ్' అని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. బాపట్ల జిల్లా రేపల్లె, కృష్ణాజిల్లా గుడివాడలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన ప్రసంగించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అతలాకుతలం చేశారని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో జనం ఆస్తులు దోచుకునేందుకు జగన్ సిద్ధమయ్యారని ధ్వజమెత్తారు. వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే జనం ఆస్తులను తాకట్టు పెట్టేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల ఆస్తి హక్కును హరించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ప్రజలందరూ ఓటు ద్వారా వ్యతిరేకించాలని, ప్రజల ఆస్తులకు రక్షణ ఉండాలంటే వైసిపిని చిత్తుగా ఓడించాలని కోరారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే నా సొంత రక్తాన్నైనా ఎదిరిస్తానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఒక స్థాయి వరకు ప్రజలు మౌనంగా ఉంటారని, తర్వాత పిల్లల నుంచి పెద్దలు, మహిళలు సైతం తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. భవన కార్మికుల సంక్షేమ నిధి రూ.450 కోట్లను జగన్ ప్రభుత్వం దోచుకుందని, మేం రాగానే తిరిగి ఆ నిధిని అందుబాటులోకి తెస్తామని, ఆ నిధికి నేను కోటి రూపాయలు విరాళంగా అందిస్తానని చెప్పారు. దుర్భాషలాడే వైసిపి నేతలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. 2019లో ఓటు వేస్తే మద్యం తీసివేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో ఏడువేల పైచిలుకు ఎయిడెడ్ విద్యా సంస్థలు మూతపడ్డాయని చెప్పారు. కాల్వల్లో పూడిక తీయకపోవడం వల్ల పంటలకు సాగునీరందక రైతులు క్రాపు హాలిడే ప్రకటించేలా ఉన్నారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని, ఆక్వారంగానికి పెద్ద పీటవేస్తామని భరోసా ఇచ్చారు. ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీకి పేరును మార్పు చేసి వైఎస్ఆర్ అని పెట్టడం సరికాదన్నారు.

పవన్ హెలిప్యాడ్ ధ్వంసం

గుంటూరు జిల్లా పొన్నూరులో ఆదివారం పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను శుక్రవారం అర్ధరాత్రి వైసిపి నాయకులు ధ్వంసం చేశారని టిడిపి నాయకులు ఆరోపించారు. హెలిప్యాడ్‌ను జెసిబితో వైసిపి అభ్యర్థి అంబటి మురళీ అనుచరులు తవ్వేశారని టిడిపి అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. ఇటీవల సిఎం జగన్ వచ్చిన సందర్భంగా తాము ఏర్పాటు చేసుకున్న హెలిప్యాడ్‌ను జనసేన, టిడిపి వారు వినియోగించుకునేందుకు సంబంధిత కాంట్రాక్టరుకు అడిగినంత సొమ్ము ఇవ్వకపోవడం వల్ల ఆయన ధ్వంసం చేయించారని వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ తెలిపారు.

సామాజిక న్యాయానికి బిజెపి తూట్లు

మొదటిపేజీ తరువాయి

అరకు వరకు రూ.10 వేల కోట్లుతో రోడ్లు వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొమ్మిది పంచాయతీల్లో సుమారు 45 గిరిజన గ్రామాలకు 70 కిలోమీటర్ల దూరం తగ్గించే పూర్ణపాడు-లాబేసు వంతెనను మాత్రం పూర్తి చేయడం లేదన్నారు. గతంలో సిపిఎం చేసిన అనేక పోరాటాల ఫలితంగా రూ.14 కోట్లతో ఈ వంతెన నిర్మాణాన్ని తలపెట్టారని గుర్తు చేశారు. నిర్మాణం పూర్తి కాకపోవడంతో గిరిజనులు వ్యవసాయ ఉత్పత్తులు, గిరిజన సంపద క్రయవిక్రయాలకు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. వంతెన పూర్తికి స్థానిక ఎమ్మెల్యే సహకరించడం లేదన్నారు. కాంట్రాక్టర్‌ను డబ్బులు డిమాండ్ చేసిన పుష్ప శ్రీవాణిని ఈ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. నియోజకవర్గంలో రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు ఏర్పాటు చేయలేదన్నారు. ఉన్న పాఠశాలలను కూడా ఎత్తి వేస్తుండడంతో మన్యం జిల్లా అక్షరాస్యతలో వెనుకబడి పోయిందని తెలిపారు. అవినీతిలో కూరుకుపోయి బెయిల్‌పై బయటకు వచ్చిన టిడిపి, వైసిపి, బిజెపి నాయకులను ఓడించాలని కోరారు. ప్రజాసమస్యలపై పోరాడినందుకు ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి సిపిఎం, వామపక్ష నాయకులను జైలుకు పంపిందన్నారు.

ఇక్కడి బిజెపి ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, వైసిపి కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఎన్నికల్లో పోటీ చేసి గిరిజనులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అటువంటి బిజెపితో టిడిపి పొత్తు పెట్టుకోవడాన్ని నిరసిస్తూ ఈ ప్రాంతానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి కిషోర్‌చంద్రదేవ్ టిడిపికి రాజీనామా చేసి సిపిఎం ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులు పంచిన వారిని కాకుండా నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వారితోపాటు ఇండియా వేదికలోని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధిపై బిజెపి, టిడిపి, వైసిపి మాట్లాడకుండా మాటల గారడితో ప్రజలను మరోసారి మోసగించాలని చూస్తున్నాయని విమర్శించారు. గిరిజనుల బతుకులు బాగుపడాలంటే సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఇందిర, కురుపాం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, సిపిఎం నాయకులు రెడ్డి శంకర్రావు మాట్లాడారు. అనంతరం అర్ధాంతరంగా నిలిచిపోయిన పూర్ణపాడు-లాబేసు వంతెనను నాయకులు పరిశీలించారు.

కృష్ణా జిల్లా గన్నవరం రోడ్‌షోలో మాట్లాడుతున్న కళ్లం వెంకటేశ్వరరావు

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న లోతా రామారావు

కమ్యూనిస్టులకు అన్ని తరగతుల ఆదరణ

- సిపిఎం అభ్యర్థుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్నికల ప్రచారానికి కొద్ది రోజులు మాత్రమే ఉండడంతో సిపిఎం అభ్యర్థులు ప్రచారం ఉధృతం చేశారు. గత పాలకుల వైఫల్యాను ఎత్తి చూపుతూ.. బిజెపి కూటమి, నిరంకుశ వైసిపి ప్రభుత్వాలు మరోసారి అధికారంలోకి వస్తే ఎదురయ్యే సవాళ్లను వివరిస్తున్నారు. అన్ని తరగతుల వారు ఆదరణ కనబరుస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి మేమున్నామంటూ భరోసానిస్తున్నారు. పలుచోట్ల రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలంలో రంపచోడవరం అభ్యర్థి లోతా రామారావు శనివారం విస్తృతంగా పర్యటించారు. సున్నంపాడు గ్రామంలో గిరిజన మహిళలు రామారావుకు హారతులిచ్చి పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఆ గ్రామం నుంచి ఆదివాసీ యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంతల్లో ప్రచారం చేశారు. అడ్డతీగల, విఆర్.పురం, వై.రామవరం, చింతూరు, జికె.వీధి మండలాల్లో ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేపట్టారు.

విశాఖ జిల్లా గాజువాకలోని నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం, చినగంట్యాడ, చైతన్యనగర్, బిహెచ్‌పివి ప్రాంతాల్లో ఆ నియోజకవర్గ అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రచారం నిర్వహిస్తూ.. తనను గెలిపిస్తే విశాఖ డెయిరీ కాలుష్య సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, గాజువాకలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తానని తెలిపారు.

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో అరకు పార్లమెంటు అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స పలువురు ప్రముఖులు, ఓటర్లను కలిశారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న యువకులు, క్రీడాకారులను కలిసి మద్దతు తెలపాలని కోరారు. ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలను వివరించారు. తనను గెలిపించాలని కోరారు. పాచిపెంట మండలంలోని పాచిపెంట, అమ్మవలస, కర్రివలస, గైరంపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కర్నూలు నగరంలోని బిటిఆర్ నగర్, అరుంధతీనగర్, ధనలక్ష్మినగర్, టెలికం నగర్, మాధవీ నగర్ ప్రాంతాల్లో పాణ్యం అభ్యర్థి డి గౌస్‌దేశాయ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు అనేక సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలు ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు తాగునీరు, డ్రెయినేజీ కాల్వలు వంటి సమస్యలు పరిష్కరించలేదని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ సౌకర్యాల కల్పనకు అన్ని విధాలుగా పోరాటం చేస్తామన్నారు.

గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సిపిఐ గుంటూరు ఎంపి అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తీన్మార్, ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా జొన్న శివశంకరరావు మాట్లాడుతూ.. కొండ పోరంబోకు ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

విజయవాడ సింగ్‌నగర్, ప్రకాష్‌నగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. పార్టీలు మారే నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. వెల్లంపల్లి పశ్చిమ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో? సెంట్రల్ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయడానికి వచ్చారో? ప్రజలకు చెప్పాలన్నారు. విజయవాడ అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమని తెలిపారు. గతంలో సింగ్‌నగర్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరిగినా కమ్యూనిస్టుల హయంలోనే జరిగిందని తెలిపారు.

కృష్ణా జిల్లా గన్నవరం మండలంలో ఆ నియోజవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పదేళ్లలో మోదీ సర్కారు ప్రజలు, రైతు సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కేవలం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేసిందని ధ్వజమెత్తారు. అలాంటి పార్టీకి టిడిపి, జనసేన, వైసిపి మద్దతివ్వడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను బలపరచాలని కోరారు.

నెల్లూరు నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నెల్లూరు నగరాభివృద్ధికి తనను గెలిపించాలని కోరారు.

నేడు 277 మండలాల్లో వడగాడ్పులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆదివారం 277 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీకాకుళం జిల్లాలోని 15 మండలాలు, విజయనగరంలోని 12, కాకినాడలోని 10, తూర్పుగోదావరి జిల్లాలోని 14, ప్రకాశం జిల్లాలోని 23, నెల్లూరు జిల్లాలోని 24, కడప జిల్లాలోని 19, తిరుపతిలోని 17 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని ఆ సంస్థ తెలిపింది. ప్రకాశం జిల్లా దరిమడుగులో శనివారం 47.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కడప జిల్లా కలసపాడులో 46.4, నంద్యాల జిల్లా కోవెలకుంట్లలో 46.2, నెల్లూరు జిల్లా అక్కమాంబపురంలో 46.1, పల్నాడు జిల్లా విజయపురి సౌత్‌లో 45.7, అన్నమయ్య జిల్లా గుర్రంకొండ 44.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే 28 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 187 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేక ఉరుములతో కూడిన జల్లులు ఒకట్రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

బిజెపి అధికారంలోకొస్తే నాలుగు శాతం

రిజర్వేషన్లు మాయం

- జగన్ ప్రతి విషయాన్నీ చంద్రబాబుతో ముడిపెట్టడం సరికాదు : షర్మిల

ప్రజాశక్తి-కడప అర్బన్

బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిములకు నాలుగు శాతం రిజర్వేషన్లను మాయం చేస్తారని పిసిసి అధ్యక్షులు వైఎస్ వైఎస్ షర్మిల అన్నారు. జగన్ రాష్ట్ర ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రత్యేక హోదా కోసమే కాంగ్రెస్ పార్టీలో తాను చేరానని స్పష్టం చేశారు. కడప నగరంలోని పలు కూడళ్లలో శనివారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌కి ఓటు వేసినా బిజెపికి వేసినట్లేనని తెలిపారు. మోడీ అంటే బాబు, జగన్, పవన్ అని, మన రాష్ట్రంలో వీళ్ల ముగ్గిరిలో బిజెపి ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి బిల్లుకు జగన్, బాబు మద్దతు తెలిపిన వాళ్లేనని పేర్కొన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిములకు భద్రత ఉండదని, వారు ఊపిరి పీల్చుకొనే పరిస్థితి ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా కడప డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు మాటలు వింటున్నాని, చేతులు కలిపానని జగన్ మాట్లాడుతున్నారని, అది సరికాదని పేర్కొన్నారు. జగన్ అద్దం చూసుకుంటే ఆయన మొహం కనపడుతుందా, లేక చంద్రబాబు మొహం కనబడుతుందా అన్నది చెప్పాలని, అందుకే అద్దం పంపిస్తున్నానని పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ బిడ్డనైన తాను ఎలాంటి దానినో జగన్‌కు బాగా తెలుసని అన్నారు. తన కుమారుడి పెళ్లి కార్డు ఇచ్చేందుకు ఒకే ఒక్క ఒక్కసారి చంద్రబాబును కలిశానని వివరించారు. గత ఎన్నికల ముందు చంద్రబాబు చెబితేనే 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేశానా, ఓదార్పు యాత్ర చేశానా, బై బై బాబు అంటూ క్యాంపెయిన్ చేశానా అంటూ జగన్‌ను ప్రశ్నించారు. వివేకా కుమార్తె సునీత కూడా బాబుతో చేతులు కలిపింది అంటూ ప్రచారం చేస్తున్నారని, తండ్రి హత్య కేసులో న్యాయం కోసం ఐదు సంవత్సరాలుగా తిరగని కోర్టు లేదు ఎక్కని మెట్లు లేవని తెలిపారు. 2019 ఎన్నికలకు ముందు వివేకా హత్య కేసు వెనక చంద్రబాబు హస్తం ఉందని చెప్పారని, సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారని, సిఎం అవుతూనే సిబిఐ విచారణ అవసరం లేదని జగన్ అన్నారని గుర్తు చేశారు. ఎవరు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారో అర్థమవుతోందన్నారు.

అద్దం చూపిస్తూ మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

తొలి నెలలోనే లోటు

మేలో మరింత పెరిగే అవకాశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానానికి లోటు సమస్య వీడడం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెల ఏప్రిల్‌లోనే ఏకంగా పది వేల కోట్లకుపైగా లోటు నమోదైంది. ఆదాయానికి, వ్యయానికి మధ్య తీవ్రమైన అంతరం నెలకొనడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. తాజా పరిస్థితుల్లో ఈ లోటు సమస్య మరింతగా పెరిగే ప్రమాదం ఉందని కూడా వారంటున్నారు. గత ఆర్థిక సంవత్సరం కూడా భారీ లోటుతో ముగిసింది. ఏకంగా ఆదాయానికి, వ్యయానికి మధ్య 1.44 లక్షల కోట్ల రూపాయలకుపైగా అంతరం ఏర్పడడంతో ఇదంతా లోటు కింద గుర్తించారు. ఆ ఏడాదికి సొంత పన్నుల ఆదాయం 85 వేల కోట్ల వరకు సమకూరగా, వ్యయం మాత్రం 2.29 లక్షల కోట్ల కన్నా ఎక్కువగా నమోదయింది. ఏప్రిల్ నెలలో పన్నుల ద్వారా 5540 కోట్లు మాత్రమే సమకూరింది. వ్యయం ఏకంగా 15,716 కోట్లుగా రికార్డవడంతో లోటు 10,176 కోట్లుగా గుర్తించారు. ఇక మే నెలలో కూడా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగానే ఉంటుందని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. మే నెల లోటు 15 నుంచి 20 వేల కోట్ల వరకు చేరుకునే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

ఎల్‌జి పాలిమర్స్

అనుమతులు రద్దు చేయాలి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

శ్రీసిటీలో ఎల్‌జి పాలిమర్స్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఆ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం విశాఖలోని జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెఎం.కుమార్ మంగళంతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీలన్నీ ఏకగ్రీవంగా ఆ కంపెనీ యాజమాన్యాన్ని తప్పుబట్టాయన్నారు. 1986 నుంచి అనుమతులు లేకుండా దక్షిణకొరియా యాజమాన్యం ఎల్‌జి కంపెనీ నడిపిన విషయాన్ని గుర్తుచేశారు. కాలం ముగిసిన ట్యాంకులు వాడటం వల్ల స్టైరెన్ లీక్ అయ్యి విశాఖలో 12 మంది మృతిచెందినా రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదన్నారు. మరలా ఆ కంపెనీకి శ్రీసిటీలో అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగిన కాలంలో 12 మంది మరణించడంతో పాటు గత నాలుగేళ్ళలో మరో 21 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 2020 మేలో స్టైరెన్ గ్యాస్ పీల్చి చనిపోయిన యలమంచిలి కనకారావు, కడలి సత్యనారాయణ, పాల వెంకయ్యమ్మ కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఎల్‌జి పాలిమర్స్ విషవాయువుల లీకేజీ ఘటనకు నాలుగేళ్లు అవుతున్న సందర్భంగా ఎల్‌జి పాలిమర్స్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే బాధితులకు వైద్య, ఆర్థిక సహాయం అందించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆసుపత్రుల్లో అదనంగా ఒక్క రోజు

వైద్య బీమా పరిష్కారాల్లో ఆలస్యం

- 43 శాతం మంది ఆందోళన
- లోకల్ సర్కిల్స్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : వైద్య బీమా పరిష్కారాల్లో ఆసుపత్రులు, బీమా కంపెనీలు పాలసీదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. సకాలంలో క్లెయింలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాయి. దీంతో పాలసీదారులపై భారం పడుతోంది. క్లెయిం సెటిల్‌మెంట్‌ను ఆలస్యం చేస్తూ ఆసుపత్రుల్లో అదనంగా ఒక్క రోజు ఉండేలా చేస్తున్నారని 43 శాతం మంది పాలసీదారులు ఆందోళన వ్యక్తం చేశారు. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఓసర్వేలో ఇది వెల్లడయ్యింది. బీమా క్లెయింల పట్ల లోకల్ సర్కిల్స్ 302 జిల్లాల్లోని 39,000 మంది అభిప్రాయాలను సేకరించింది. ఇందులో 67 శాతం మంది పురుషులు, 33 శాతం మంది మహిళలు ఉన్నారు.

దేశంలో సాధారణ బీమా పాలసీలను కలిగి ఉన్న భారతీయులలో మోటారు, ఆరోగ్య బీమాలు జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. తరువాత గృహ బీమా ఉంది. వైద్య బీమా క్లెయింలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మెజారిటీ ప్రజలు తెలిపారు. బీమా రెగ్యులేటరీ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎ) నిబంధనల ప్రకారం.. బీమా కంపెనీలకు అందిన క్లెయిమ్స్‌ల్లో తిరస్కరించినవి, పరిష్కరించినవి తమ వెబ్‌సైట్‌లో పెట్టాలని 93 శాతం మంది పౌరులు డిమాండ్ చేశారు. బీమా కంపెనీలు క్లెయిమ్‌లను తిరస్కరించడం లేదా పాక్షిక మొత్తాన్ని మాత్రమే ఆమోదించడాన్ని ఎక్కువ మంది తప్పుబట్టారు. క్లెయిమ్ ఆమోదించబడే సమయానికి, రోగి చాలా అలసిపోతున్నారని వాపోయారు. అప్పటికీ బీమా కంపెనీ ఆమోదించని ఖర్చుల కోసం పోరాడే శక్తి వారికి ఉండదు. అలా చేయడానికి వారు మరో రోజు ఆసుపత్రిలో తిరిగితే, ఆ అదనపు రాత్రి బస ఖర్చు వారే భరించాలి. వినియోగదారుల వ్యవహారాల శాఖకు అందిన మొత్తం 5.5 లక్షల పెండింగ్ వినియోగదారుల ఫిర్యాదులలో దాదాపు మూడింట ఒక వంతు లేదా 1.6 లక్షల కేసులు బీమా రంగానికి చెందినవే కావడం గమనార్హం.

బ్యాలెట్‌పై ఇసి స్పష్టత ఇవ్వాలి

- టిడిపి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై అధికారులకు స్పష్టతనిచ్చి ప్రక్రియను ఈ నెల 6వ తేదీ వరకు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను టిడిపి కోరింది. సచివాలయంలో మీనాను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వర్ల మీడియాతో మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో ఇంకా గందరగోళ పరిస్థితులు ఉన్నాయని, సిఇఒ డైరెక్షన్‌లు జిల్లా కలెక్టర్లకు అర్థమవ్వడం లేదని అన్నారు. ఫార్మ్-12డి ఎన్‌రోల్‌మెంట్ ఏప్రిల్ 30తో ఆపేశామంటున్నారని, కానీ 1వ తేదీ తర్వాత కూడా ఎన్నికల విధులకు ఉద్యోగులను తీసుకెళ్తున్నారని చెప్పారు. వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గెజిటెడ్ స్టాంప్ ఉందా లేదా అని చూసుకోకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిపారని, ఈ ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలని కోరారు. సిఇఒను కలిసిన వారిలో ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఉన్నారు.

అమెరికా కంపెనీకి ప్రజల ఆస్తుల వివరాలు : విజయ్‌కుమార్

ల్యాండ్ టైట్లింగ్ చట్టం పేరుతో సిఎం జగన్ ప్రజల ఆస్తుల వివరాలను అమెరికాలోని క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ సంస్థ చేతిలో పెట్టారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రైవేట్ వెబ్‌సైట్‌లో ప్రజల ఆస్తులను దాచి పెడుతున్నారని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాల సిఎం జగన్, సిఎస్ జవహర్‌రెడ్డి పింఛనుదారుల ప్రాణాలు తీస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరో సమావేశంలో విమర్శించారు.

యువతతో మాట్లాడుతున్న నారా లోకేష్

'అన్నమయ్య' బాధితులకు న్యాయం

రాజంపేట సభలో నారా లోకేష్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ (అన్నమయ్య జిల్లా)

యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై నేరుగా వారి కష్టనష్టాలు తెలుసుకున్నానని, వారికి సమన్యాయం చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని విద్యానగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన యువగళం బహిరంగ సభలో యువతతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ వైసిపి అడ్డగోలు విధానాల వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు సైతం ఇతర ప్రాంతాలకు తరలి యువత నిరుద్యోగులుగా మిగిలారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. హత్య రాజకీయాలకు టిడిపి దూరంగా ఉంటుందని, అలాంటి రాజకీయాలను ప్రోత్సహించరాదని యువతను కోరారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి పాలకుల వల్ల రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల వెనుకబడిందని, ఇసుకాసురుల ధనదాహానికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి వందల కుటుంబాలు వీధిన పడ్డాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణాం ప్రారంభిస్తామని, వరద బాధితులను ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం కొనసాగిస్తూనే అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. రాజంపేట నియోజకవర్గంలో యువతతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకే వచ్చానని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, రాజంపేట నియోజకవర్గంలోనూ తమ పార్టీ జెండా రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు, పార్టీ నాయకులు ప్రసాద్ బాబు, టి లక్ష్మీనారాయణ, నాగోతు రమేష్ నాయుడు, సతీష్, సుబ్బనసయ్య, సుబ్రహ్మణ్యాం నాయుడు, పోలీ శివకుమార్ పాల్గొన్నారు.

IDBI BANK

తగ్గిన ఐడిబిఐ బ్యాంక్ ఎన్‌పిఎలు

- క్యూ4 లాభాల్లో 44% వృద్ధి

న్యూఢిల్లీ : ఐడిబిఐ బ్యాంక్ మొండి బాకీలు తగ్గడంతో పాటుగా లాభాల్లో వృద్ధిని ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 44 శాతం వృద్ధితో రూ.1,628.46 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,133.4 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో ఈ ప్రయివేటు రంగ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 12 శాతం పెరిగి రూ.3,688 కోట్లుగా చోటు చేసుకుంది. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.53 శాతానికి తగ్గాయి. 2022-23 ఇదే మార్చి ముగింపు నాటికి 6.38 శాతం స్థూల ఎన్‌పిఎలు నమోదయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 0.92 శాతం నుంచి 0.34 శాతానికి తగ్గాయి. 2023-24 తుది డివిడెండ్ కింద ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.1.50 డివిడెండ్ చెల్లించడానికి బ్యాంక్ బోర్డు ఆమోదం తెలిపింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ మొత్తం నికర లాభాలు 55 శాతం పెరిగి రూ.5,634 కోట్ల ఆల్‌టైం గరిష్టానికి చేరాయి. 2022-23లో రూ.3,645 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.24,942 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2023-24లో రూ.30,037 కోట్లకు చేరింది. శుక్రవారం బిఎస్ఇలో ఐడిబిఐ బ్యాంక్ షేర్ 1.91 శాతం తగ్గి రూ.89.41 వద్ద ముగిసింది.

ఎన్నికల వేళ ఉల్లి స్టంట్

- ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేత

న్యూఢిల్లీ : దేశంలో ఉల్లి ఎగుమతులపై విధించిన ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ల్లిపాయల ఎగుమతి విధానాన్ని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని తెలిపింది. ఎన్నికల వేళ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మహారాష్ట్రలో ఉల్లి రైతుల్లో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయికి చేరింది. ఎగుమతులపై ఆంక్షలను ఎత్తివేయాలని చాలా రోజుల నుంచి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో రైతుల నుంచి తీవ్ర నష్టం జరగొచ్చని బిజెపి సర్కార్ భావించినట్లుంది. ఉల్లి ఎగుమతులపై 2023 డిసెంబర్ 8 నుంచి నిషేధం ఉంది. మార్చి 31 వరకు ఈ ఆదేశాలు అమలవుతాయని తొలుత ప్రభుత్వం పేర్కొంది. ఆ గడువును మళ్లీ పొడిగించగా.. తాజాగా ఎత్తివేసింది.

ఇప్పటికిప్పుడు వాణిజ్య శాఖ దీన్ని ఎత్తివేయడంతో ఇది ఎన్నికల స్టంట్‌గా నిపుణులు భావిస్తున్నారు. మహారాష్ట్రలో తదుపరి దశ పోలింగ్ జరగనున్న వేళ వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మెట్రిక్ టన్నుకు కనీస ఎగుమతి ధరను 550 డాలర్లు (రూ.45,860)గా నిర్ణయించింది. ఇందుకోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఉల్లిపై ప్రభుత్వం 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. ఆరు నెలలుగా ఉల్లి ఎగుమతులపై నిషేధం ఉంది. కాగా.. యుఎఇ, బంగ్లాదేశ్‌లకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు కేంద్రం అనుమతించింది. తాజా నిర్ణయంతో ఇకపై ప్రపంచంలోనే ఏ దేశానికి అయినా ఎగుమతి చేసుకోవడానికి వీలు కలిగింది.

డి మార్ట్‌కు రూ.563 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో డిమార్ట్ మాతృసంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ నికర లాభాలు 22 శాతం పెరిగి రూ.563..1 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో రూ.460.1 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదేసమయంలో రూ.10,594 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ4లో 20 శాతం పెరిగి రూ.12,726 కోట్లకు చేరింది.

సంపాదకీయం

ఆత్మవిశ్వాసం

ప్రముఖ ఆంగ్ల కవయిత్రి ఎలిజబెత్ బారెట్ వికలాంగురాలు. నయం చేయలేని వ్యాధులతో బాధపడుతుంటుంది. తన భర్త రాబర్ట్ బ్రౌనింగ్ ఎప్పుడూ తనను ప్రేమించాలని కోరుకుంటుంది. తన కళ్లు చూసో, సున్నితమైన గొంతు చూసో లేక జాలితోనో కాకుండా... ఒక వ్యక్తిగా ప్రేమించినప్పుడు మాత్రమే అది నిజమైన ప్రేమ అవుతుంది. భౌతికమైన అందం చూసి ప్రేమిస్తే... అది మసకబారిపోవచ్చు. ఇలాంటి ప్రేమ, జాలి నాకొద్దు అని 1850లో 'ఇఫ్ దౌ మస్ట్ లవ్ మి' పేరుతో తన భర్తకు రాసిన పద్యాలలో కోరుకుంటుంది. సాధారణంగా అందాన్ని వ్యక్తీకరించడానికో, స్నేహాన్నో, ప్రేమనో చూపడానికో ఒక వ్యక్తి ముఖం మాత్రమే దోహదపడుతుందని నమ్మించే ప్రకటనల ఉదంతాలు అనేకం చూస్తున్నాం. ఈ సౌందర్య ప్రకటనలకు అనుగుణంగాలేని స్త్రీలు వివక్ష, వేధింపులు, సామాజిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. 'సౌందర్య లక్షణములో చేరని వెఱ్ఱి వికారము లేవియు లేవు. ఎవరి మతిమాలినతనము వానికి సౌందర్యము' అంటారు పానుగంటి. కంటికి ఇంపుగా కనిపించేదే అందం అనుకుంటారు చాలామంది. ఎన్ని తెలివితేటలున్నా, ఎంత మంచి మనిషైనా... వాటిని పక్కనపెట్టి ఎదుటి మనిషిలోని లోపాలను ఎంచుతూ అవమాన పరుస్తుంటారు. ఉత్తరప్రదేశ్ అమ్మాయి ప్రాచీ నిగమ్ ఇలాంటి విమర్శలనే ఎదుర్కొన్నది.

ఇటీవల యుపి బోర్డు టాపర్ ప్రాచీ నిగమ్ టెన్త్‌లో– 98.5 శాతంతో టాపర్‌గా నిలిచింది. దీంతో ఆమె ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ... ఆమె మిత్రులు అభినందనలు తెలిపారు. అయితే, ఆమె ముఖంపై వున్న అవాంఛిత రోమాల విషయం సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. నిజానికి ఇది ఆమె తప్పుకాదు... శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతే తప్ప. ఆ బాలిక ప్రతిభను, తెలివితేటలను ప్రశంసించడానికి బదులు, ఆమె ముఖంలో అందాన్ని వెతుకుతున్నారు. చదువే లోకం కాదు, అందానికీ కాస్త సమయం కేటాయించుకోవాలని, వ్యాక్సింగ్ చేయించుకోమన్న వెధవ కూతలతో విపరీతంగా ట్రోల్ చేశారు. బాడీ షేమింగ్ తెర మీదకు రావడంతో, తాను సాధించిన మార్కులు, పరీక్షల్లో తాను చూపిన ప్రతిభ అంతా కనుమరుగైంది. అయితే, ప్రాచీ తనను ఎగతాళి చేసిన ట్రోలర్లకు గట్టి కౌంటరే ఇచ్చింది. 'అంతిమంగా లెక్కలోకి వచ్చేది మార్కులే తప్ప... ఆహార్యం కాదని' వారి నోళ్లు మూయించింది. 'చాణిక్యుడిని కూడా తన ఆహార్యం చూసి ఎగతాళి చేశారనీ, కానీ అది ఆయనను ప్రభావితం చేయలేద'ని ప్రాచీనిగమ్ గట్టిగానే జవాబు చెప్పింది. ఒక్క ప్రాచీనే కాదు... కేరళకు చెందిన శైజ– ఇలాంటి సమస్యనే ఎదుర్కొంది. ఆత్మ విశ్వాసంతో తన సమస్యను ఎదుర్కొని 'మీసక్కరి' పేరుతో దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. పంజాబ్ సింగర్ హర్నామ్ కౌర్– తన గడ్డంతో గిన్నిస్ బుక్‌లోకి ఎక్కింది. ప్రస్తుతం బాడీషేమింగ్ ఎదుర్కొంటున్న మహిళల కోసం స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేస్తోంది. నిజానికి ఇలాంటివారిలో ఆత్మవిశ్వాసం నింపాలే తప్ప, కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ... వ్యక్తిత్వ హననానికి పాల్పడటం క్షంతవ్యం కాదు.

ఆ బాలికకు సంఘీభావం తెలపడం పేరిట వ్యాపారీకరణ తొంగిచూసింది. బోంబే షేవింగ్ కంపెనీ తమ వ్యాపారానికి అనుకూలంగా వాడుకోవాలని ప్రయత్నించింది. సంఘీభావం ముసుగులో ఆమె ఫొటోను కించపరిచే రీతిలోనున్న వ్యాఖ్యలతో ఫుల్‌పేజీ ప్రకటన ఇచ్చింది. గతంలో హిమాలయా ఫేస్ వాష్, ఫెయిర్ అండ్ లవ్లీ ఉత్పత్తులు కూడా నల్లగా వున్నవారిని అవమానించేలా ప్రకటనలు ఇచ్చి, తర్వాత వివాదాలు రావడంతో వెనక్కు తగ్గాయి. ఇప్పుడు బోంబే షేవింగ్ కంపెనీ కూడా అలాగే వెనక్కు తగ్గింది. అందంగా కనబడాలంటూ బడా కార్పొరేట్ సంస్థలు రకరకాల రూపాలలో, లాభాపేక్షే లక్ష్యంగా ఈ తరహా ప్రకటనలిస్తుంటాయి. 'శవాలతో వ్యాపారం చేసేవారు/ ధర్మాన్ని రక్షించే వారెలా అవుతారు?/ వీరిని మానవులుగా భావించడమే అన్యాయం' అంటారు మలాలా. పతంజలి ఉత్పత్తుల పట్ల సుప్రీంకోర్టు ఎన్ని మొట్టికాయలు వేసినా ప్రజలను మోసపుచ్చే ప్రకటనలిస్తూనే వున్నారు. నెస్లే వంటి ఆహార పదార్థాలు హానికరం అని తెలిసినా, వాటి ఉత్పత్తి ఆగదు. మనకు తెలియకుండానే వారి ఆలోచనల్లో, వారి భావజాలంలో కొట్టుకుపోయేలా చేస్తున్నారు. దీని నుంచి జనం బయటపడాలి. ఆత్మన్యూనతా భావనల్లోకి నెట్టబడుతోన్న పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపాలి.

మహనీయుల మాట



నువ్వు ఆనందదాయకమైన
జీవితం గడపాలనుకుంటే
దాన్ని వ్యక్తులతోనో
వస్తువులతోనో గాక
ఒక లక్ష్యంతో ముడిపెట్టుకో.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

చరిత్రలో చరిత్రతో కారల్ మార్క్స్

సందర్భం

తెలకపల్లి రవి

ఈ రోజు మార్క్స్ జయంతి. మామూలుగా జయంతులు, వర్ధంతులు మన మధ్య లేని వారికి సంబంధించినవే. మనిషి అంటే తను చేసిన పని, నడిచిన, నడిపిన మార్గం అనుకుంటే మార్క్స్ విషయంలో ఈ పదాలు పూర్తిగా వర్తించవు. ఎందుకంటే మార్క్స్ మార్గం నడుస్తున్న చరిత్ర. ఎక్కడిదాకానో ఎందుకు, ఈ మే నెల మొదటి రోజున ప్రపంచ వ్యాపితంగా కార్మికులు, కష్టజీవులు ఎర్రజండాలతో నడిచినప్పుడు ఆయన వారితో వున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య కూడా మే 1నే పుట్టాడు. అంటే ఆయన తర్వాత దాదాపు వందేళ్లకు పుట్టిన సుందరయ్య ఆదర్శం, ఆచరణ కూడా ఇప్పటికీ తెలుగువారిని ఉత్తేజపరుస్తూనే వున్నాయి. సబ్ కా నామ్ వియత్నాం అని ఒక తరాన్ని ఊపేసిన హోచిమన్, పుట్టింది మే 19నే, ఇప్పటికీ సోషలిస్టు పథంలో పయనిస్తూ గ్లోబల్ యుగంలోనూ సిద్ధాంత నిబద్ధతను చాటుతున్నది వియత్నాం. రష్యాలో మేడే గురించి తొలి కరపత్రం రాసిన లెనిన్ మార్క్స్ మార్గంలో ప్రపంచ చరిత్రనే మలుపు తిప్పిన మహా విప్లవ సారథి అయ్యాడు. చైనాలోనూ మే4 ఉద్యమం చాలా ప్రసిద్ధికెక్కింది. మార్క్స్ బోధనల చరిత్ర అయిపోయిందనుకునే వారికీ అదేపనిగా అనేవారికి చరిత్ర తెలియదని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. ఈ దేశాలే లేకపోతే ఇప్పుడు ప్రపంచం ఇలా వుండదు. గ్లోబల్ మీడియా, గోడీ మీడియాలు కావాలని తొక్కి పడుతున్నా ఆ ప్రభావాలు ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. మొన్న ఒక తెలుగు చానల్‌తో సహా నెట్‌వర్క్‌కు ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన ఇంటర్వ్యూను చూడండి. బెంగాల్‌ను మూడు దశాబ్దాలు అవిచ్ఛిన్నంగా పాలించిన కమ్యూనిస్టుల గురించి ఇప్పటికీ పలవరించడం కనిపిస్తుంది. ఆ ప్రభుత్వం పోయినా ఇంకా పూర్తి మార్పు రావాలని ముచ్చట పడ్డారు. కమ్యూనిస్టుల గురించి, లేదా ఆ భావాలను ఏదో విధంగా ప్రస్తావించకుండా బిజెపి నేతల ఇంటర్వ్యూలు వుండవు. నిజానికి వారు అతి తెలివితో కాంగ్రెస్‌కే ఈ భావాలు ఆపాదించి మాట్లాడు తుంటారు. ఇప్పుడు సంపదల పున:పంపిణీ గురించిన చర్చ తీసుకుంటే అది సామ్యవాద ప్రేరణతో వచ్చిన మాటని వారికి తెలుసు. కాని దానిపై మరో కోణంలో దాడి చేస్తారు.

కదిలేది, కదిలించేదీ!

ఎ.పి ముఖ్యమంత్రి జగన్ తన పాలన పేదలకూ పెద్దలకూ యుద్ధం అంటున్నపుడు ఇది కమ్యూనిస్టు భావం అని తెలుసు. తెలంగాణను ఇదివరకు పాలించిన కెసిఆర్, ఇప్పుడు సి.ఎంగా వున్న రేవంత్ రెడ్డి కూడా ఏదో రూపంలో కమ్యూనిస్టు భావాలను తాము గౌరవిస్తామనే సంకేతం ఇస్తుంటారనేది నిజం కాదా? మళ్లీ ఇదే కాంగ్రెస్ కమ్యూనిస్టులు పాలిస్తున్న కేరళలో వారిని ఓడించడమే ముఖ్యమనుకుంటుంది గాని, బిజెపి మత రాజకీయాలను ఎదుర్కొంటున్నారు గదా అని సానుకూలంగా వ్యవహరించదు. ఎందుకంటే పాలక పార్టీల మధ్య ఎన్ని తేడాలున్నా సరే మార్క్స్ సిద్ధాంతాలను నికరంగా నిరంతరంగా అనుసరించే కమ్యూనిస్టులు మాత్రం పెరగకూడదనేదే వారి ఆలోచన, మరి ఆ పాలక పార్టీలతోనే కమ్యూనిస్టులు ఎందుకు కలసి పనిచేస్తారు, ఎన్నికలకు వెళతారని అడ్డు సవాళ్లు వేస్తుంటారు. అదీ మార్క్స్ చెప్పిందే. వ్యవస్థలు, పాలక వర్గాలు, పాలక పార్టీలూ వాటి దోపిడీ వ్యూహాలు అన్నీ ఆయన చెప్పాడు. అయితే వీరబ్రహ్మం కాలజ్ఞానం లాగా కాదు. మార్క్స్‌ది కేవలం తర్కం కాదు. గతి తర్కం. కాలాన్ని పరిణామాలను భిన్న శక్తులను అధ్యయనం చేసి శ్రమజీవులకు, మొత్తం సమాజానికి ఏది మరీ ప్రమాదమో దాన్ని అడ్డుకోవడం. ఏది కాస్త ఉపయోగమో దాన్ని ముందుకు తీసుకుపోవడం కర్తవ్యంగా పెట్టుకుని అడుగేయాలన్నాడు. మార్క్స్ కాలానికి ప్రజాస్వామ్య సమాజాలు కూడా పూర్తి రూపం తీసుకోలేదు. సార్వత్రిక ఓటు హక్కు కూడా చాలా దేశాల్లో లేదు. తర్వాత కాలంలో ఏంగెల్సు ఈ విషయంలో మరింత స్పష్టత ఇచ్చాడు. ఇన్నేళ్లలోనూ చరిత్ర చాలా పురోగమించింది, ఎదురు దెబ్బలూ చూసింది. పురోగమన ప్రస్థానంలోనూ ప్రతికూల పరిస్థితిలోనూ మార్క్స్ బోధనలే మార్గదర్శకమయ్యాయి. దారి పొడుగునా గుండె నెత్తురులు తర్పణ చేస్తూ మహాప్రస్థానం సాగుతూనే వుంది. ఇప్పటికీ ప్రపంచంలో అత్యధికంగా అనుసరించబడుతున్న, అధ్యయనం చేయబడుతున్న మహోపాధ్యాయుడు మార్క్స్ మాత్రమే.



నేడు మార్క్స్ 206వ జయంతి

ఇప్పటికీ ప్రపంచంలో అత్యధికంగా అనుసరించబడుతున్న, అధ్యయనం చేయబడుతున్న మహోపాధ్యాయుడు మార్క్స్ మాత్రమే. కారణం ఆయన బోధనల గతిశీలతే. సమగ్రత, సమరశీలత, సందర్భశుద్ధి, సమరశీల కార్యాచరణ, సమిష్టి సంకల్పం, సమూహ కార్యాచరణ ఇవన్నీ కలిశాయి గనకే మార్క్స్ మానవాళి చరిత్రపై అనితర సాధ్యమైన ప్రభావం ప్రసరించారు. మార్క్సిజం వర్తమానమూ భవిష్యత్తు తప్ప కేవలం గతం కాదు. మారే కాలానికి తగినట్టు అన్వయశీలత ఆయనలోనే వుంది. దాన్ని శుద్ధ తర్కం కింద మార్చిన వారే కొటేషన్స్‌కు పరిమితమై చిలక పలుకులు వల్లించేవారిని లేదా దుస్సాహసాలు చేసేవారిని పక్కనపెడితే విశాల ప్రజారాశులు వేల వేల సంఘాలు, సంస్థలూ విశ్వ వ్యాపితంగా విముక్తి పథంలో పయనిస్తూనే వున్నాయి.

కారణం ఆయన బోధనల గతిశీలతే. సమగ్రత, సమరశీలత, సందర్భశుద్ధి, సమరశీల కార్యాచరణ, సమిష్టి సంకల్పం, సమూహ కార్యాచరణ ఇవన్నీ కలిశాయి గనకే మార్క్స్ మానవాళి చరిత్రపై అనితర సాధ్యమైన ప్రభావం ప్రసరించారు. మార్క్సిజం వర్తమానమూ భవిష్యత్తు తప్ప కేవలం గతం కాదు. మారే కాలానికి తగినట్టు అన్వయశీలత ఆయనలోనే వుంది. దాన్ని శుద్ధతర్కం కింద మార్చిన వారే కొటేషన్స్‌కు పరిమితమై చిలక పలుకులు వల్లించేవారిని లేదా దుస్సాహసాలు చేసేవారిని పక్కనపెడితే విశాల ప్రజారాశులు వేల వేల సంఘాలు, సంస్థలూ విశ్వ వ్యాపితంగా విముక్తి పథంలో పయనిస్తూనే వున్నాయి. చైనా వుండకపోతే ఆసియా ఖండంగాని, రష్యా (పుతిన్ కాలంలోనైనా) లేకపోతే యూరప్ గాని, క్యూబా ఉనికితో సహా వామపక్ష ప్రేరిత ప్రభుత్వాలు లేకపోతే అమెరికా ఖండంగాని ఇలా వుండేవా? సోవియట్ విచ్ఛిన్నం తర్వాత అనేక దురదృష్టకరమైన స్థానిక యుద్ధాలు చేసిన ప్రపంచం మొత్తంగా మరెంత దారుణమైన పరిస్థితులు వుండేవో ఊహించలేము.

సమగ్ర సిద్ధాంతం, స్పష్టమైన ఆచరణ

కనుక మార్క్స్ చరిత్ర కాదు. చరిత్రలోనూ చరిత్రతోనూ వుంటాడు. చరిత్ర నిర్మాణానికి దారి చూపిస్తాడు. మార్క్స్ అంటే ఆయనను అనుసరించే అధ్యయనం చేసేవారంతా. ఆ ప్రయత్నం చేసేవారంతా. మార్క్స్ బోధనల సమగ్రత సారాంశం వంటబట్టించుకోనివారు, అర్థమై వ్యతిరేకించే వారు ఏవో పైపై మాటలతో వారిపై దాడి చేస్తుంటారు. ఇంకొందరు వ్యతిరేక శక్తుల ప్రేరణతో సవాళ్లు విసురుతుంటారు. నిజానిజాలు, నిర్దిష్ట పరిస్థితులు వారికేమీ అవసరం వుండదు. ఎందుకంటే వారు ఆయన ఆశయాల బాటలో నడిచే ఉద్యమాలలో వుండరు. ఆచరణలో పాల్గొనరు. కనుక వాస్తవ సమస్యలు తెలియవు. సమిష్టి చర్చలు, సహచరుల అభిప్రాయాలు, అనుభవాలు వినే అవకాశం, అవసరం కూడా వుండవు. తమకు తోచింది నచ్చింది, నచ్చుంది అంతే. ఆ మార్గంలో నిలబడటానికి, కొనసాగడానికి సిద్ధం కాలేరు. చాలామంది ఆ భావాలు తెలిసినా బయటి ఒత్తిళ్ల వల్ల లేదా స్వీయ కాంక్షల వల్ల పదవులో, అవకాశాలో తెచ్చుకోవాలనుకుంటారు. తెలుగు రాష్ట్రాలే తీసుకుంటే వివిధ రంగాలలో అలాంటి వారు అనేకులు. రాజకీయాలు, వ్యాపారాలు, సినిమా, మీడియా ఒకటేమిటి ప్రతి చోటా ఇలాంటి వారు అందరికీ పరిచయమే. తమ కుటుంబ పెద్దల మార్గంలో ఉద్యమాన్ని గౌరవించే సహకరించేవారూ అనేకులుంటారు. ఏమైనా ఇలాంటి వారిలో అభిమానంతోపాటు అవగాహనా పరిమితులూ వుంటాయి. పరిస్థితులలోనూ వాటి కారణంగా వారిలోనూ వచ్చిన మార్పులూ వుంటాయి. సిద్ధాంత పరంగా తాము ఇటే అనుకుంటున్నా ఆలోచనలు గాడి తప్పే ప్రమాదాలుంటాయి. అంతేగాక పాలక వర్గాలు, ప్రభుత్వాలు ఎప్పుడూ కమ్యూనిస్టులపై దాడి కోసం బృందాలను తయారు చేస్తుంటాయి. ఇలాంటి వారు కూడా సానుకూలంగా వుంటూనే నిజాయితీగానే అనేక సందేహాలు పెంచుకోవడం కద్దు. వారి మాటలు వినేవారిలోనూ సందేహాలు రావచ్చు. ఈ సందర్భంలో రెండు ఉదాహరణలు చూద్దాం.

ఎ.పి, తెలంగాణ ఎన్నికలు

ఎ.పి లో మూడు పొందికలు రంగంలో వున్నాయి. జగన్ పాలన దారుణంగా వుంది గనక బిజెపితో కలసి గెలవడమే మార్గమనేది టిడిపిని, చంద్రబాబును అభిమానించేవారి వాదన. అంతకు ముందు ఎన్నికల్లో వామపక్షాలతో కలసి పోటీ చేసిన జనసేనాని పవన్ కళ్యాణ్ ముందే బిజెపితో వున్నారు. జాతీయంగా మోడీ పాలనలో నిరంకుశత్వాన్ని బిజెపి, ఆరెస్సెస్ మతతత్వాన్ని, కార్పొరేట్ అనుకూల మతతత్వాన్ని నిలవరించడం కోసం లౌకిక పార్టీలు ఐక్యంగా పోరాడాలనే వైఖరి వామపక్షాలది గనక కాంగ్రెస్‌తో 'ఇండియా' వేదికగా ఏర్పడ్డాయి. ఎంత బలం, ఎన్ని సీట్లు అనేది ఎలా వున్నా ఎ.పి కి ప్రత్యేకంగా అన్యాయం చేసిన బిజెపితో కలసిన టిడిపి, వైసీపీలను రెంటినీ వ్యతిరేకిస్తున్నాయి. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మాత్రమే గనక భువనగిరిలో మాత్రం సిపిఎం పోటీ చేస్తూ కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్నది. జగన్ పాలనను ఓడించడం ఏకైక అవసరం కాగా బిజెపి సమస్య తీసుకురావడమేమిటని కొందరు అదేపనిగా వాదిస్తుంటారు. అసలు జగనే దీనజనోద్ధారకుడు కాగా కమ్యూనిస్టులు విమర్శించడమేమిటని వైసీపీవారు అంటుంటారు. అదానీ బొగ్గును తీసుకొచ్చి సింగరేణిని బుగ్గి చేసిన కాంగ్రెస్‌ను కమ్యూనిస్టులు ఎలా బలపరుస్తారని కెసిఆర్ నిన్ననే సవాలు విసిరారు. రెండు చోట్లా బిజెపి తన పబ్బం గడుపుకునే ఎత్తుగడలతో మత రాజకీయాలు నడుపుతూనే వుంటుంది. వైసిపి, టిడిపి కూడా ఆర్థిక విధానాలలో ఒకటే తరహాగా వుండటం, బిజెపితో ప్రత్యక్ష పరోక్ష పొత్తులు కలిగి వున్నాయి. అలాగే బిఆర్ఎస్ కూడా ఉప ఎన్నికలో వారి మద్దతుతో బయిటపడి తర్వాత దూరం చేసుకుంది. బిజెపితో దాని సంబంధాలపై సందేహాలు కూడా కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల రీత్యా ఇంతకన్నా భిన్నమైన విధానం కమ్యూనిస్టులు అనుసరించే అవకాశమే లేదు. ఈ రాష్ట్రాలు దేశంలో భాగం కానట్టు ఇక్కడికే పరిమితమై ఆలోచించడం ఎలా సాధ్యం? బెంగాల్‌లో వామపక్ష సంఘటన ఏర్పడి 32 ఏళ్లు పాలించింది. తృణమూల్ కాంగ్రెస్, బిజెపి వేర్వేరు సమయాల్లో చేతులు కలిపి దాన్ని దెబ్బతీశాయి. ఇప్పుడు బిజెపి స్థానాలు పెరుగుతుండగా లోపాయికారి అవగాహన కొనసాగుతున్నట్లు సందేహాలున్నాయి. మమత పాలనలో అమానుషాలు అనేకం అయినా వామపక్ష సంఘటన బిజెపిని, టిఎంసిని వ్యతిరేకించి పోరాడుతున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినప్పటికీ భువనగిరిలో పోటీ విరమించుకోవడానికి నిరాకరించింది. ఇంత కచ్చితమైన విధానం మార్క్స్ సిద్ధాంత మార్గ నిర్దేశమే.

శ్రామిక ప్రస్థానం ఆగిందా?

సాంకేతికంగా గొప్ప పురోగమనం వచ్చింది గనక వర్గపోరాటం, కార్మిక శక్తి వంటి మాటల పదును తగ్గిందనే వాదన చేస్తుంటారు చాలామంది. శ్రామికుల శ్రమతో అదనపు విలువ ఆర్జించే పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తి పరికరాలు, సాధనాల ఆధునీకరణ చేస్తూనే వుంటుందనేది మార్క్స్ ప్రాథమిక సూత్రం. శ్రామికుల పాత్రను తగ్గించి లాభాలు పెంచుకోవడం దీని ఏకైక లక్ష్యం. ఇప్పుడు రోబోలు, కృత్రిమ మేధ ఎ.ఐ లు ప్రవేశించాయి. కానీ పోరాటాలు పోయాయా? కార్మికుల శక్తికి కంప్యూటర్లు ప్రత్యామ్నాయం కావు. కంప్యూటర్ల నిపుణులు కూడా ఎ.ఐ వచ్చాక వేల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతూ వీధిన పడుతున్నారు. డ్రైవర్లు లేని కార్లు, నిర్మాణ కార్యకలాపాల లోనూ భారీ పరికరాలు ఏ విధంగా పనులు పోగొట్టాయో ఈ ఎ.ఐ కూడా అందుకే దారితీస్తున్నది (దీనికి రాజకీయం కూడా మేళవించి ఇజ్రాయిల్ దురాక్రమణపై నిరసన తెల్పిన వారిని కూడా గూగుల్ పిచ్చయ్ తీసేస్తున్నారు.). ఇప్పుడు ఈ వర్గాలలో ఆందోళన చెందుతున్నారు. అమెరికా అధ్యక్ష భవనంలో ట్రంప్ కాలూనిన తర్వాత బయటి దేశాలు అటుంచి ఆ దేశస్తులే ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నిజానికి వీటన్నిటినీ అర్థం చేసుకోవడానికి అవసరమైన అవగాహన బీజరూపంలో మార్క్స్‌లోనే మనకు దొరుకుతుంది. ఆ ప్రభావం వైజ్ఞానిక, కళా సాహిత్య, సాంస్కృతిక రంగాలపై చూపిన ప్రభావం మరో పెద్ద అంశం. అవి లేకుండా ఆధునిక జీవితమే లేదు. అందుకే మార్క్స్ చరిత్రను నడిపే ప్రేరణగా వుంటూనే వుంటాడు. మహాప్రస్థానం సాగుతూనే వుంటుంది.

మోడీ మహా కుబేర సామ్రాజ్యం

వ్యాఖ్య

భారత దేశంలోనూ వారసత్వ (సంక్రమణ) పన్నును ప్రవేశ పెట్టాల్సిన ప్రతిపాదనను పరిశీలించాలని ఆయన అన్నారు. వారసత్వ పన్ను అనే భావనను ప్రస్తావించడమే మోడీకి, ఆయన మితవాద పాలక పార్టీకి ఎక్కడలేని కోపం తెప్పించింది. ఇది గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం సంపన్న వర్గాల అనుకూల విధానాలను అనుసరించడమే అంతరాలు ఇంతగా పెరగడానికి కారణమైంది. కార్పొరేట్లకు పన్ను రాయితీలు గుప్పించడం, సంపద పన్ను రద్దు చేయడం, అత్యధిక ఆదాయం వచ్చే వర్గాలపై ఆదాయ పన్ను తగ్గింపు, ఆశ్రిత పెట్టుబడిదారుల పట్ల అమితమైన అనుకూలత ప్రదర్శించడం...ఇవే అసమానతలకు ఆజ్యం పోశాయి. ప్రపంచంలోనే ఇండియాను అత్యధిక అసమానతల దేశంగా మార్చాయి.



PEOPLE'S DEMOCRACY

ఏప్రిల్ 21న రాజస్థాన్ లోని బాన్స్‌వారాలో నరేంద్ర మోడీ చేసిన ప్రసంగంలో ముస్లింలపై విషపూరతమైన రీతిలో దాడి చేశారు. సంపద పున:పంపిణీ కోసం జరిగే ఎలాంటి ప్రయత్నమైనా సరే హిందువుల బంగారాన్ని ఆస్తినీ 'చొరబాటు దారుల'కు అప్పగించడమే అవుతుందన్నట్టు భయానకంగా చిత్రించారు. ఈ ప్రసంగంలో ప్రదర్శితమైన మూఢ ద్వేషం సహజంగానే విస్తారమైన ఖండనలకు గురికావడాన్ని మనం అర్థం చేసుకోదగిందే. కాని ఆ ప్రసంగంలో మరో పార్శ్వం వుంది. మోడీకి, బిజెపికి ఎంత కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక భావజాలం వుందో ఆ ప్రసంగం తేటతెల్లం చేసింది. విపరీతమైన అససమానతలకు నిలయంగా వున్న భారతదేశంలో సంపదనూ ఆదాయాలను పున:పంపిణీ చేయాలనే ఏ కాస్త ప్రతిపాదన వచ్చినా వారెంతో విద్వేషం వెళ్లగక్కుతున్నారు.

దోచిపెట్టిన మోడీ సర్కార్

కాంగ్రెస్ మద్దతుదారుడైన శ్యామ్ పిట్రోడా ఎప్పుడో చేసిన కొన్ని వ్యాఖ్యలను మోడీ బిజెపి ఈ సందర్భంలో ముందుకు తెచ్చారు. అమెరికాలో వున్నట్టుగా భారత దేశంలోనూ వారసత్వ (సంక్రమణ) పన్నును ప్రవేశ పెట్టాల్సిన ప్రతిపాదనను పరిశీలించాలని ఆయన అన్నారు. వారసత్వ పన్ను అనే భావనను ప్రస్తావించడమే మోడీకి, ఆయన మితవాద పాలక పార్టీకి ఎక్కడలేని కోపం తెప్పించింది. ఇది గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం సంపన్న వర్గాల అనుకూల విధానాలను అనుసరించడమే అంతరాలు ఇంతగా పెరగడానికి కారణమైంది. కార్పొరేట్లకు పన్ను రాయితీలు గుప్పించడం, సంపద పన్ను రద్దు చేయడం, అత్యధిక ఆదాయం వచ్చే వర్గాలపై ఆదాయ పన్ను తగ్గింపు, ఆశ్రిత పెట్టుబడి దారుల పట్ల అమితమైన అనుకూలత ప్రదర్శించడం...ఇవే అసమానతలకు ఆజ్యం పోశాయి. ప్రపంచంలోనే ఇండియాను అత్యధిక అసమానతల దేశంగా మార్చాయి.

అగాధమైన ఈ అసమానతల స్వరూపం ఏంటో కళ్లకు కట్టే సంఖ్యా వివరాలు పుష్కలంగా అందుబాటులో వున్నాయి. ప్రపంచ అసమానతల ప్రయోగశాల లెక్కల ప్రకారం 2022–23లో దేశంలో సంపదలలో 65 శాతం, ఆదాయాలలో 57 శాతం అత్యగ్ర స్థానంలో వుండే పది శాతం మంది మహా కుబేరుల చేతుల్లో వున్నాయి. ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం అందరికన్నా పైన వున్న ఒక శాతం మంది 47 శాతం సంపద అనుభవిస్తుంటే దిగువన వున్న 60 శాతం మంది చేతుల్లో వున్న సంపద కేవలం 4.7 మాత్రమే. బాగా పైనున్న ఆ ఒక్క శాతం మంది చేతిలోని అక్రమ ధనాన్ని కూడా లెక్కలోకి తీసుకుంటే ఇది ఘోరంగా వుంటుంది. భారత రాజ్యాంగం మన ప్రజల్లో విస్తారమైన భాగం ప్రత్యేకించి సామాజికంగా అణచివేయబడిన వారలు ఎలాంటి భౌతిక వనరుల నుంచి దూరం చేయబడిన స్థితిలో వున్నారనే వాస్తవాన్ని భారత రాజ్యాంగం గుర్తించింది. ఆర్థిక, సామాజిక రంగాల్లో వారు అన్యాయమైన పరిస్థితి లోకి నెట్టబడ్డారనే సామాజిక వాస్తవాన్ని గుర్తించింది. అందుకే దీనికి సంబంధించి రాజ్యాంగం నాల్గవ భాగంలో ప్రభుత్వ విధానాలకు ఆదేశిక సూత్రాలను కొన్నిటిని పొందుపర్చింది. ఆ భాగంలోని 39 (బి) అధికరణం ఇలా పేర్కొంది: దేశంలోని భౌతిక వనరుల యాజమాన్యం, నియంత్రణ అందరి శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా పున:పంపిణీ జరగాలి. ఉమ్మడి శ్రేయస్సుకు హాని కలిగించే రీతిలో సంపదలు ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణ జరగని రీతిలో ఆర్థిక వ్యవస్థను నిర్వహించాలని ఉప నిబంధన(సి) ఆదేశించింది.

అసమానతల తగ్గింపెలా?

కాని గత మూడు దశాబ్దాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలు ఈ ఆదేశిక సూత్రాలకు విరుద్ధమైన దిశలో పని చేశాయి. ఒక చిన్న దొంతరగా వున్న కుబేర వర్గాల చేతిలో సంపదలు పోగుపడి పోయాయి. 90 శాతం మంది ప్రజలు గౌరవ ప్రదమైన రీతిలో మెరుగైన జీవితం గడిపేందుకు అవసరమైన భౌతిక వనరులు హరించివేయబడ్డాయి. నయా ఉదారవాద విధానం ప్రపంచవ్యాపితంగా అసమానతలకు దారి తీస్తే ఇందులో భారత దేశం మరీ అసమానతల మహా సముద్రంగా మారిపోయింది. ఇంకా ఇంకా లోతుల్లోకి దిగిపోయింది. ఆయా దేశాల్లో అసమానతలను తగ్గించడమెలా? అలాగే సుసంపన్నమైన పారిశ్రామిక దేశాలకు వర్ధమాన దేశాలకూ మధ్య గండి పూడ్చడమెలాగనే దానిపై మరోసారి ఆలోచనలు మొదలయ్యాయి. ఈ అసమానతలు తగ్గించేందుకు పేదరికాన్ని తగ్గించి భౌతిక వనరులను అందుకోసం ఉపయోగించేలా రాజ్యం జోక్యం చేసుకోవడానికి ఒక మార్గం పన్ను విధానం, దాన్ని సంపద పున:పంపిణీకి వీలుగా రూపొందించడం అందుకో మార్గం. సంపద పన్ను అంటే బడా కుబేరులపై పన్ను, వారసత్వ పన్ను, బహుమతి పన్ను అందులో కొన్ని. వీటిపై బడా పెట్టుబడిదారీ దేశాల్లో ఎప్పటి నుంచో ఆలోచనలు సాగుతున్నాయి. వారసత్వంగా సంక్రమించే సంపదపై పన్ను వేయడం, ఈ సంపదను ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించడం అన్నది వీటిలో బాగా పాతుకుపోయిన ఒక ప్రతిపాదన. ఇందులో మళ్లీ రెండు రకాలుంటాయి. ఎస్టేట్ (ఆస్తి) పన్ను, వారసత్వ పన్ను. మొదటిది– మరణించిన వ్యక్తి ఎస్టేట్‌ను అర్హులైన వారికి ధారాదత్తం చేసేముందే ఎస్టేట్ పన్ను విధించబడుతుంది. అలాగాక ఆ ఆస్తి వారసత్వంగా పొందిన భాగస్వామి లేక కుటుంబ సభ్యులపై వారసత్వ పన్ను విధించడం రెండో పద్ధతి. యూరోపియన్ యూనియన్ లోని 19 దేశాలలో ఈ మూడు రకాలైన ఎస్టేట్ పన్ను, వారసత్వ పన్ను, బహుమతి పన్నులలో ఏదో ఒకటి వుంది. ఉదాహరణకు బ్రిటన్‌లో వారసత్వ పన్ను 40 శాతం వుంటుంది. ఫ్రాన్స్‌లో 45 శాతం, నెదర్లాండ్స్‌లో 40 శాతం వరకూ వుంది. యూరోపియన్ యూనియన్ వెలుపల జపాన్‌లో వారసత్వ పన్ను 55 శాతం వుంది. అమెరికాలోని వివిధ రాష్ట్రాలు 20 నుంచి 55 శాతం వరకూ వారసత్వ ఆస్తి పన్ను విధిస్తున్నాయి.

ఎవరిపై ప్రభావం?

భారత దేశం విషయానికొస్తే వారసత్వ పన్నును 1985 లోనూ సంపద పన్నును 2015 లోనూ ఎత్తివేశారు. ఈ పన్నుల వల్ల వచ్చే ఆదాయం అత్యల్పంగా వుందనీ, వచ్చేదాని కన్నా వసూలు చేయడానికి, నిర్వహణకు ఎక్కువ ఖర్చు అవుతోందని కారణం చెప్పారు. దేశంలో కొందరు భారతీయుల భోగభాగ్యాలు జుగుప్సాకరమైన స్థాయికి పరుగు పెడుతున్న ఈ దశలో వారి సంపదపై పన్ను వేయడం న్యాయం సమ ధర్మం కూడా. అంతర్జాతీయంగా కార్పొరేట్ పన్ను సంస్కరణల కోసం పని చేసిన స్వతంత్ర కమిషన్ సహాధ్యక్షురాలుగా పని చేసిన జయతీ ఘోష్ కొన్ని సూచనలు చేశారు. 2023 హారున్ ప్రపంచ జాబితాలోని 187 బిలియన్ డాలర్లు గల మహా కుబేరులపై సంపద పన్ను వేయాలని సూచించారామె. ఈ ప్రకారం చేయడమంటే జనాభాలో 99.99 శాతం మందిపై ఎలాంటి ప్రభావం పడదన్న మాట. వారి సంపదలపై కేవలం 4 శాతం పన్ను విధించినా ప్రజారోగ్యానికి, విద్యకు గణనీయమైన ఆదాయం వస్తుంది. అదే విధంగా సంపద పన్ను అనేది కేవలం బాగా పైన వున్న వారిపైనే విధించబడుతుంది. చిన్న, మధ్య తరహా స్థాయి ఆదాయాలు, ఆస్తులపై ఎలాంటి వారసత్వ పన్ను వుండదు.

ఉదాహరణకు రూ.వంద కోట్ల పైన ఆస్తి గలవారికే ఇది వర్తిస్తుంది. అది కూడా దశల వారీగా. అందువల్ల మంగళ సూత్రాలు, ఇతర ఆస్తులు జప్తు చేయడం వంటి మాటలతో మోడీ చేసింది కేవలం హడలగొట్టే ప్రయత్నం మాత్రమే. పన్ను రాయితీలతో కార్పొరేట్లను తెగమోసిన మోడీ ప్రభుత్వం వారి బాకీలను కూడా అన్ని రకాలుగా రద్దు చేసింది. అలాంటి సర్కారుకు కుబేరులపై పన్ను పెంచడమనే ఆలోచనే మింగుడు పడటం లేదు. అది అర్బన్ నక్సల్ ఆలోచన అని మోడీ అభివర్ణించారు. కనుకనే వారసత్వ పన్ను గురించి మాట్లాడగానే వారు విషపూరిత మైన దాడికి దిగారు. ఆ ప్రతిపాదనకు పచ్చి మతోన్మాద రంగు పులిమారు. మోడీ రాజ్యపు మతతత్వ కార్పొరేట్ లక్షణాలకు అనుగుణంగానే ఇలా చేశారన్నమాట.

సంపదల పున:పంపిణీ విధానాలకు సంబంధించి కాంగ్రెస్ ఆత్మ రక్షణలో పడిపోయింది. అలా కావలసిన అవసరమేమీ లేదు. తన ప్రణాళికలో అది పొందు పరచిన ఆర్థిక సామాజిక న్యాయం సాధించాలంటే ఆర్థిక అసమానతలు తగ్గించే సామాజిక సమతకు దారి చూపే కొన్ని చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో సిపిఎం తన వైఖరి స్పష్టంగా ప్రకటించింది. మహా కుబేరులపై తన ప్రణాళికలో సిపిఎం సంపద పన్ను, వారసత్వ పన్ను వేయాలని ప్రతిపాదించింది. కార్పొరేట్ లాభాలపై పన్ను పెంచాలని చెప్పింది. మహా సంపన్నులు బడా కార్పొరేట్ల కోసమే పని చేస్తున్న మోడీ రాజ్‌కు స్వస్తి పలకాలంటే ఈ చర్యలు తప్పనిసరి.

(మే 1 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సందర్భం

నవ్వు దివ్య ఔషధం

నవ్వు ఓ అద్భుత ఉచిత దివ్య ఔషధం. నవ్వుల సుగుణాలతో మానవ సంబంధాలు, ప్రపంచ శాంతి, సోదరభావం, స్నేహ బంధాలు పెంపొందుతాయి. నవ్వడంతో శారీరక వ్యాయామం జరిగి జీవ వ్యవస్థ సర్దుకుంటుంది. నవ్వుల వల్ల వ్యాధి నిరోధకశక్తిని పెంచే టి–కణాలు ఉత్తేజితం అవుతాయి. నవ్వడం వల్ల రక్త ప్రసరణ సక్రమంగా జరిగి గుండె, ఊపిరి తిత్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుంది. నవ్వడం వల్ల కండరాలకు వ్యాయామం కలుగుతుంది. శరీరం లోని స్ట్రెస్ హార్మోన్ల మోతాదు తగ్గుతుంది. అధిక రక్తపోటును తగ్గించడానికి నవ్వడమనే ఔషధాన్ని వాడాలి. నవ్వటం వల్ల ఎండార్ఫిన్ ఉత్తేజితం కావడంతో నొప్పులకు తాత్కాలిక ఉపశమనం కలుగుతుంది. ప్రతి రోజు 10–15 నిమిషాలు నవ్వటంతో దాదాపు 40 క్యాలరీలు ఖర్చు అవుతుంది. కోపం, ఉద్రేకం, ఆందోళన, ఒళ్లు నొప్పులు తగ్గుతూ జీవితకాలం పెరుగుతుంది. జ్ఞాపకశక్తి, సృజనశీలత, మానవ సంబంధాలు, ప్రాణవాయువు సరఫరాలను పటిష్ట పరిచే సహజ వ్యాయామంగా నవ్వులు ఉపయోగ పడతాయి. అందుకే వీలైనంత వరకు నవ్వుదాం, నవ్వులు పంచుదాం.

(మే5 ప్రపంచ నవ్వుల దినోత్సవం)

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి,
సెల్ : 9949700037

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

అసహనం మాటున... ముస్లింలే లక్ష్యంగా మోడీ వ్యాఖ్యలు

- హిందువుల్లో విష బీజాలు నాటేందుకు యత్నం
- ద్వేషపూరిత వీడియోలతో ప్రచారం
- 'ఓట్ జిహాద్' పేరుతో వక్రభాష్యం

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో విజయావకాశాలు సన్నగిల్లుతుండటంతో కమలదళంలో అసహనం పెరిగిపోతోంది. మతాల మధ్య చిచ్చు పెట్టి ఎలాగైనా ఓట్లు దండుకోవాలన్న ఆలోచన వారిలో మొదలైంది. ముస్లిం వైరాలిటీపై విషం చిమ్ముతూ మెజారిటీ ఓట్లను తనకు అనుకూలంగా సంఘటిత పరచేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీని కూడా ఈ ఉచ్చులోకి లాగి దానిపై అసత్య ఆరోపణలు చేసేందుకు కమలనాథులు వెనుకాడడం లేదు.

ఈ వారం ప్రారంభంలో ప్రధాని మోడీ తన స్వరాష్ట్రమైన గుజరాత్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశాన్ని హస్తగతం చేసుకునేందుకు ముస్లింలతో కాంగ్రెస్ కుమ్మక్కు అయిందని ఆరోపించారు. 'ఓట్ జిహాద్ చేయాలని ముస్లింలను ప్రతిపక్ష ఇండియా కూటమి కోరుతోంది. ఇప్పటి వరకూ మనం లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ గురించే విన్నాము. ఇది కొత్త పదం' అంటూ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే ప్రయత్నం చేశారు. జిహాద్ అంటే అర్థమేమిటో, దానిని ఎవరిపై ప్రయోగిస్తారో ప్రజలకు తెలుసునని చెప్పారు.

ముస్లింలలో భయాందోళనలు

దేశంలో మరో రెండు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల మూడో దశ పోలింగ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ప్రధాని మోడీ తన ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇటీవలి కాలం వరకూ బిజెపికి మద్దతు తెలిపిన ముస్లింలు కూడా ఇప్పుడు వెనకడుగు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మోడీ వ్యాఖ్యలు దేశంలోని ముస్లింలపై భౌతిక దాడులను ప్రేరేపిస్తాయని ముస్లింలు భయాందోళనలు చెందుతున్నారు. సమాజ్‌వాది పార్టీ స్థానిక నేత మరియా ఆలం ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఓట్ల జిహాద్ చేపట్టాలని, అదొక్కటే జిహాద్ అని, దాని ద్వారానే మోడీని అధికారం నుండి దింపేయగలమని ముస్లింలకు పిలుపునిచ్చారు. ఆలం తన ప్రసంగంలో జిహాద్ అనే పదాన్ని ఉపయోగించడంపై మోడీ మండిపడ్డారు. జిహాద్ అంటే అరబ్ భాషలో ఆందోళన అని అర్థమని ఆలం వివరణ ఇచ్చినా, మోడీ వాగ్బాణాలు సంధిస్తూనే ఉన్నారు.

విష బీజాలు నాటేందుకే...

ప్రధాని మాటలు దేశంలోని 20 కోట్ల మంది ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నాయని విమర్శకులు, ప్రతిపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని వ్యాఖ్యలు భారతీయ ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా మోడీ ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణించారు. వారు అధిక సంతతిని కలిగి ఉంటారని ఎద్దేవా చేశారు. ముస్లింలు ఎక్కువ మంది సంతానాన్ని కంటారని, హిందూ జనాభాను అధిగమించడమే వారి అంతిమ లక్ష్యమని చెప్పడం ద్వారా మెజారిటీ వర్గమైన హిందువుల్లో విష బీజాలు నాటడమే ప్రధాని ఉద్దేశంగా కన్పిస్తోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

దుమారం రేపిన వీడియో

మోడీ వ్యాఖ్యలపై ప్రతిపక్షాల నుండే కాకుండా పౌర సమాజం నుండి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మోడీ విద్వేషపూరిత ప్రసంగంపై చర్యలు తీసుకోవాలని సుమారు 20 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. తన వ్యాఖ్యలపై దుమారం రేగుతున్నప్పటికీ మోడీ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. హిందూ సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్, ముస్లింలు కలిసి కుట్ర పన్నాయని ఆరోపించారు. గత నెల 30న బిజెపి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యానిమేటెడ్ ప్రచార వీడియోను ప్రదర్శించింది. భారతదేశంపై దాడి చేసి సంపదను దోచుకోవడానికి ముస్లింలు వచ్చారని, ఆ సమయంలో మోడీ వచ్చి దేశాన్ని కాపాడారని ఆ వీడియోలో చూపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే హిందూ సంపదను, ఆస్తులను ముస్లింలకు పంచుతుందని మోడీ చేసిన వ్యాఖ్యను కూడా ఆ వీడియోలో చూపారు. దీనిపై దేశంలో రాజకీయ దుమారం రేగింది. వీడియోపై ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దానిని ఆ తర్వాత తొలగించారు. అయితే మోడీపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని మోడీ కించపరిచారని, ప్రధాని నోటి నుండి అలాంటి మాటలు రాకూడదని రాజ్యసభలో ప్రతిపక్ష నేత ప్రమోద్ తివారీ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ఎన్నికల కమిషన్ నిద్ర పోతోందని ఆయన చెప్పారు. మోడీ అభ్యర్థిత్వంపై అనర్హత వేటు వేయాలని, ప్రచారం నిర్వహించకుండా ఆయనను నిషేధించాలని డిమాండ్ చేశారు.

మోడీ విద్వేష వ్యాఖ్యల కారణంగా ముస్లింలు హింసకు గురయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు అభిప్రాయపడ్డారు. దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు మద్దతు ఇస్తున్న కారణంగా హిందుత్వ శక్తులు పెట్రేగిపోయే అవకాశం ఉన్నదని, తాము ఏమి చేసినా రక్షణ ఉంటుందని వారు భావిస్తారని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం డైరెక్టర్ ఇర్ఫాన్ ఇంజనీర్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ప్రసంగాలను పరిశీలించాల్సిన ఎన్నికల సంఘం చేష్టలుడిగి చూస్తోందని ఆయన చెప్పారు.

ఫారెస్టు బీట్ సిబ్బందికి స్టడీ టూర్

ప్రజాశక్తి -సీలేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

నూతనంగా ఎంపికైన పదో బ్యాచ్ ఫారెస్ట్ బీట్ సిబ్బందికి అడవుల సంరక్షణ, పెంపకంపై స్టడీ టూర్‌లో భాగంగా శనివారం సీలేరు అటవీ రేంజి పరిధిలో వలసగెడ్డ టేక్ ప్లాంటేషన్లో విస్తృతంగా పర్యటించారు. టేకు వనాల పెంపకం, వాటి సంరక్షణ, చెట్లు ఎదుగుదల తదితర అంశాలపై క్లుప్తంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా చింతపల్లి అటవీ శాఖ సబ్ డిఎఫ్ఓ బెర్నాడ రాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అటవీశాఖ కోర్స్ డైరెక్టర్ టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతనంగా ఉద్యోగ నియామకాలకు ఎంపికైన 30 మంది శిక్షణలో పాల్గొన్నారని తెలిపారు. టేక్ ప్లాంటేషన్ నాటినప్పటి నుంచి వాటి రక్షణ చర్యలు వాటి ఎదుగుదలకు ఎటువంటి చర్యలు చేపట్టాలి, చెట్లు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను ఏ విధంగా తొలగించాలి అనే అంశాలపై వివరించినట్లు తెలిపారు. దారకొండ సమీపంలో ఉన్న వర్తండపాడు వద్ద 2014లో ప్లాంటేషన్లో నాటిన చెట్లు ఏఏ జాతులకు చెందినవి ప్లాంటేషన్ ఏ విధంగా చేసామో అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రేంజ్ అధికారి కే శ్రీనివాసరావు, డిఆర్ఓ సింహాచలం పడాల్, ఎఫ్‌హెచ్ఓ సతీష్, టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షల్లో మార్పులు

ప్రజాశక్తి-ఎచ్చెర్ల (శ్రీకాకుళం జిల్లా)

డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో స్వల్పమార్పులు చేశారు. రెండు, నాలుగు సెమిస్టర్ల సప్లిమెంటరీ విద్యార్థులు రాస్తున్న పరీక్షల తేదీలను మాత్రమే మార్పు చేసినట్లు డాక్టర్ బిఆర్ఏయు పరీక్షల విభాగం డీన్ డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్ తెలిపారు. ఈ నెల 6, 7 తేదీల్లో ఐసెట్-2024 ప్రవేశపరీక్ష జరుగుతుండడం, ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశానికి ఈ సప్లిమెంటరీ విద్యార్థులకు అర్హత ఉండడంతో పరీక్షల షెడ్యూల్‌లో మార్పు చేసినట్లు తెలియజేశారు. ఈ నెల 6, 7 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 17, 18వ తేదీల్లో జరుగుతాయని, అదే తేదీల్లో జరగాల్సిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రెగ్యులర్ మోడ్‌లో రాస్తున్న రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షల తేదీల్లో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఈ మార్పును విద్యార్థులు, ఆయా కళాశాలలు గమనించాలని ఆయన సూచించారు.

అమెరికా అనుకుంటే యుద్ధం ఆగుతుంది

- హమాస్ వ్యాఖ్యలు

గాజా : అమెరికా తలచుకుంటే గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఈ క్షణమే ఆపేయగలదని హమాస్ వ్యాఖ్యానించింది. గత మూడు మాసాలుగా కాల్పుల విరమణ కోసం చర్చలు ముమ్మరంగా జరుగుతున్నా ఇప్పటివరకు ఒక కొలిక్కి రాలేదు. ఏదో కొంత పురోగతి వుందని చెబుతున్నా ఇంతవరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదు. మొత్తంగా యుద్ధాన్ని విరమించేలానే శాశ్వత కాల్పుల విరమణ జరగాలని హమాస్ కోరుతున్నా, ఇజ్రాయిల్ మాత్రం రఫా నగరంపై మిలటరీ దాడి చేసి తీరుతామని చెబుతోంది. ఈ నేపథ్యంలో హమాస్ సీనియర్ అధికారి ఒసామా హమ్‌దాన్ మాట్లాడుతూ, 'కాల్పుల విరమణ కోసం ఈజిప్ట్, కతార్‌ల్లో మధ్యవర్తులు చాలా కృషి చేస్తున్నారు, చాలా కసరత్తు జరుగుతోంది. పూర్తి కాల్పుల విరమణ, గాజా నుండి బలగాల ఉపసంహరణ జరగాలన్న ప్రధాన లక్ష్యాన్ని సాధించగలమని ఇంకా ఆశిస్తున్నామంటే అదే కారణమని' వ్యాఖ్యానించారు. అమెరికా గనుక ఈ యుద్ధాన్ని ఆపాలని గట్టిగా నిర్ణయించుకుంటే వెంటనే ఆపగలదని హమ్‌దాన్ వ్యాఖ్యానించారు. అమెరికా వాస్తవ ధోరణి గురించి మనం మాట్లాడాల్సి వుందని అన్నారు.

బెంగళూరును ముంచెత్తిన వర్షం..

బెంగళూరు: గత కొన్ని నెలలుగా నీటి కొరతతో అల్లాడిన బెంగళూరు నగరంలో శనివారం తొలిసారి భారీ వర్షం కురిసింది. భారీ ఎండలు, ఉష్ణోగ్రతల నుంచి ఊరట లభించిందని పలువురు బెంగళూరు వాసులు తమ ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారు. వర్షం ఫొటోలు, వీడియోలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. మరికొందరేమో వర్షం నీటిని వథా కానీయకుండా ఇంకుడు గుంతల్లోకి పంపుతున్న వీడియోలను పోస్ట్ చేశారు. 'దాదాపు 6 నెలల నిరీక్షణ తర్వాత బెంగళూరులో ఎట్టకేలకు వర్షం కురిసింది. ఎండల వేడి నుంచి ఊరటనిచ్చింది. దీంతో క్యాంపస్‌లోని మా వాలంటీర్లు వారి ఆనందాన్ని పట్టలేకపోయారు. వర్షంలో కేరింతలు కొట్టారు. ప్రకతి పునరుద్ధరణ సంకేతం ఎంతో ఊరటను, ఆశను కలిగిస్తోంది. ఇక చల్లని రోజులు వస్తాయనే హామీ ఇస్తోంది' అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ సెంటర్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. మరికొందరు యూజర్లు మాత్రం వర్షం వల్ల రోడ్లపై నీరు నిలవడంతో మున్సిపల్ అధికారుల తీరును తప్పుబట్టారు. ఆరు నెలలుగా వర్షాలు లేకపోయినా డ్రైనేజీలు, నాలాలను శుభ్రం చేయకుండా అధికారులు నిద్రపోయారంటూ విమర్శించారు. చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ లు ఏర్పడ్డాయని మండిపడ్డారు.

'నీట్'కు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వైద్య విద్యలో ప్రవేశానికి జాతీయస్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యుజి పరీక్షకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు పరీక్షల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వైఎస్ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో సర్ సిఆర్‌రెడ్డి అటానమస్ కళాశాల, వట్లూరులోని సర్ సిఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల, సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పరీక్షకు మొత్తం 1,368 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయం త్రం ఐదు గంటల 20 నిమిషాల వరకు పరీక్ష జరు గుతుందని, ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతిస్తారని, 1:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులను అనుమతించేది లేదని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు రెండు ఫొటోలు, పారదర్శకంగా ఉండే మంచినీళ్ల సీసా మాత్రమే తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆభరణాలూ ధరించకూడదని, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రాకూడదని తెలిపారు.

बैंक ऑफ़ बड़ौदा / బ్యాంక్ ఆఫ్ బరోడా
బ్యాంక్ ఆఫ్ బరోడా
అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు-522002.

మరిన్ని వివరాల కోసం పైన చూపిన QR కోడ్‌ను స్కాన్ చేయగలరు.

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి వున్నదో అదే" అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/ రిజర్వ్‌ధర/ ఇ-వేలం తేది సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీత: **శ్రీమతి బండారు కుసుమ హరి,** **భర్త: వేణుగోపాలరావు,** ఫ్లాట్ నెం. 501, షణ్ముఖ హైట్స్, నాలుగవ అంతస్తు, బాపయ్య నగర్ యొక్క తూర్పు, జెకెసి కాలేజీ రోడ్డు, కొరిటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **సహఋణగ్రహీత:** **శ్రీ బండారు త్రివేది, తండ్రి: వేణుగోపాలరావు,** ఫ్లాట్ నెం. 501, షణ్ముఖ హైట్స్, నాలుగవ అంతస్తు, బాపయ్య నగర్ యొక్క తూర్పు, జెకెసి కాలేజీ రోడ్డు, కొరిటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **హామీదారు:** **శ్రీ గొట్టు రమేష్,** **తండ్రి: పిచ్చయ్య నాయుడు గొట్టు,** ఫ్లాట్ నెం. 507, స్వాతి ఎవెన్యూ, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ప్రక్కన, 7/3, చంద్రమౌళినగర్, గుంటూరు , ఆంధ్రప్రదేశ్-522007.	గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా లోని ఆస్తి: **ఎ-షెడ్యూలు:** గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, టౌన్ సర్వే కానటువంటి, జెకెసి కాలేజీ రోడ్డు తూర్పు వైపు, బాపయ్యనగర్ లొకాలిటీ, కొరిటెపాడు గ్రామము, డి.నెం.70 నందు 449 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము ప్లాట్ నెం.1 మరియు అందులో నిర్మించిన షణ్ముఖ హైట్స్ అపార్ట్‌మెంట్ **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** ప్లాట్ నెం.2 స్థలము - 85.0 అ॥; **దక్షిణం:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు - 47.0 అ॥; **పడమర:** తాళ్ళూరి సామ్రాజ్యంకు చెందిన ఆస్తి - 87.0 అ॥; **ఉత్తరం:** గొర్ల వెంకాయమ్మకు చెందిన స్థలము - 47.0 అ॥. **ఈ హద్దుల మధ్యలోని మొత్తం 449 చ॥గ॥లకు సమానమైన 375.42 చ॥మీ॥ స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 44.9 చ॥గ॥ లేదా సమానమైన 37.54 చ॥మీ॥.** **బి-షెడ్యూలు:** పైన పేర్కొన్న ఎ-షెడ్యూలు ఆస్తిలో నిర్మించిన "షణ్ముఖ హైట్స్" అపార్ట్‌మెంట్స్, నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501 **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా; **దక్షిణం:** గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా; **పడమర:** గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా; **ఉత్తరం:** గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, ఉమ్మడి మెట్లు & ఉమ్మడి వరండా. **ఈ హద్దుల మధ్యలో 1290 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్ అన్ని ఉమ్మడి ఏరియాలు, స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ మరియు అన్ని అనుషంగిక హక్కులతో సహా.**	**ది.30-04-2024 తేదీనాటికి రూ.28,89,596.76** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయలు మరియు డెబ్బై ఆరు పైసలు మాత్రమే) ప్లస్ **ది.01-05-2024 తేదీనుండి** వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి	**రిజర్వుధర: రూ.29,20,000/-** **ధరావతు: రూ.2,92,000/-** **బిడ్ పెంపుదల: రూ.20,000/-** **ఇ-వేలం తేదీ మరియు సమయం: 21-05-2024 మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు**
స్వాధీనత స్వభావం: లాంఛనముగా	అస్తులను తేది. 10-05-2024 బ్యాంకింగ్ పనిగంటలలో తనిఖీ చేసుకోగలరు.		

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofbaroda.in/e-auction.htm** నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు **https://ibapi.in** కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క టెలిఫోన్ నెం.**8977513924** నందు సంప్రదించవచ్చును.

తేది: 04-05-2024, ప్రదేశము: గుంటూరు — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

బహిరంగ ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహళ్లి హుసూర్, మెయిన్ రోడ్, బెంగళూరు-560068.**

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. నం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తికి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	కలగర సతీష్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ కె సతీష్ & కలగర అనిత/ డోర్ నెం.1-130/2 మండపాక, పంచాయతీ కార్యాలయం దగ్గర, థణుకు మండలం, పశ్చిమ గోదావరి-534218/ 044005007053.	కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రీ, ఇనగుడూరుపేట, అమృతపురం, మున్సిపల్ వార్డు నెం.29. డోర్ నెం.29/189-5-1 (పాత డోర్ నెం.29/170-80-1), మచిలీపట్నం, బందర్ ఈస్ట్ రెవెన్యూ వార్డ్ నం.1, ఆర్.ఎస్.నెం.404లోని ఆర్‌సిసి బిల్డింగ్‌తో 593.82చ.మీ.లకు సమానమైన 710.22 చదరపు గజాల స్థలం, ఐటమ్ నెం.1: ఆర్‌సిసి బిల్డింగ్‌తో 640.22 చదరపు గజాలు లేదా 535.30 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: 10 వెడల్పు ఐటం నెం.2 ఉమ్మడి దారి 67, 'దక్షిణం: ఉమ్మడి దారి 86,' పడమర: సైకం పుల్లయ్య ఇల్లు మరియు స్థలం.67,' ఉత్తరం: గంజాల వెంకట నాగరాజు ఇల్లు మరియు స్థలం 86'. అందులో అన్ని ఈజిమెంటరీ హక్కులతో. ఐటం నెం.2: 210 చదరపు గజాలు లేదా 175.597 చదరపు మీటర్ల ఉమ్మడి మార్గం. సరిహద్దులు: తూర్పు: పెటేటి కమల మరియు ఇతరుల ఇంటి స్థలం 189', దక్షిణం: ఉమ్మడి దారి 10', పడమర: ఐటం నెం.1 మరియు గంజాల వెంకట నాగరాజు స్థలం 189,' ఉత్తరం:ఉమ్మడి దారి 10'. అందులో అన్ని ఈజిమెంటరీ హక్కులతో.	March 26,2024 Rs. 56,83,538/-	28/12/2020
2.	లక్ష్మీ నరసింహ ఎంటర్‌ప్రైజెస్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ రాము నాగులారాం & మంగమ్మ నాగులారాం/నెం.1/211 బ్రహ్మంగారి గుడి దగ్గర, మంగళగిరిమండలం, పెదవడ్లపూడి గ్రామం, గుంటూరు-522302/ 6649055 00312.	గుంటూరు జిల్లా, పెదకాకాని ఉప-జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ఆటో నగర్, ఫేజ్ 1 &2, ప్లాట్ నెం.662, అగ్రతరపర్రు (గ్రా) గుంటూరులోని సర్వే నెం.131/1ఎ-2లో అసెస్‌మెంట్ నెం.3490, సైట్ యొక్క 536.41చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తిపత్రంలో వివరించినట్లుగా మరియు ఈ సరిహద్దుల పరిధిలో 536.41చ.గ.ల స్థలం మరియు ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ (536.41చ.గ.ల విస్తీర్ణపు ఏరియా:సరిహద్దులు: ఉత్తరం : ప్లాట్ నెం. 661, దక్షిణం: ప్రైవేట్ ఫీల్డ్స్, తూర్పు:40అ.ల. వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.663.	March 26,2024 Rs. 55,29,635/-	30/09/2020
3.	శ్రీ ధరణి ఎంటర్‌ప్రైజెస్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ కాకర్ల దశరథ రామయ్య/ డి.నెం.4-176, కుంటముక్కల పోస్ట్, జి.కోడూరు మండలం, కృష్ణా-521230/ 030305000293.	ఐటం నెం.1: శ్రీ.కాకర్ల ధశరథ రామయ్యకు చెందిన భూమి మరియు ఆస్తి మొత్తం భాగం మరియు పత్రం నెం.1917/1990,ఎస్ఆర్ఓ మైలవరం వద్ద రిజిష్టర్డుచేయబడిన మరియు ఆర్.ఎస్ నెం.122 లోని ఎక 9.63 సెంట్లలో 0.77 సెంట్ల భూమి, కుంటముక్కల గ్రామం, జి. కొండూరు మండలం, కృష్ణా జిల్లాలో కలదు. మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ఏరువ హనుమ రెడ్డి భూమి, పడమర: కొరివి వెంకటప్పయ్య భూమి, ఉత్తరం: ఎం.ముకరం అలీ మరియు ఇతరుల భూమి. ఐటం నెం.2: శ్రీ.కాకర్ల ధశరథ రామయ్యకు చెందిన భూమి మరియు ఆస్తి మొత్తం భాగం మరియు పత్రం ఎక్చేంజ్ డీడ్ పత్రం నెం.331/2001, ఎస్ఆర్ఓ మైలవరం వద్ద రిజిష్టర్డుచేయబడిన మరియు ఆర్.ఎస్ నెం.123 లోని ఎక 9.63 సెంట్లలో 0.20సెంట్ల భూమి, కుంటముక్కల గ్రామం, జి. కొండూరు మండలం, కృష్ణా జిల్లాలో కలదు మరియు సరిహద్దులు తూర్పు: కాకర్ల ధశరథ రామయ్య భూమి, దక్షిణం: యేరువ హనిమి రెడ్డి భూమి, పడమర: కొరివి నారాయణ భూమి, ఉత్తరం: కొరివి వెంకటప్పయ్య భూమి ఎన్‌బి: ఐటమ్ నంబర్ 1 నుండి, శ్రీ కాకర్ల ధశరథ రామయ్య ఎక.0.20 సెంట్లు మార్పిడి చేసి ఐటం నెం.2 భూమి పొందారు. అందువల్ల తనఖా పెట్టబడిన మొత్తం పరిధి ఎక 0.77 సెంట్లు.	March 21,2024 Rs. 2,02,53,755/-	31/12/2006
4.	గోనుగుంట్ల శ్రీనివాసరావు, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ గోనుగుంట్ల శ్రీనివాసరావు & మాధవ్/నెం.3-67 గోపువారిపాలెం, చిత్తాపురం గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522658/067905 016344.	ఎస్.ఆర్.ఓ, డి.ఆర్.ఓ, నరసరావుపేట నరసరావుపేట మునిసిపాలిటీ పరిధిలోని ప్రకాష్ నగర్ టౌన్ హాల్ వెనుక, మునిసిపల్ పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.9, బ్లాక్ నెం.1/28, టిఎస్ నెం.1796/1, డోర్ నెం.12-16-3/1 కలిగిన మొత్తం 609.87చ.గ.లు లేదా 510.12 చదరపు మీటర్ల స్థలంలో అపార్ట్‌మెంట్‌లో సుష్మ ఎన్‌క్లేవ్ పేరుతో &శైలిలో షెడ్యూల్ ప్రాపర్టీలో నిర్మించబడింది: సరిహద్దులు: తూర్పు: గడిపుడి నరసమ్మ స్థలం-121.3అ.లు, దక్షిణం:గల్లీ బజార్-42.6అ.లు, పడమర: గడిపుడి నరసమ్మ స్థలం-39.9 అ.లు, ఉత్తరం: గడిపుడి నరసమ్మ స్థలం-3.3అ.లు, మళ్లీ పడమర: గడిపిడి నరసమ్మకు చెందిన ఆస్తి-81.3అ.లు, మళ్లీ ఉత్తరం: మున్సిపల్ బజార్-49. అ.లు. (షెడ్యూలు-బి): 866చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో కార్‌పార్కింగ్‌తోకలిపి సైట్ యొక్క 27చ.గ.ల విస్తీర్ణపు బి-షెడ్యూల్‌ఆస్తిలోని విడదీయలేని, పేర్కొనబడని మరియు అవిభాజ్యమైన విస్తీర్ణం, ఇందులో విక్రయించిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.103 కలదు. సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నెం.103 & 104ల మధ్య మెట్లకు అటాచ్డ్ ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నెం.102 & 103ల మధ్య లిఫ్ట్‌కు అటాచ్డ్ ఓపెన్ టు స్కై.	April 15,2024 Rs. 15,14,199/-	15/02/2024
5.	శ్రీ పరమేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిసెట్టి & శకుంతల వెంకట కుసుమ పువ్వాడ/ ఫ్లాట్ నెం.4 బ్లాక్ 3, అయోధ్య నగర్, విజయవాడ-520003/ 745305000402.	ఆస్తి-1: చిన్న కాకానిగ్రామ పంచాయత్, మంగళగిరిమండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధిలోగల ఆర్.ఎస్.నెం.218-2లోని డోర్ నెం.1-63గల "అశ్రిత ప్యారడైస్"గా తెలిసిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని 3516.0చ.గ.లు లేదా 2939.87చ. మీ.లకుగాను 67.2 చ.గ.లు లేదా 56.18చ.మీల ఉమ్మడి విడదీయలేనితసహా 120చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 362.0చ.అ.ల ఉమ్మడి ఏరియాతోకలిపి 1173.0చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.డి-9 మొత్తం మరియు ప్రస్తుతం శ్రీ పరమేశ్వర ఎంటర్ ప్రైజెస్ (ప్రొప్రైటర్) పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిసెట్టి తండ్రి హరిగోపాల్ అధీనంలో కలదు, డాక్యుమెంట్ నెం.9751/2022 క్రింద కవరుచేయబడినది. సైట్ సరిహద్దులు: తూర్పు:సర్కార్ వారిడొంక, దక్షిణం: జొన్నలగడ్డ సాంబయ్య, జలసూత్రం సాంబయ్య మరియు ఇతరుల ఆస్తి, పడమర: జొన్నాదుల సాంబశివ రావు మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: షేక్ హసన్ అహ్మద్ ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఉమ్మడి కారిడార్. ఆస్తి-2: చిన్న కాకానిగ్రామ పంచాయత్, మంగళగిరిమండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధిలోగల ఆర్.ఎస్.నెం.218-2లోని డోర్ నెం.1-63 గల "అశ్రిత ప్యారడైస్"గా తెలిసిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని 3516.0చ.గ.లు లేదా 2939.87చ. మీ.లకుగాను 67.2చ.గ.లు లేదా 56.18చ.మీల ఉమ్మడి విడదీయలేనితసహా 120చ.అ.లకార్ పార్కింగ్ ఏరియా మరియు 362.0చ.అ.ల ఉమ్మడి ఏరియాతోకలిపి 1173.0చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.బి-8 మొత్తం మరియు ప్రస్తుతం శ్రీ పరమేశ్వర ఎంటర్ ప్రైజెస్ (ప్రొప్రైటర్) పువ్వాడ వెంకట మల్లికార్జున బాపిసెట్టి తండ్రి హరిగోపాల్ అధీనంలో కలదు, డాక్యుమెంట్ నెం.9750/2022 క్రింద కవరుచేయబడినది. సైట్ సరిహద్దులు:తూర్పు:సర్కార్ వారిడొంక, దక్షిణం: జొన్నలగడ్డ సాంబయ్య, జలసూత్రం సాంబయ్య మరియు ఇతరుల ఆస్తి, పడమర: జొన్నాదుల సాంబశివ రావు మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: షేక్ హసన్ అహ్మద్ ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్& ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్.	April 06,2024 Rs. 1,14,58,416/-	26/02/2024

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 04 మే, 2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడ** నగరంపాలెం బ్రాంచ్, గుంటూరు

సవరణ

ది.04-05-2024న ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన శ్రీ కుంచనపల్లి నరసింహారావు (లేటు)కు సంబంధించిన ఇ-వేలము ద్వారా అమ్మకం ప్రకటనలో రిజర్వు ధర: రూ.13,95,000/-, ధరావత్తు ధర: రూ.1,39,500/-కు బదులుగా
రిజర్వు ధర: రూ.12,60,000/-,
ధరావత్తు ధర: రూ.1,26,000/-
అని చదువుకొనవలెను.
మిగిలిన నియమనిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

ప్రదేశం : గుంటూరు, తేది: 04-05-2024 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడ, నగరంపాలెం బ్రాంచ్, గుంటూరు.

KVB Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
కంకిపాడు బ్రాంచ్, డోర్ నెం.2-104, ట్రావెలర్స్ బంగ్లా దగ్గర, మెయిన్ రోడ్డు, కంకిపాడు, ఆంధ్రప్రదేశ్-521151

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.17.05.2024 అనగా శుక్రవారం సాయంత్రం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
షరతులు నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
1462952000016679	షేక్ షహీనా, డి.నెం.16-86, మండల కార్యాలయం రోడ్డు, కంకిపాడు-521151	5	10.2
1462952000016711		3	8.5

తేది : 04.05.2024
ప్రదేశం : కంకిపాడు
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

స్వాధీనతా ప్రకటన APPENDIX IV

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూలు 8(1) అనుసరించి (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, నరసరావుపేట బ్రాంచ్, నరసరావు పేట, పల్నాడు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.23.02.2024 నాటికి హౌసింగ్ టర్మ్ లోన్ ఖాతా నెం.38024648103కు రూ.8,98,358/- (అక్షరాలా ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు **కెసిసి ఖాతా నెం.37883355546కు రూ.1,30,902/- (అక్షరాలా ఒక లక్షా ముప్పై వేల తొమ్మిది వందల రెండు రూపాయలు మాత్రమే) మొత్తం రెండు లోన్‌లు కలిపి రూ.10,29,260/- (అక్షరాలా పది లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల అరవై రూపాయలు మాత్రమే)** పైన తెలిపిన సొమ్ముమీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి, సదరు అందిన నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు): శ్రీ గొట్టిపాటి శివదుర్గ, తండ్రి: పెద్దారావు,** డోర్ నెం.1-5, పెట్లూరివారిపాలెం, వాటర్ ట్యాంక్ దగ్గర, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా వారిని కోరుతూ **తేది.23.02.2024న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత మరియు హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్సులో 8 & 9 తో చదివే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను **ది.29-04-2024న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.23.02.2024 నాటికి రూ.10,29,260/- (అక్షరాలా పది లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల అరవై రూపాయలు మాత్రమే)** అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి, **భారతీయ స్టేట్ బ్యాంక్, నరసరావుపేట బ్రాంచ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మండలం, పెట్లూరివారిపాలెం గ్రామం, పెట్లూరివారిపాలెం గ్రామ బ్లాక్ నెం.21, రీ-సర్వే డి.నెం.55లో 266.2 చ॥గ॥ లేదా 223.60 చ॥మీ॥ల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ట్ రెసిడెన్షియల్ బిల్డింగ్ **రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ దస్తావేజు నెం.3382/2018, తేది.14.03.2018** ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ గొట్టిపాటి శివ దుర్గ, తండ్రి: పెద్దారావు** గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** తన్నీరు పోతురాజు-99 లింకులు, **దక్షిణం:** జి వెంకటేశ్వర్లు-55 లింకులు, **పడమర:** కె లలితమ్మ-108 లింకులు, **ఉత్తరం:** బజార్-51 లింకులు.

తేది : 29.04.2024
ప్రదేశం : నరసరావుపేట
సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఎనికేపాడు బ్రాంచి : డి.నెం. 13-41/1, కె.పి. హైట్స్, విజ్ఞాన విహార స్కూల్ రోడ్డు, విజయవాడ రూరల్ - 521108

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు శాఖ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు /హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు (32980) శాఖ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 29-05-2024న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు రిజర్వ్ ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీత / తనఖాదారు / సహ ఋణగ్రహీత వివరములు : 1) శ్రీమతి కొమ్మినేని భారతి, భర్త : కొమ్మినేని రవికుమార్, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-6, ఫస్ట్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104. **2) శ్రీ కొమ్మినేని రవికుమార్,** తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-6, ఫస్ట్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104.
బకాయి మొత్తం : ది. 30-04-2024 నాటికి **రూ. 43,01,221/-** (అక్షరాలా నలభై మూడు లక్షల ఒక వేయి రెండు వందల ఇరవై ఒక్క రూపాయి మాత్రమే) మరియు ది. 30-04-2024 నుండి ఒప్పందం రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. సేల్ డీడ్ నెం. 3565/2016 : శ్రీమతి కొమ్మినేని భారతి, భర్త : కొమ్మినేని రవి కుమార్ గారి పేరిట కృష్ణా జిల్లా - 521104, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, పోస్టాఫీస్ దగ్గర, దగ్గరి డి.నెం. 5-23, ఆర్.ఎస్.నెం. 149/1సి మరియు 149/2, 149/3, 149/6 వద్ద మొత్తం 739.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త వాటా 34.0 చ॥గ॥లలో శ్రీ ఐశ్వర్య ప్యాలెస్ నందు ఫస్ట్‌ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్. -6. అపార్ట్‌మెంట్‌కి **హద్దులు (భూమి) : స్థలమునకు : తూర్పు :** వేములపల్లి రామారావు గారి ఆస్తి, **దక్షిణం :** పంచాయితీ బజారు, **పడమర :** బజారు, **ఉత్తరం :** నిర్మాణంలో ఉన్న పొట్లూరి రవి కుమార్ గారికి చెందిన ఎస్.ఎస్.ఎస్. టవర్స్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-5, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 18,06,000/- ధరావత్తు : రూ. 1,80,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీత / తనఖాదారు / సహ ఋణగ్రహీత వివరములు : శ్రీమతి బొర్రా లక్ష్మీ మంగతాయారు, భర్త : బొర్రా సుబ్బారావు, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104. **2) శ్రీ బొర్రా సుబ్బారావు,** తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104.
బకాయి మొత్తం : ది. 30-04-2024 నాటికి రూ. 43,14,649.31/- (అక్షరాలా నలభై మూడు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల నలభైతొమ్మిది రూపాయల ముప్పై ఒక్క పైసా మాత్రమే) మరియు ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం ది. 30-04-2024 నుండి తదుపరి వడ్డీమరియు ఇతర ఖర్చులు
ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. : సేల్ డీడ్ నెం. 1506/2016 : శ్రీమతి బొర్రా లక్ష్మీ మంగతాయారు, భర్త: బొర్రా సుబ్బారావు గారి పేరిట కృష్ణా జిల్లా - 534195, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, పోస్టాఫీస్ దగ్గర, దగ్గరి డి.నెం. 5-23, ఆర్.ఎస్.నెం. 149/1సి మరియు 149/2, 149/3, 149/6 వద్దమొత్తం 739.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త వాటా 34.0 చ॥గ॥లలో శ్రీ ఐశ్వర్య ప్యాలెస్ నందు గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జి.ఎఫ్ 2. అపార్ట్‌మెంట్‌కి **హద్దులు (భూమి) : స్థలమునకు హద్దులు : తూర్పు :** వేములపల్లి రామారావు గారి ఆస్తి **దక్షిణం :** పంచాయితీ బజారు, **పడమర :** బజారు, **ఉత్తరం :** నిర్మాణంలో ఉన్న పొట్లూరి రవి కుమార్ గారికి చెందిన ఎస్.ఎస్.ఎస్. టవర్స్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** మెట్లు మరియు శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. జి.ఎఫ్ -3

రిజర్వు ధర : రూ. 17,59,000/- ధరావత్తు : రూ. 1,75,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ శ్రీ పాండే వినోద్ బాబు** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు **మొబైల్ నెం. 9703397666 (M), MailID: ubin0532983@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

చట్టబద్ధమైన ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 02-05-2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎన్నికల ప్రక్రియను సందర్శించేందుకు 23 దేశాల ప్రతినిధులు

ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియను భారత ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. అత్యున్నత ప్రమాణాలతో చేపట్టే ఈ ఎన్నికలను వాటి పారదర్శకతను ప్రత్యేక్షంగా సందర్శించేందుకుగాను అంతర్జాతీయ ఎన్నికల సందర్శకుల కార్యక్రమాన్ని (ఐఇవిపి) చేపట్టింది. దీనిలో భాగంగా 23 దేశాలకు చెందిన 75 మంది ఎన్నికల నిర్వహణా సిబ్బంది మన దేశానికి వస్తున్నట్లు ఇసి తెలిపింది. భూటాన్, మంగోలియా, ఆస్ట్రేలియా, మడగాస్కర్, ఫిజి, కిర్గిజ్ రిపబ్లిక్, రష్యా ,మాల్డోవా, టునీషియా, షీషెల్స్, కంబోడియా, నేపాల్, ఫిలిప్పైన్స్, శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్, కజికిస్తాన్, జార్జియా, చిలీ, ఉజ్బెకిస్తాన్, మాల్దీవులు, పుపువా న్యూగినియా, నమీబియా వంటి దేశాల నుంచి ఎన్నికల సిబ్బంది మన దేశ ఎన్నికలను పరిశీలించనున్నారు. భూటాన్, ఇజ్రాయిల్ దేశాల మీడియా బృందాలు పాల్గొననున్నాయి. మహారాష్ట్ర, గోవా, గుజరాత్, కర్ణాటక, మద్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో వారి బృందాలు పర్యటిస్తాయి. ఈ కార్యక్రమం మే9న ముగుస్తుందని ఇసి వెల్లడించింది.

లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ వేసిన తొలి థర్డ్ జెండర్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలకు తొలిసారి ఓ థర్డ్ జెండర్ వ్యక్తి నామినేషన్ దాఖలు చేశాడు. ఇతని పేరు రాజన్ సింగ్ (26). దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఇతను శుక్రవారం నామినేషన్ వేశాడు. రాజన్ సింగ్‌కు లక్ష రూపాయల నగదు, 200 గ్రాముల బంగారం, సుమారు రూ. 15.10 లక్షల చరాస్తులున్నట్లు తన అఫడవిట్‌లో ప్రకటించాడు. తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని రాజన్ పేర్కొన్నాడు. తాను 2010లో బీహార్ నుంచి వలస వచ్చి ఢిల్లీలోని సంగమ్ విహార్ ప్రాంతంలో నివసిస్తున్నట్లు రాజన్ తెలిపాడు. థర్డ్ జెండర్ వ్యక్తులకు ప్రత్యేక సౌకర్యాలు లేవు. దేశంలో హక్కుల కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలతోపాటు అధికారుల దృష్టిని ఆకర్షించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు రాజన్ చెప్పాడు. విద్యా, ఉద్యోగాల్లో థర్డ్ జెండర్లకు ఒక శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు, జాతీయ ట్రాన్స్ జెండర్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. తాను ఎన్నికల్లో గెలిస్తే థర్డ్ జెండర్లకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరిస్తానని మీడియాతో అన్నాడు. ఈ నియోజకవర్గానికి మే 25న పోలింగ్ జరగనుంది.



(ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యం)

చీలికల పోరుతో 'మహా' ఉత్కంఠ

- మహాయుతి, మహావికాస్ మధ్య పోటీ
- 11 స్థానాలకు 7న పోలింగ్

శివసేన, ఎన్‌సిపిల్లో చీలిక నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. మే 7న జరగబోయే మూడోవిడత ఎన్నికల్లో 11 లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. బారామతి (పవార్‌ల మధ్య పోటీ), రత్నగిరి-సింధుదుర్గ్ (రాణేల మధ్య పోటీ), సోలాపుర్ (షిండేల మధ్య), రాయగడ్ (ఠాకుర్‌ల మధ్య)లలో పోటీ నెలకొనడంతో ఈ స్థానాల్లో గెలుపుపై ఆసక్తి నెలకొంది. అధికార మహాయితి కూటమి (బిజెపి, షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సిపి) రాష్ట్రంలోని మొత్తం స్థానాలను గెలుపొందాలని చూస్తోంది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి కూటమిలో శరద్ పవార్ ఎన్‌సిపి బారామతి, మధా, సతారా నియోజకవర్గాల్లోనూ, ఉద్ధవ్ శివసేన పార్టీ రత్నగిరి-సింధుదుర్గ్, రాయగడ్, ధరశివ్ స్థానాలో కాంగ్రెస్ లాతుర్, షోలాపూర్, కోల్హాపూర్ సంఘిల్‌లోనూ పోటీ చేస్తున్నాయి.

ఎలక్షన్ డెస్క్

రాయగడ్ నియోజకవర్గంలో ఎన్‌సిపి (అజిత్ పవార్) సిట్టింగ్ ఎంపి సునీల్ తాట్కేకి పోటీగా శివసేన (ఉద్ధవ్) అభ్యర్థి అనంత్ గీతే బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో అనంత్ ఓడిపోయారు. ఈసారి గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. సోలాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిల మధ్య పోటీ నెలకొంది. కాంగ్రెస్ నుంచి ప్రణీతి షిండేకి పోటీగా బిజెపి రామ్ సాత్వేతే బరిలో నిలిచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ సిఎం సుశీల్‌కుమార్ షిండే కుమార్తె ప్రణీతి. 2019లో బిజెపి 48 శాతం ఓట్లు తెచ్చుకొని గెలుపొందారు. ఈ సీటు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందని విశ్లేషకులు అంటున్నారు.

శివాజీ వారసులకు టికెట్లు

సతారా, కొల్హాపూర్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్, బిజెపిలు శివాజీ వారసులను బరిలోకి దించాయి. కొల్హాపూర్‌లో కాంగ్రెస్ నుంచి శాహూ (చత్రపతి 13వ వారసుడు) బరిలో దిగారు. షిండే నుంచి సంజయ్ మండ్లిక్ బరిలో నిలిచారు. సతారాలో బిజెపి నుంచి ఉద్యాంరాజే భోస్లే (శివాజీ 12వ వారసుడు) పోటీ చేస్తున్నారు. ఎన్‌సిపి (శరద్ పవార్) నుంచి శశికాంత్ షిండే పోటీ చేస్తున్నారు. కొల్హాపూర్‌లో కాంగ్రెస్‌కు ఎంఐఎం మద్దతు ప్రకటించింది. కొంకణ్‌లో కీలకమైన రత్నగిరి–సింధుదుర్గ్‌లో రెండు సార్లు ఎంపీగా గెలుపొందిన శివసేన (ఉద్ధవ్) అభ్యర్థి వినాయక్ రౌత్‌కు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ముంబాయి–గోవా హైవే, ప్రభుత్వ మెడికల్ కాలేజీ వంటి అభివృద్ధి ప్రాజెక్టుల ఏర్పాటుతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. శివసేన (షిండే) పార్టీకి ఇక్కడ గెలుపు కష్టతరమవ్వనుందని చెబుతున్నారు. నిరుద్యోగం, రైతు ఆదాయం పతనం వంటి స్థానిక సమస్యలు బిజెపికి ఇబ్బందికరండగా తయారయ్యాయి. మోడీ తరుచుగా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పటికీ పార్టీల మధ్య అంతర్గతంగా పొడసూపిన తగాదాలు బిజెపికి ప్రతిబంధకంగా మారింది. ముస్లింలకు ఒబిసి రిజర్వేషన్ కల్పిస్తామనడంతో కాంగ్రెస్‌కు ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది.

శశికాంత్ షిండే

ఉద్యాంరాజే భోస్లే

రామ్ సాత్వేతే

ప్రణీతి

బారామతిపై దేశం దృష్టి

ముంబయి : మహారాష్ట్రలోని బారమతి లోక్‌సభ నియోజవర్గ ఎన్నిక దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 7న పోలింగ్ జరిగే ఈ నియోజవర్గం నుంచి ఎన్‌సిపి వ్యవస్థాపకులు శరద్ పవార్ కుటుంబానికి చెందిన వ్యక్తులే పోటీలో ఉండటమే ఇందుకు కారణం. గత ఏడాది జులైలో ఎన్‌సిపిని చీల్చిన శరద్ పవార్ సోదరుడి కుమారుడు అజిత్ పవార్ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలోకి చేరిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి పదవిని అందుకున్నాడు. ప్రస్తుత ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి మహా వికాస్ అఘాఢి (ఎంవిఎ) కూటమి అభ్యర్థిగా, ఎన్‌సిపి (శరద్ పవార్) నుంచి శరద్ పవార్ కుమార్తె, ప్రస్తుత ఎంపి సుప్రియా సులే పోటీలో ఉన్నారు. మరోవైపు అధికార ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీలో ఉన్నారు. వరసకి వదినా మరదళ్లు అయ్యే వీరద్దరి మధ్య పోటీ దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. బారమతి లోక్‌సభ పరిధిలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పుడు కాగితాలపై చూస్తే ఈ లోక్‌సభ నియోజవర్గంలో అజిత్ పవార్‌దే పై చేయి. ఎందుకంటే ప్రస్తుతం ఇక్కడ ఎన్‌సిపి (శరద్‌పవార్)కు ఒక్క ఎమ్మెల్యే కూడా లేడు. అయితే సుప్రియా సులే మాత్రం తన గెలుపుపై మంచి నమ్మకంతో ఉన్నారు. తన తండ్రి చరిష్మా, ఎంవిఎ కూటమికి ఉన్న ఆదరణ తనని గెలిపిస్తాయని ధీమాగా ఉన్నారు. ప్రస్తుత ఎంపిగా తాను చేసిన మంచి పనులు కూడా తనను విజయం వైపు నడిపిస్తాయని ఆమె చెబుతున్నారు. ఎన్‌సిపిని చీల్చినందుకు అజిత్ పవార్‌పై ప్రజల్లో ఉన్న ఆగ్రహం కూడా తనకు కలిసి వస్తుందని నమ్ముతున్నారు. అయితే మరోవైపు అజిత్ పవార్ కూడా తన భార్య తరుపున తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. సునేత్ర పవార్‌ను గెలిపిస్తే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు రాబడతానని అంటున్నారు. గత ఐదేళ్లలో సుప్రియా ఈ నియోజకవర్గానికి చేసిందీ ఏదీ లేదని విమర్శిస్తున్నారు. ఏదీ ఏమైనా బారామతి ఎన్నికల ఫలితం అజిత్ పవర్ అతని రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్‌సిపిని చీల్చి బయటకు వచ్చిన తరువాత తొలిసారిగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తేనే అతని రాజకీయ మనుగడ ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. దీంతో బిజెపి, ఎన్‌డిఎ కూటమిలో నేతలు బారామతిలో జరుగుతున్నది పవార్ కుటంబం మధ్య లేదా వదినా మరదళ్ల మధ్య పోటీయో కాదని, నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న పోటీ అని అంటున్నారు. అయితే ఈ మాటలను ప్రజలను నమ్మడం లేదు.

సునేత్ర పవార్

సుప్రియా సూలె

ఖగారియాలో సిపిఎం జెండా

- అభ్యర్థి సంజయ్ కుమార్ కుష్వాహా
- బీహార్‌లో ఇండియా బ్లాక్‌లో భాగంగా పోటీ

ప్రజాశక్తి – న్యూఢిల్లీ బ్యూరో

కంటికి కనిపించనంత వరకు విస్తరించి ఉన్న మొక్కజొన్న పొలాలు, మెలికలు తిరిగిన గడ్డితో చేసిన లెక్కలేనన్ని రైతుల గుడిసెలు. బలమైన గాలికి తారురోడ్డులపై దుమ్ము రేపుకుంటూ ట్రాక్టర్లు కదులుతున్నాయి. తూర్పు బీహార్‌లోని ఖగారియా లోక్‌సభ నియోజకవర్గంలో అడుగుపెట్టినప్పుడు, అరవైల నాటి భారతదేశాన్ని చూడొచ్చు. గంగా, బుధి, గండక్, కోషి తదితర ఇతర నదులు ఖగారియా సరిహద్దులో ఉన్నాయి. వర్షాకాలంలో పొంగి ప్రవహించే నదులు నగరాన్ని ఎప్పుడూ ముంచెత్తుతాయని స్థానికులు చెబుతున్నారు. ఒకప్పుడు సిపిఎం కోటగా ఉన్న ఖగరియాలో వరదలు, వ్యవసాయ సమస్యలు, ప్రాంత అభివృద్ధి తమ తొలి ప్రాధాన్యతని సిపిఎం అభ్యర్థి సంజయ్ కుమార్ కుష్వాహా చెప్పారు. ఇండియా ఫోరంలో భాగంగా సిపిఎం అభ్యర్థి సంజయ్ కుమార్ ఈ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.



ప్రచారంలో ముందంజ

సంజయ్ కుమార్‌కు ప్రత్యర్థిగా ఎన్‌డిఎలోని ఎల్‌జెపి (చిరాగ్ పాశ్వాన్) రాజేష్ వర్మ పోటీ చేస్తున్నారు. సిపిఎం అభ్యర్థి సంజయ్ కుమార్ ప్రచారంలో చాలా ముందంజలో ఉన్నారు. ఆయనకు సిపిఎం జిల్లా కార్యదర్శిగానూ నియోజకవర్గంలో మంచి పేరుంది. ముప్పై ఏళ్ల తర్వాత పోటీ చేస్తున్న ఖగారియాలో విజయం సాధించాలన్న లక్ష్యంతో సిపిఎం ఉంది. కాగా ఖగరియా నియోజకవర్గానికి నాన్‌లోకల్ కావడం ఎల్‌జెపి అభ్యర్థి రాజేష్ వర్మకు ప్రతికూలాంశం. మే 7న మూడో దశలో ఖగారియా నియోజకవర్గానికి పోలింగ్ జరగనుంది.

తేజస్వి ప్రచారం

మేడే నాడు, సిమ్రి భక్తియార్‌పూర్ జిల్లాలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జెడీ నాయకుడు తేజస్వి యాదవ్‌తో కలిసి సంజయ్ కుమార్ ర్యాలీ నిర్వహించారు. మోడీ గుడి ఇస్తానంటే, తాము ఉద్యోగాలు ఇస్తామన్న తేజస్వి మాటలు జనాన్ని ఆలోచింపజేశాయి. జనాదరణ పొందిన అంశాలపై మాత్రమే దృష్టి సారించారు తప్ప ప్రసంగంలో జోకులకు తావు లేదు. రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించే పోరాటాన్ని బలోపేతం చేయడానికి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై వేసి సంజయ్ కుమార్‌ను గెలిపించాలన్న పిలుపుతో ర్యాలీ ముగిసింది. ఎల్‌జెపిని వీడి ఆర్జేడీలో చేరిన సిట్టింగ్ ఎంపి మెహబూబ్ అలీ ఖైజర్ పిలుపులో చివరి ఓటు కూడా సంజయ్ కుమార్‌కే పడాలన్నారు. ర్యాలీ అనంతరం అభ్యర్థి సంజయ్ చిన్న చిన్న సమావేశాలకు వెళ్లారు. చీకటి పడిన తర్వాత ఇళ్లు, దుకాణాలకు అభ్యర్థి ఇచ్చిన సందేశాల ప్రతులను అందజేసే పనిలో కార్యకర్తలు నిమగ్నమయ్యారు. సంజయ్ కుమార్ గెలుపు ఖాయమని ప్రజలు చెబుతున్నారు.

కుమారుని నామినేషన్ వేళ బ్రిజ్‌భూషణ్ భారీ హంగామా

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కైసర్‌గంజ్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా శనివారం నామినేషన్ వేసిన సందర్భంగా తన అనుచరులతో హల్‌చల్ చేశారు. నామినేషన్‌కు ముందు నిర్వహించిన సభకు వేలాది మందిని తరలించారు. వారిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్‌లు, బిజెపి స్థానిక నేతలు, అయోధ్యలోని ప్రముఖ అఖాడాలకు చెందిన పెద్దలు ఉన్నారు. అలాగే 500–700 వరకు వాహనాలను మైదానంలో పార్క్ చేసినట్టు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక వేదికపై అంతా కుర్చీల్లో కూర్చోగా.. బ్రిజ్ భూషణ్ మాత్రం ఒక రాజు వలే మధ్యలో ఒక సోఫాలో కూర్చున్నారు. చేతిలో మైక్రోఫోన్ పట్టుకొని అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానానికి వరుసగా మూడు పర్యాయాలుగా బ్రిజ్‌భూషణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లైంగిక వేధింపుల వ్యవహారంలో గతేడాది జనవరిలో సాక్షి మలిక్, బజ్‌రంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ సహా అగ్రశ్రేణి రెజ్లర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ క్రమంలోనే తాజా ఎన్నికల్లో భాజపా హైకమాండ్ ఆయనను పక్కనబెట్టింది. కాగా యూపీలో అతిపెద్ద బాహుబలి నేతల్లో ఒకరిగా బ్రిజ్‌భూషణ్‌కు పేరుంది. భారీ సంఖ్యలో కేసులు ఉన్నప్పటికీ.. ఎంపీగా ఏకంగా ఆరుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. విద్యాసంస్థలు, అఖాడాలు నిర్వహిస్తూ 'పేరు' సంపాదించారు. యూపీలోని గోండా చుట్టుపక్కల అరడజను జిల్లాల్లో ఆయన హవా కొనసాగుతోంది. దీన్ని దష్టిలో ఉంచుకునే లైంగిక వేధింపుల కేసులున్నా కైసర్‌గంజ్ స్థానంలో బిజెపి ఆయన కుమారుడికి అవకాశం కల్పించింది.

కలం బాణాలు

ఇంటింటికీ పింఛన్లపై తొలి సంతకం : జగన్

మళ్ళీ గెలిచే సంగతి
ఓటరు తీర్పుకు వదలి
వద్ధుల భాధే ఇప్పుడు
తీర్చలేర కదిలి!

పైనేమో ఎండబాధ
బ్యాంకుల్లో డబ్బుమోత
బలహీనులు మత్యువాత
వివాదాల సాగదీత

బ్రిజ్‌భూషణ్ తనయుడికి బిజెపి టికెట్

కీచకుడై అమ్మాయిల
వేధించెను డాడీ
కుమారుడికి టికెటిచ్చి
గారవించె మోడీ

యుపి బిజెపిలో
ఠాగూరుల ప్రాపకం
బాక్సింగ్ రాణుల వేదన
విస్మరించి రక్షణం

దళితుడు కాదని రోహిత్ వేముల కేసు క్లోజ్

రోహిత్ వేముల మరణం
భరతమాతకే గాయం
కడకిప్పుడు పోలీసులు
చేశారే మాయం?

వివక్షనే కప్పిపుచ్చి
కులంపైన పంచాయతి
కమలం పెద్దల కాచే
కవరింగే దిగ్భ్రాంతి

- తె.ర

అవినాష్ వర్సెస్ షర్మిల

- టిడిపి కూటమి అభ్యర్థి ప్రచారం
- అధినేతల ప్రచారంతో కేడర్‌లో జోష్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పోలింగ్‌కు సమయం దగ్గరపడే కొద్దీ కడప జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. కడప ఎంపి బరిలో వైసిపి, ఇండియా బ్లాక్ తరపున పోటీచేస్తున్న కాంగ్రెస్, టిడిపి కూటమి తరపు అభ్యర్థి మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. గత వారం రోజులుగా ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. వైసిపికి పార్టీ బలం, పటిష్టమైన కేడర్ తోడ్పాటు, టిడిపికి పార్టీ బలం, యువత మీద ఆశలు, కాంగ్రెస్‌కు మేనిఫెస్టో, సెంటిమెంట్ రాజకీయం ఆధారంగా ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. తాజా ఎన్నికల్లో అనూహ్యంగా వైఎస్.షర్మిల బరిలో నిలవడంతో రాజకీయం ఉత్కంఠను కలిగిస్తోంది.

కడప లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ నియోజకవర్గాలున్నాయి. వైసిపి అభ్యర్థి వైఎస్.అవినాష్‌రెడ్డి తరపున ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే ప్రచారం చేశారు. అవినాష్ సతీమణి, డిప్యూటీ సిఎం ఎస్‌బి అంజాద్‌బాషా సతీమణి విస్తృత ప్రచారం గావిస్తున్నారు. సంక్షేమ పథకాల ఫలాలు ఏ విధంగా ప్రజలకు చేరాయో ఓటర్లకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయనే ధీమాలో వైసిపి అభ్యర్థులు ఉన్నారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని ప్రచారంలో ప్రధానాంశంగా చెపుతున్నారు. జగన్ సతీమణి భారతి పులివెందుల్లో ఇంటింటి ప్రచారం సాగిస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్.షర్మిల, ఆమె భర్త బ్రదర్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నేత తులసీరెడ్డి, ఇండియా బ్లాక్ తరపున సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర నాయకులు ఈశ్వరయ్య తదితరులు ప్రచారం గావిస్తున్నారు. .2017లో ప్రతిపక్ష నాయకుని హోదాలోనూ, ఆ తరువాత ముఖ్యమంత్రి హోదాలోనూ వైఎస్ జగన్...జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలైన జమ్మలమడుగులో మూడేళ్లలోనే ఉక్కు పరిశ్రమ నిర్మాణం, చెన్నూరు సుగర్ పరిశ్రమ, రాజోలి జలాశయం నిర్మాణం, జిఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్-2లో పనుల్ని చేపట్టకపోవడాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. వైఎస్.వివేకా హత్య జిల్లా రాజకీయాన్ని అమాంతం మార్చేసింది. షర్మిల సెంటిమెంట్ రాజకీయంతో వైసిపిపై ముప్పేట దాడి చేస్తున్నారు. ఈమెకు మద్దతుగా వివేకా కుమార్తె సునీత, భర్త రాజశేఖర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం సాగిస్తున్నారు.

టిడిపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికు మద్దతుగా ఇప్పటికే ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటించారు. లోకేష్ ఒకటి, రెండు రోజుల్లో రానున్నారు. భూపేష్‌రెడ్డికి మద్దతుగా చిన్నాన్న మాజీమంత్రి సి.ఆదినారాయణరెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. టిడిపి కడప అభ్యర్థి ఆర్.మాధవి సహా ఇతర కుటుంబసభ్యులు ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా వైసిపి నుండి కొంతమంది చేరారు. దీనికి ధీటుగా మైదుకూరులో జగన్ సిద్ధం సభను ఏర్పాటుచేయించారు. ఈ నేపథ్యంలోనే మైదుకూరు టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ చాపాడు, బ్రహ్మంగారిమఠం మండలాల్లో చేరికల వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.. మైదుకూరు, జమ్మలమడుగు స్థానాలపై వైసిపి ప్రత్యేక దృష్టి సారించింది. షర్మిల పోలింగ్ వరకు జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించనుండడంతో వైసిపిలో గుబులు రేగుతోంది. వైసిపి ఓట్ల చీలిక ద్వారా తమ విజయావకాశాలను ఎక్కడ దెబ్బతీస్తుందనే ఆందోళన వారిలో నెలకొంది.

పోలింగ్ శాతం పెంచేందుకు ఇసి కసరత్తు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువగా ఓటింగ్ శాతం నమోదైన నియోజకవర్గాలపై ఇసి ఫోకస్ పెట్టింది. ఓటర్లు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగిం చుకోవాలనే ఆవశ్యకత గురించి ఓటర్ టర్నౌట్ ప్లాన్‌ను అమలు చేసే పనిలో నిమగ్నమైంది. రాష్ట్ర, అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గ

స్థాయిలో నమోద వుతున్న పోలింగ్ వివరాలు తెలుసు కునేందుకు ఓటర్ టర్నౌట్ యాప్ అందు బాటులో ఉంటు ందని ఇసి స్పష్టం చేసింది. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో పోలింగ్ శాతాన్ని పెం చేందుకు యాక్షన్ ప్లాన్‌ను ఇప్పటికే సిద్ధం చేసింది. ఒక వైపు ఎండ తీవ్రత, మరో వైపు వడగాడ్పుల నేపథ్యంలో పోలింగ్ తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ దశలో ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికల సమాచారాన్ని ప్రజలకు తెలియజేసే పనిలో మ్యాప్‌లను విడుదల చేయనుంది.

అవగాహన పెంచేందుకు వివిధ మార్గాలు

ఐపిఎల్-2024 క్రికెట్ కామెంటరీలో ఓటు ప్రాధాన్యత గురించి వివరించడం, స్టేడియంలో వివిధ రకాలుగా ప్రచారం చేయడం, ఫేస్‌బుక్ ద్వారా సబ్ స్క్రైబర్లకు ఓటింగ్ డే అలర్ట్ మెసేజ్‌లు పంపేలా ఇసి చర్యలు చేపట్టింది. దేశ వ్యాప్తంగా 1.6 లక్షల పోస్టాఫీసులు, వెయ్యి పోస్టాఫీసు ఎటిఎమ్‌లు, 1.63 లక్షల బ్యాంకు బ్రాంచ్‌లు, 2.2 లక్షల ఎటిఎమ్‌ల ద్వారా ప్రచారం చేసి ఓటర్లలో అవగాహన పెంచనున్నారు. దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో ఎస్‌విఇఇపి (స్వీప్) పోస్టర్ల ప్రదర్శన, రైల్వే అనౌన్స్‌మెంట్ ద్వారా ఓటర్లకు అవగాహన సందేశాలు వినిపించడం, 16 వేల పెట్రోల్ బంకుల్లో ప్రచారం నిర్వహించడం, సినిమా థియేటర్లు, ర్యాపిడో వంటి బైక్ యాప్, స్విగ్గీ, జొమోటో వంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు, టెలికమ్ ఆపరేటర్ల సహాయంతో ఓటర్లకు అలెర్టు కార్యక్రమాన్ని ఇసి చేపట్టింది. వీటితోపాటు చునావ్ కా గర్వ్ దేశ్‌గా గర్వ్ థీమ్‌తో, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వంటి సెలబ్రిటీలతో కార్యక్రమాలు, పత్రికల్లో ప్రకటనలు, మీడియాలో ట్రెండింగ్ వీడియోలు, అవుట్‌డోర్ క్యాంపెయిన్లు నిర్వహించడం చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టరు అనూజ్ చందక్ పేర్కొన్నారు.

కాక పుట్టిస్తున్న 'కాకినాడ'

- పిఠాపురంలో పవన్ పోటీతో ఆసక్తికరంగా మారిన పరిణామాలు
- తునిలో మారుతున్న సమీకరణలు
- సిటీలో ప్రలోభాల జోరు

ప్రజాశక్తి కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా రాజకీయాలు తాజా పరిణామాలతో మరింత వేడెక్కాయి. వైసిపి కేడర్లో ఉత్సాహాన్ని నింపే పేరుతో మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పవన్‌ను పిఠాపురంలో ఓడించకపోతే తన పేరు మార్చుకుంటానని సవాల్ విసరడంతో హీట్ మరింత పెరిగింది. ఇటీవల ముద్రగడ సొంత గ్రామం కిర్లంపూడిలో జరిగిన ఎన్నికల సభలో పవన్‌కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసిపి కనుసన్నల్లోనే నాడు కాపు రిజర్వేషన్ ఉద్యమం జరిగిందని విమర్శించారు. తుని రైలు ఘటనపైనా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. వీటిపై ముద్రగడ ఘాటుగా స్పందించారు. కాపు ఉద్యమం, తుని ఘటనలపై పవన్‌కల్యాణ్‌కు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. దీంతో అటు జనసేన ఇటు వైసిపి నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. పిఠాపురంలో ఎలాగైనా పాగా వేయాలనే లక్ష్యంతో పవన్ అడుగులు వేస్తున్నారు. ఆయన విజయం కోసం మెగా ఫ్యామిలీ, టాలీవుడ్ సెలబ్రిటీల సైతం కొద్ది రోజులుగా పిఠాపురంలో ప్రచారం చేస్తున్నారు.

రసవత్తరంగా మారిన తుని పోరు

మంత్రి దాడిశెట్టి రాజా ప్రాతినిథ్యం వహిస్తున్న తునిలో కూటమి, అధికార పార్టీల మధ్య రసవత్తర పోరు చోటుచేసుకుంది. ఇటీవల యనమల రామకృష్ణుడు సోదరుడు యనమల కృష్ణుడు సిఎం ముఖ్యమంత్రి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. దీంతో ఇక్కడ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. తన అన్న కూతురు దివ్యను ఓడించడమే లక్ష్యంగా రాజాకు మరోసారి అవకాశం కల్పించేందుకు తాను క్షేత్రస్థాయిలో పనిచేస్తానని చెబుతున్నారు. కృష్ణుడు రాకతో వైసిపికి బలం చేకూరగా, టిడిపికి గట్టి దెబ్బ తగిలింది. కృష్ణుడు తుని నుంచి రెండు పర్యాయాలు పోటీ చేసి ఓటమి చవిచూశారు. గత రెండు ఎన్నికల్లోనూ రెండో స్థానంలో నిలిచారు. దీంతో ఆయన ఓటు బ్యాంకు కొంత వైసిపి వైపునకు మొగ్గే అవకాశం ఉంది.

కాకినాడ రూరల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మరో మాజీ మంత్రి కురసాల కన్నబాబుకు ఇక్కడ బరిలో ఉన్న జనసేన అభ్యర్థి పంతం నానాజీ గట్టి పోటీ ఇస్తున్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించిన కన్నబాబు ఈసారి గట్టెక్కేందుకు ఎదురీదుతున్నారు. కీలక నియోజకవర్గంగా ఉన్న కాకినాడ సిటీలో మరోసారి పాగా వేయాలని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి కొండబాబు బలంగానే ఢీ కొట్టేలా సమీకరణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రశేఖర్ రెడ్డి ఓటర్లను పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం ఎక్కువగా ఉంది. జగ్గంపేటలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు అసమ్మతి పోరు తప్పలేదు. జనసేన నేత సూర్యచంద్ర ఇక్కడ రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉండటంతో విజయం కోసం కూటమి కష్టపడాల్సిన అవసరం ఏర్పడింది. వైసిపి నుంచి ఇక్కడ తోట నరసింహం పోటీలో ఉన్నారు. పెద్దాపురంలో మూడోసారి చినరాజప్ప విజయం సాధించాలనే తపనతో పనిచేస్తున్నారు. అయితే అతనికి సొంత పార్టీలోనే అసమ్మతి నెలకొంది. ఇటు వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబుపై ఉన్న వ్యతిరేకత ఏ పరిస్థితులకు దారితీస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. ప్రత్తిపాడులో టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభకు సానుభూతి ఉండడంతో సానుకూల పవనాలు వీస్తున్నాయి.

పార్లమెంటు దక్కేదెవరికి?

ఇండియా కూటమి నుంచి మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఎంఎం పల్లంరాజు ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అన్నిచోట్లా ఆయనకు పరిచయాలు ఎక్కువ. బంధుగణం, స్నేహితులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు తనకున్న బలాలుగా పల్లంరాజు భావిస్తున్నారు. విభజన తర్వాత ఎపికి బిజెపి చేసిన అన్యాయాన్ని, కూటమి పేరుతో ఆ పార్టీ మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను, బిజెపితో అంటకాగుతున్న వైసిపి, టిడిపి వైఖరులను ఆయన ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ రాష్ట్రానికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ మాత్రమే ఉందని పల్లంరాజు చెబుతున్నారు. అందుకే కాంగ్రెస్‌ను బలపరచాలని కోరుతున్నారు. వైసిపి నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ కాకినాడ ఎంపి అభ్యర్థిగా మరోసారి పోటీలో ఉన్నారు. ఆయన గతంలో మూడుసార్లు మూడు పార్టీల నుంచి పోటీ చేసి ఓటమిని చవిచూశారు. వైసిపి నుంచి మరోసారి బరిలో ఉన్నారు. జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్ మొదటిసారి పోటీలో ఉన్నారు. టీ టైమ్ అధినేతగా ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించిన తాను ఎంపిగా గెలిస్తే వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మరింత కృషి చేస్తానని చెప్పుకొస్తున్నారు. పైగా కూటమిలో కొంతమంది అభ్యర్థులు ఉదయ్‌కు సహకరించే పరిస్థితి కనిపించట్లేదు. దాంతో పవన్‌కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

చలమలశెట్టి సునీల్



ఉదయ్ శ్రీనివాస్

పల్లంరాజు

ఇంటి వద్ద నుంచే ఓటింగు

- విస్తృత ప్రచారం చేయని ఇసి
- ఓటర్లకు తెలియని దరఖాస్తు విధానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఇసి వీలు కల్పించింది. తొలిసారిగా 2024 సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ అవకాశాన్ని ఓటర్లకు కల్పించింది. హోమ్ ఓటింగ్ విధానంపై ఓటర్లు ఆశించిన స్థాయిలో ఇసి విస్తృత ప్రచారం కల్పించలేకపోయింది. ఫలితంగా ఓటింగు నామమాత్రంగా నమోదవుతోంది. రాష్ట్రంలో 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వికలాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి వద్ద ఓటింగు విధానానికి 7,28,484 మంది అర్హులున్నారు. వీరిలో 85 ఏళు దాటిన వృద్ధులు 2,11,257 మంది ఉండగా, కేవలం 14,577 మంది ఇంటి నుంచి ఓటు వేసే విధానాన్ని ఎన్నుకున్నారు. వీరుకాక అంగవైకల్యం ఉన్న ఓటర్లు 5,17,227 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఇందులో కేవలం 28,591 మంది ఈ విధానాన్ని ఎంపిక చేసుకున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి.

హోమ్ ఓటింగు దరఖాస్తు ప్రక్రియ ఇలా..

ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియ అంతా బూత్ లెవల్ ఆఫీసరు (బిఎల్‌ఒ) నేతృత్వంలోని సిబ్బంది నిర్వహిస్తారు. 85 ఏళ్లు దాటిన వారు, 40 శాతం వికలాంగత్వం ఉన్నట్లు సదరమ్ సర్టిఫికెట్ ఉన్న ఓటర్లు ఈ ప్రక్రియ ద్వారా ఇంటి వద్ద నుంచే ఓటింగులో పాల్గోవొచ్చు. తాము పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలా? లేక ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకోవాలా అనేది ఆ ఓటరుదే నిర్ణయం. హోమ్ ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారులకు ఇసి మార్గనిర్దేశనం చేసింది. వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడేవారు ఆయా బూత్‌లెవల్ ఆఫీసరు పరిధిలో ఎంతమంది ఉన్నారనేది తొలుత బిఎల్‌ఒ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గుర్తిస్తారు. అనంతరం ఆ ఓటరు ఉన్న ఇంటిని బిఎల్‌ఒ, సిబ్బందితో కలిసి సందర్శించి ఫారం-12-డి (హోమ్ ఓటింగ్‌కు అంగీరిస్తున్నట్లు)పై ఓటరుతో సంతకం చేయిస్తారు. అనంతరం రెండో విడతలో ఆయా ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బిఎల్‌ఒ బ్యాలెట్‌తోపాటు బ్యాలెట్ బాక్స్ ఆయా ఓటర్ల ఇంటికి తీసుకెళ్తారు. ఓటు హక్కు ప్రక్రియ అంతా ఎన్నికల సంఘం వీడియోగ్రఫీ చేస్తుంది. ఓటుహక్కు వినియోగించుకున్న అనంతరం బ్యాలెట్ బాక్సులను బిఎల్‌ఒల పరిధిలోని రిటర్నింగ్ ఆఫీసరు కార్యాలయానికి తరలిస్తారు.

సామాన్యులకు అర్థం కాని హోమ్ ఓటింగ్ ప్రక్రియ

ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే విధానం గురించి ఎన్నికల కమిషన్ విస్తృత ప్రచారం కల్పించలేదు. బిఎల్‌ఒలు కూడా ఈ ప్రక్రియను అంత సీరియస్‌గా తీసుకోలేదు. అత్యధిక శాతం ఓటర్లకు ఈ సౌకర్యం ఉన్న సంగతే తెలియదు. ఫలితంగా ఎక్కువ మంది ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోలేకపోయారనే ప్రచారం జరుగుతోంది. హోమ్ ఓటింగ్ ప్రక్రియను ఈ నెల 2 నుంచి ఎన్నికల కమిషన్ ప్రారంభించింది. ఈ నెల 8 వరకు కొనసాగనుంది.

ఓటర్లపై ఒత్తిళ్లు..!

ఇంటి వద్ద నుంచి ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లపై రాజకీయ పార్టీల నేతల ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో అనేక మంది వృద్ధులు, వికలాంగులు ఈ విధానంలో ఓటు వేసేందుకు ముందుకు రావడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికార బృందాలు కూడా ఈ కార్యక్రమాన్ని అంత సీరియస్‌గా తీసుకోలేదని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ హోమ్ ఓటింగ్ విధానం గురించి సామాన్యుల్లో అవగాహన కల్పించడంలో ఇసి కేవలం ప్రెస్‌మీట్లలో చెప్పడం మినహా గ్రామాల్లో పెద్దయెత్తున ప్రచారం నిర్వహించకుండా, మొక్కుబడి తంతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందనే విమర్శలు వస్తున్నాయి.

తిరుపతి జిల్లాలో వారసుల హవా

- వైసిపి, టిడిపి ముమ్మర ప్రచారం
- తగ్గేదేలే అంటున్న ఇండియా బ్లాక్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తాజా ఎన్నికలు తిరుపతి జిల్లాలో హోరెత్తిస్తున్నాయి. జిల్లాలో తిరుపతి లోక్‌సభ స్థానంతో పాటు సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి అసెంబ్లీ స్థానాలున్నాయి. పోలింగ్‌కు ఇక వారం రోజులే ఉండడంతో ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. సంక్షేమానికే మళ్లీ అధికారం ఇస్తారని వైసిపి శ్రేణులు భావిస్తుండగా, సంక్షేమంలో పక్షపాతం, అభివృద్ధి లేమి, ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలు తమకు విజయావకాశాలుగా కలిసి వస్తాయని టిడిపి-జనసేన-బిజెపి కూటమి శ్రేణులు చెపుతున్నారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వంతో పాటు వైసిపి, టిడిపి ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ఎలా దెబ్బకొట్టాయో ఇండియా బ్లాక్ అభ్యర్థులు ఓటర్లకు వివరిస్తున్నారు.

తిరుపతి ఎంపి స్థానానికి సిట్టింగ్ వైసిపి ఎంపి మద్దిల గురుమూర్తి బరిలో ఉన్నారు. తాను మూడేళ్ల కాలంలో చేసిన అభివృద్ధే గెలిపిస్తుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేస్తున్నారు. గూడూరు వైసిపి ఎంఎల్‌ఎ వరప్రసాద్‌కు టిక్కెట్ రాకపోవడంతో బిజెపిలో చేరి ఆ పార్టీ తరపున తిరుపతి ఎంపిగా బరిలో దిగారు. ఇండియా బ్లాక్ తరపున కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ పోటీలో ఉన్నారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజలను అంటిపెట్టుకోవడం వల్ల తనకే గెలుపు అవకాశాలు ఉన్నాయని మోహన్ చెపుతున్నారు.

తిరుపతిలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా రంగంలోకి దిగారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందని ఆయన చెపుతున్నారు. చిత్తూరు వైసిపి ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులుకు ఆ పార్టీలో టిక్కెట్ రాకపోవడంతో జనసేన తరపున పోటీ చేస్తున్నారు. తొలుత కూటమిలో లుకలుకలు బహిరంగంగా కనిపించినా..ఆ తరువాత మూడు పార్టీల నేతలూ ప్రస్తుతం ప్రచారంలో భాగస్వాములవుతున్నారు కాంగ్రెస్ వేదిక నుంచి సిపిఐ అభ్యర్థి పి.మురళి పోటీ చేస్తున్నారు. చంద్రగిరిలో వైసిపి నుంచి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పోటీచేస్తున్నారు. తన తండ్రి భాస్కర్‌రెడ్డి గత పదేళ్లుగా చేసిన విస్తృతమైన ఆర్థిక, సామాజిక సేవలే తనను గెలిపిస్తాయన్న నమ్మకంతో ఉన్నారు. టిడిపి అభ్యర్థి పులివర్తి నాని కూటమిదే గెలుపన్న ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి రెండోసారి డాక్టర్ వాసు పోటీ చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌రెడ్డి టిడిపి నుంచి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా బరిలో ఉన్నారు. బియ్యపు అనుచరులు చేసిన భూకబ్జాలు, అక్రమాలే తమను గెలిపిస్తాయని సుధీర్‌రెడ్డి చెపుతున్నారు. శ్రీకాళహస్తిలో తాను చేసిన అభివృద్ధే తనను మరోసారి గెలిపిస్తుందని నమ్మకంతో బియ్యపు ఉన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీలో ఉన్న పోతుగుంట రాజేష్‌నాయుడు టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి వలస రావడంతో టిడిపి ఓట్లు చీలే అవకాశం ఉంది.

సత్యవేడులో ఎంఎల్‌ఎ ఆదిమూలంకు వైసిపి టిక్కెట్ రాకపోవడంతో సైకిల్ ఎక్కారు. మంత్రి పెద్దిరెడ్డి తనపై కక్షగట్టి వైసిపిలో టిక్కెట్ రాకుండా చేశారని ప్రచారం చేసి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. వైసిపి తరపున పోటీలో ఉన్న నూకతోటి రాజేష్ 'నాన్‌లోకల్' అనే చర్చ ఉంది. టిడిపి టిక్కెట్లు రాకపోవడంతో జెడి రాజశేఖర్, రమేష్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉండడంతో టిడిపి ఓట్లు చీలే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి బాలగురు బాబు పోటీలో ఉన్నారు. సూళ్లూరుపేటలో నెలవల విజయశ్రీ టిడిపి నుంచి, సిట్టింగ్ ఎంఎల్‌ఎ కిలివేటి సంజీవయ్య వైసిపి నుంచి విస్తృత ప్రచారం గావిస్తున్నారు. సంజీవయ్య కబ్జాలు, అవినీతి అక్రమాలే తమను గెలిపిస్తాయని టిడిపి ధీమా. వైసిపికి బలమైన మండలాలు సూళ్లూరుపేట, నాయుడుపేట, పెళ్లకూరుల్లో 'పెద్దలు' ఆశీస్సులు తనకే ఎక్కువగా ఉన్నాయని సంజీవయ్య చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి సూళ్లూరుపేటకు చెందిన శివ పోటీలో ఉన్నారు. వెంకటగిరిలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, టిడిపి తరపున మాజీ ఎంఎల్‌ఎ కురుగొండ్ల రామకృష్ణ హోరాహోరీగా తలపడుతున్నారు. పంటా శ్రీనివాసులు కాంగ్రెస్ నుంచి పోటీలో ఉన్నారు. వైసిపి ఓట్లే చీల్చే అవకాశం కనిపిస్తోంది. గూడూరులో టిడిపి నుంచి పాశం సునీల్‌కుమార్, వైసిపి నుంచి మేరిగ మురళీ మధ్య పోటాపోటీ ప్రచారం జరుగుతోంది. వైసిపి నుండి తమ పార్టీలో చేరికలతో తమ గెలుపు సునాయాశమని సునీల్‌కుమార్ చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి డాక్టర్ రామకృష్ణ పోటీలో ఉన్నారు. కోట పరిసర ప్రాంతాల్లో వైసిపికి పడే ఓట్లలో కొన్ని డాక్టర్ రామకృష్ణకు పడే అవకాశం ఉంది.

మద్దిల గురుమూర్తి


డాక్టర్ చింతామోహన్


వరప్రసాద్

FormatC-2

(For Political Party to Publishing in Website News Papers, TV)

Declaration about criminal antecedents of candidates setup by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

Name of Election : **ANDHRA PRADESH LEGISLETIVE ASSEMBLY AND HOUSE OF PARLIEMENT - 2024**

Name of State/ UT : **ANDHRA PRADESH**

1.	2	3	4		5		
Sl. No.	Name of constituency	Name of candidate	(A) Pending criminal cases		(B) Details about cases of conviction for criminal offences		
			Name of Court, case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court &date (s) of order (s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed.
1.	PANYAM ASSEMBLY CONSTITUENCY	D.GOSE DESAI	Crime No.51/ 2013 of Kurnool I Town PS, Assistant Senior Civil Judge Court, Adoni, Kurnool Dist.	SC. No.137/ 2016Dt. 25-11-2023	Case on Court Trail	U/Sec.353, 354, 506,509 r/w 34 IPCKurnool I Town PS, Allegation me assault to deter duty of public servant, outraging modesty of women, criminal intimidation etc.,	
			Crime No.172/ 2019 ofKurnool II Town PS,VI Addl. Dist. SessionsJudge Cum SC ST Court,Kurnool	SC/ST/ SCNo.163/ 2020	Case on Court Summon	U/Sec.447, 506 r/w 34 IPC & Sec. 3(i)(r), 3 (1) (s) SC ST (POA) ActAllegation against mecriminal trespass, crl.intimidation, abuse in the name of caste in public etc.,	
			Crime No.393/ 2020 ofKurnool II Town PS, Judicial First Classmagistrate CumProhibition & Excise Court, Kurnool	C.C.No.1576/ 2021Dt. 27-7-2021	Case on Court summons	U/Sec.341, 188, r/w 34 IPC Allegation against mewrongful restraint, disobedience to public order etc.,	
			Crime No.414/ 17 of Kurnool III Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool	CC 238/ 2018 27-11-2018	Case on Court summons	U/Sec.143, 188, 341,353, 435 r/w 149 IPC Allegation against me unlawful assembly,disobedience to public order, outrage of modesty of women, mischief by fire etc.,	
2.	GAJUVAKA ASSEMBLY CONSTITUENCY	MARADANA JAGGU NAIDU	VIII AMM COURT GAJUWAKA FIR No. Cr.No.285/2014 of Gajuwaka Police Station, and case no. 74/2017of VIII AMM Court Gajuwaka	U/S353, 188, RW 34 IPC Protest Dharna	Not Applicable	Not Applicable	
			II ACMM VSPFIR No. Cr. No.19/ 2018of Maharanipeta Police Station, VSP and CC 2542/2020 II ACMM vsp,	U/S143, 188/341, 336 RW 34 IPCProtest Dharna	Not Applicable	Not Applicable	
			Pending InvestigationFIR No.Cr. No.118/ 2023of MVP Police Station, VSP	U/S142, 341,353 IPC Protest Dharna	Not Applicable	Not Applicable	
3.	VIJAYAWADA CENTRAL ASSEMBLY CONSTITUENCY	CHIGURUPATI BABU RAO	III Additional Chief Metropolitan Magistrate's Court,Vijayawada, Crime No.14/ 2024, Investigation Pending.	Sections 120B,143, 153, 290, 506 r/w 149 IPC . Section 7(1) of Criminal Law Amendment Act.Section 32 of Police Act. Participated in Anganwadi Agitation	NA	NA	
			Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada. C.C.No.85/2024, Summons.	Sections 143,188, 341, 290 r/w149 of IPC.Section 30 of Police Act Staged Dharna	NA	NA	
			III Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada. C.C.No.5458/ 2023,Summons.	Sections 341,143, 188, 290 r/w 149 of IPC. Section 32 of Police Act.	NA	NA	
			I Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada.Crime No.234/2023Investigation	Section 151 of Cr PC Preventive Arrest	NA	NA	
			II Metropolitan Magistrate'sCourt, Vijayawada.Crime No.224/2023 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada. C.C.No.5714/ 2023Summons	Sections 143,149, 188, 290 & 341 of IPC. Section 30 of Police Act.	NA	NA	
			Principal Junior Civil Judgecum Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.90/2024 Summons	Sections 341,188, 290, 143 r/w149 of IPC.Section 32 of AP Police Act. Staged Dharna	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.26/2023 Summons	Sections 143, 341, 283, 290,188 r/w 149, 84r/w 511 of IPC.Section 7(1) ofCriminal LawAmendment Act.Staged Dharna,caused publicnuisance andattempted tocommitextortion	NA	NA	
			Principal Junior Civil Judgecum Metropolitan Magistrate's Court,Vijayawada. Crime No.323/ 2022 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.90/2024 Summons	Sections 143,149, 290 & 341of IPC.Staged Dharna demanding totake stringentaction againstthe accused who committed rapeagainst mentallydisabled girl.	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada. Crime No.577/ 2021 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			Chief Metropolitan Magistrate's Court,Vijayawada. Crime No.487/ 2021 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.885/ 2022 Summons	Sections 188,269, 143 r/w 34of IPC.Section 32 ofPolice Act.Staged Dharnademanding tosolve Municipal Workersproblems.	NA	NA	
			Additional Junior Civil Judge's Court, Mangalagiri. C.C.No.497/ 2021Summons	341, 143, 109 r/w149 of IPC.Staged Dharnademanding topay salary arrears to Panchayat SanitationWorkers ofAmaravathi.	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No. 298/2020 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada. C.C.No.5050/ 2019 Summons	Sections 341,506, 186 r/w 34of IPC.Staged Dharnademanding topay salaryarrears to theVMC Workers.	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court, Vijayawada Crime No.63/ 2018 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.646/ 2017Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	

తరువాయి 9లో

(8వ పేజీ తరువాయి)

			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.370/ 2027 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			Metropolitan Magistrate'sCourt, Vijayawada Crime No.536/ 2016 Investigation	Section 151 ofCr PC Preventive Arrest Section	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.108/ 2016 Investigation	151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.978/ 2014 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.978/ 2014 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.935/ 2013 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			I Additional ChiefMetropolitan Magistrate'sCourt, VijayawadaCrime No.331/2013 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.127/ 2013 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.768/ 2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.599/ 2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.372/ 2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.274/ 2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.875/ 2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.847/ 2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.100/ 2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.36/2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court, VijayawadaCrime No.632/2010 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan agistrate's Court,Vijayawada Crime No. 41/2010 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No. 489/2008 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No. 182/2002 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
4.	**NELLORE CITY ASSEMBLY CONSTITUENCY**	**MULAM RAMESH**	II AJMFC, Nellore Case No 287/21 of Chinna Bazaar PS	U/ Sec 127, 342, 352, 323 r/w 34 IPSChinna Bazaar PSCC No – 3553/23	II AJMFC, Nellore Case on Court Summons	NA	
			II AJMFC, Nellore Case No 150/22 of Chinna Bazaar PS	U/ Sec. 341,269, 270, 188, 171-H r/w 149 IPC Chinna Bazaar PS.CC No – 1365/24	Case on Court Summons II AJMFC, Nellore	NA	
			II AJMFC, Nellore Case no - 148/16 of Nawabpet PS	U/Sec 341, 143, r/w 149 IPC Nawab Pet PSCC No – 2366/2016	Acquitted Dt – 7-12-2019 II AJMFC, Nellore	NA	
			H'ble Special Mobile Court Case No 96/19 of Santhapeta PS	U/Sec 353, 341 r/w 34 IPCCC No 6771/2021 Santhapeta PS	Examination 7-5-24 H'ble Special Mobial Court	NA	
			H'ble Special Mobile Court Case No 341/ 21 of Santhapeta PS	U/Sec 341,269,270 r/w 34 IPCCc No 1170/2022 Santhapeta PS	Examination 13-5-24H'ble Special Mobile Court	NA	
			5th AJMFC, Nellore Case No 133/17 of Dargamitta PS	U/Sec 143,187,341,353 r/w 149 IPC. Dargamitta PSCC No. 469/2018	Case Was Acquitted Dt;14-5-20195th AJMFC Nellore	NA	
			5th AJMFC, Nellore Case no 274/21 of Dargamitta PS	U/Sec 143, 341, 269, 270, 271, 290 r/w 149 IPC Dargamitta PSCC No 3267/2023	Case on Court Summons 5th AJMFC Nellore	NA	
			AJMFC, Nellore Case No 59/16 of Balajinagar PS	U/Sec 143, 285, 341, 153-b r/w 149 IPC Balajinagar PSCC No 402/2016	Acquitted dt 20-5-2018 AJMFC, Nellore	NA	
			Preventive Arrest.Case No 109/16 of TP Guduru PS	U/Sec – 151 CRPC TP Guduru PSPreventive Arrest.	Preventive Arrest	NA	
5.	**ARAKU PARLIEMENT CONSTITUENCY**	**PACHI PENTA APPALA NARSA**	JFCM Court Paderu FIR No. Cr. No.03/2022of Pederu Police Station, and case no. 168/ 2022 of JFCM Court Pederu	U/s. 186,269, 270,283,34, 341,353 IPC, 3-EDA,51(b)-DMA-2005 Participate In Dharna & Rally	Not Applicable	Not Applicable	
			JFCM Court PaderuFIR No. Cr.No.186/2021 of Pederu Police Station	U/s.143, 145,149, 186,341, 353 IPC, 3-EDA,51(4)-DMA-2005Participate in Dharna & Rally	Not Applicable	Not Applicable	
			JFCM Court PaderuFIR No.Cr. No.162/2021of Pederu Police Station	U/s.188, 34. 341, 447 IPC 3 EDA,51(b)-DMA-2005Participate in Dharna & Rally	Not Applicable	Not Applicable	

(B) Details about Cases of convocation for criminal Offences : NIL

* In the Case of Election to Council of states or election to legislative council by MLAs, Mention the election concerned in place of name of constituency.

(V. Srinivasa Rao)
State Secretary
CPI(M) Andhra Pradesh Committee

యుపిలో మరో ఘోరం

- బహిర్భూమికి వెళ్లిన దళిత బాలిక సజీవ దహనం

లక్నో : ఉత్తర ప్రదేశ్‌లో మరో ఘోర సంఘటన జరిగింది. మల విసర్జన కోసం పొలాల వద్దకు వెళ్లిన దళిత బాలికకు నిప్పుపెట్టారు. దీంతో ఆ బాలిక సజీవ దహనమైంది. ఉత్తరప్రదేశ్‌లోని బలరామ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హరయా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన 13 ఏళ్ల దళిత బాలిక శుక్రవారం సాయంత్రం మల విసర్జన కోసం సమీపంలోని పొలాల వద్దకు వెళ్లింది. గంట వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బాలిక కోసం వెతకగా, పొలాల్లో ఆమె సజీవ దహనం కావడాన్ని చూసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలిన బాలిక మతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

మళ్లీ బిజెపిలోకి అరవిందర్ లవ్లీ

న్యూఢిల్లీ : ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అరవిందర్ లవ్లీ మళ్లీ బిజెపిలో చేరారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, బిజెపి ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో ఆయన మరోసారి కమలం పార్టీలో చేరారు. ఆయనతోపాటు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు రాజ్ కుమార్ చౌహాన్, నసీబ్ సింగ్, నీరజ్ బసోయా, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అమిత్ మల్లిక్ కూడా బిజెపిలో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో కాంగ్రెస్ పార్టీ పొత్తును వ్యతిరేకిస్తూ ఆ పార్టీకి లవ్లీ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

25 కిలోల బంగారంతో దొరికిన ఆఫ్ఘన్ దౌత్యవేత్త

న్యూఢిల్లీ : ఆఫ్ఘనిస్థాన్ దౌత్యవేత్త బంగారం స్మగ్లింగ్ చేస్తూ కస్టమ్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. భారత్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ కాన్సుల్ జనరల్ జకియా వార్దక్ రూ.18.6 కోట్ల విలువైన 25 కేజీల బంగారాన్ని అక్రమంగా విదేశాల నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. ఏప్రిల్ 25వ తేదీ సాయంత్రం 5:45 గంటల సమయంలో ఎమిరేట్స్ ఫ్లైట్‌లో కుమారుడితో కలిసి దుబాయ్ నుంచి ఆమె భారత్ వచ్చారు. ముందస్తు సమాచారంతో ఎయిర్‌పోర్ట్ ఎగ్జిట్ వద్ద డిఆర్ఐ అధికారులు ఆమెను అడ్డుకుని, బంగారం ఇతర వస్తువులేవైనా తీసుకెళ్తున్నారా అని ప్రశ్నించారు. ఆమె అలాంటివేమీ లేవని సమాధానం చెప్పారు. అధికారులు వార్దక్‌ను ఓ గదిలోకి తీసుకెళ్లి మహిళా అధికారులతో తనిఖీలు చేయించగా, ఆమె ధరించిన జాకెట్, లెగ్గిన్, మోకాలి క్యాప్‌లో 25 బంగారు కడ్డీలు బయటపడ్డాయి. బంగారానికి సంబంధించి సరైన పత్రాలు చూపించలేకపోవడంతో, ఆ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ చట్టం, 1962 కింద బంగారం స్మగ్లింగ్ కేసు నమోదు చేశారు. వార్దాక్‌కు దౌత్యపరమైన రక్షణ ఉండటంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేయకుండా వదిలేశారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి

ఉత్తరాఖండ్ : ఐదుగురు విద్యార్థులు ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన ఉత్తరాఖండ్ లోని.. పానీవాలా బ్యాండ్ సమీపంలో చోటు చేసుకుంది. డెహ్రాడూన్ ఐఎమ్ఎస్ కాలేజీకి చెందిన నలుగురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు పర్యాటక ప్రాంతాల సందర్శనకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వస్తున్న క్రమంలో పానీ వాలా బ్యాండ్ సమీపంలో లోతైన గుంటలో కారు పడిపోయింది. కారులో ఉన్న ఆరుగురిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నాన్సీ అనే యువతికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను అమన్‌సింగ్ రాణా (22), దింగ్యాంస్ ప్రతాప్ బాటి (23), తనూజా రావత్ (22), అశుతోష్ తివారి (24), హృదయాంశ్ చంద్ర (24) గా గుర్తించారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయాలపాలైన యువతిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యువతి పరిస్థితి విషమంగా ఉందని.. ఎస్పి సిటీ ప్రమోద్ కుమార్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో

క్షీణించిన నిజ వేతనాలు !

- తగ్గిన డిమాండ్, కొనుగోలు శక్తి

న్యూఢిల్లీ : గ్రామీణ ప్రాంతాల్లో నిజ వేతనాలు బాగా తగ్గాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా క్షీణించింది. ఈ ఏడాది ఫిబ్రవరికి ముందున్న 27మాసాలకు గానూ 25మాసాల్లో వాస్తవిక వేతనాలు బాగా కుంచించుకుపోయాయి. ఫిబ్రవరి మాసంలో ఏకంగా 3.1శాతం మేర తగ్గాయి. అంతకుముందు, అత్యధికంగా వేతనాలు తగ్గిన సమయం అంటే 2022 సెప్టెంబరు. అప్పుడు 2.9శాతం మేర కుదించబడ్డాయి.

గ్రామీణ ద్రవ్యోల్బణం పెరుగుతుండడంతో ప్రత్యేకంగా ఈ ఏడాది ఫిబ్రవరికి ముందు నాలుగు మాసాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా వుంది. 2023 నవంబరు నుండి 2024 ఫిబ్రవరి మధ్య కాలంలో గ్రామీణ ప్రాంత కార్మికులు 7.1 నుండి 7.5శాతం మధ్య ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొన్నారు.

గత కొంత కాలం నుండి గ్రామీణ ప్రాంత వినిమయం బలహీనపడడం స్పష్టంగా కనబడుతోంది. ఉదాహరణకు చూసినట్లైతే, 2022తో పోలిస్తే 2023లో ట్రాక్టర్ల టోకు విక్రయాలు పూర్తిగా పడిపోయాయి. ఇటీవలి మాసాల్లో అంటే జనవరి-మార్చి త్రైమాసికంలో ఈ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. 2023లో ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఏకంగా 23శాతం మేర క్షీణించాయి.

2024 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో గ్రామీణ వినిమయం అంతకుముందు సంవత్సరంలో ఇదే కాలంతో పోలిస్తే కేవలం 0.5శాతం పెరిగింది. గత 8 త్రైమాసికాల్లోనే అత్యంత తక్కువగా నమోదైనది ఇదే అని మోతీలాల్ ఓస్వాల్ జరిపిన విశ్లేషణలో వెల్లడైంది. అకాల వర్షాలు ఖరీఫ్ దిగుబడిని తీవ్రంగా దెబ్బతీయడంతో 2023లో కొంత సమయంలో గ్రామీణ రికవరీ బాగా మందగించిందని అనేక సంఘటిత వినిమయ కంపెనీలు పేర్కొన్నాయంటూ నొమురా విశ్లేషకులు తెలిపారు. మార్చి త్రైమాసికం తర్వాత పలు కంపెనీల ఆదాయ ప్రకటనలను చూస్తే గ్రామీణ వినిమయం పుంజుకోవడానికి కొంత సమయం పట్టవచ్చని తెలుస్తోంది. మార్చి త్రైమాసికంలో హిందూస్తాన్ యూనీ లీవర్ (హెచ్‌యుఎల్) కేవలం ఒక్క శాతాన్ని మాత్రమే వృద్ధిని నమోదు చేసింది. గ్రామీణ ప్రాంత డిమాండ్ బలహీనంగా వుండడం ఇందుకు కొంత కారణంగా వుంది. వ్యవసాయ ఆదాయాలు, కార్మిక ఆదాయాలు, స్వదేశానికి వచ్చే ఆదాయాలపై గ్రామీణ ప్రాంతాలు పుంజుకోవడం లేదా కోలుకోవడం ఆధారపడి వుంటుందని హెచ్‌యుఎల్ మేనేజ్‌మెంట్ వ్యాఖ్యానించింది. ఇక మార్చి త్రైమాసికంలో స్వల్పంగా మెరుగుదల వుందని డాబర్ కంపెనీ యాజమాన్యం తెలిపింది.

వ్యవసాయ రంగానికి జోడించబడిన స్థూల విలువ (జివిఎ) అంతకుముందు ఏడాది 5.2శాతం గా వున్నా 2023-2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 0.8శాతం మేర కుంచించుకుపోయింది. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పేలవమైన పనితీరు కనబరిచింది. అంటే కేవలం 1.6 వృద్ధిని నమోదు చేసింది.



దీన్ని బట్టి చూస్తే, 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ రంగం ఒక శాతం కన్నా వృద్ధి నమోదు చేయలేదని తెలుస్తోంది.

పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం అభ్యర్థుల నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - కొల్‌కతా

పశ్చిమ బెంగాల్‌లోని పలు నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులు భారీ ప్రదర్శనగా వెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు. బంకురా, బిష్ణుపూర్, తమ్లుక్ లోక్‌సభ నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులకు మద్దతుగా వేలాదిమంది ప్రదర్శనలో పాల్గొన్నారు. బంకురా నియోజకవర్గానికి నిలన్ దాస్‌గుప్తా, బిష్ణుపూర్ నియోజకవర్గానికి శీతల్ చంద్ర కైబర్తా కలిసి తమ నామినేషన్లను దాఖలు చేశారు. తమ్లుక్ నియోజకవర్గానికి సిపిఎం అభ్యర్థి సయన్ బెనర్జీ, కాంతి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఊర్వశి భట్టాచార్య కలిసి తమ నామినేషన్లను ఎన్నికల అధికారులకు అందజేశారు.

రోహిత్ వేముల కేసు రీ ఓపెన్

- సమగ్ర దర్యాప్తు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- కోర్టు అనుమతి కోసం త్వరలో పిటిషన్ దాఖలు చేస్తాం : డిజిపి రవిగుప్త వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పిహెచ్‌డి స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య కేసును రీ ఓపెన్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. కోర్టు అనుమతి వచ్చిన తర్వాత అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిజిపి రవిగుప్తను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.యూనివర్సిటీ విసి తనపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలతో మనస్తాపం చెందిన రోహిత్ వేముల 2016 జనవరి 17న వర్సిటీ హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీనికి సంబంధించి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో (క్రైం నెంబర్ 20/2016) కేసు నమోదయింది. రోహిత్ వేముల ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హెచ్‌సియు వైస్ ఛాన్సలర్ పొదిలి అప్పారావు కుల దురహంకార చర్యలతోనే దళిత విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టారు. రాజకీయంగానూ దుమారం రేపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ వర్సిటీకి వచ్చి రోహిత్ వేముల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కేసును 2023 నవంబర్ వరకు దర్యాప్తు చేసిన తెలంగాణ పోలీసులు... గత నెల 21న కోర్టుకు క్లోజర్ రిపోర్ట్ సమర్పించారు. రోహిత్ వేముల దళితుడు కాదని, అసలు విషయం బైటపడుతుందనే ఆత్మహత్య చేసుకున్నాడని అందులో వెల్లడించారు. ఈ విషయం శుక్రవారం బైటకు రావడంతో రోహిత్ వేముల కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశాయి. హెచ్‌సియులో విద్యార్థులు ఆందోళనకు దిగారు. రోహిత్ వేములకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో సిఎం రేవంత్ రెడ్డి వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ కేసును రీ ఓపెన్ చేసి అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిజిపిని ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు శుక్రవారం అర్ధరాత్రి డిజిపి రవిగుప్త పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోర్టు అనుమతి తీసుకుని కేసును మళ్లీ దర్యాప్తు చేస్తామని డిజిపి వెల్లడించారు.

ఆందోళన చేస్తున్న రోహిత్ కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు

బిజెపి నేతల కోసమే తప్పుడు నివేదిక - సిపిఎం

రోహిత్ వేముల ఆత్మహత్య కేసు నుంచి అప్పటి హెచ్‌సియు విసి, బిజెపి నేతలను తప్పించడానికే రాష్ట్ర పోలీసులు అత్యుత్సాహంతో కలెక్టర్ నివేదిక రాకముందే హైకోర్టుకు తప్పుడు నివేదికను సమర్పించారని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ కేసును పునర్విచారణ చేపడుతున్నట్లు డిజిపి ప్రకటించడాన్ని సిపిఎం స్వాగతించింది. ఈ కేసును రాజకీయ అంశంగా చూడకుండా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని , ఇలాంటి ఘటనలు ఏ యూనివర్సిటీలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారు

- బీహార్ సభలో ప్రధాని మోడీ

దర్భంగా : ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లను దోచుకోవడానికి ఇండియా కూటమి పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఉత్తర బీహార్‌లోని దర్భంగాలో శనివారం జరిగిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. గోద్రా రైలు దహనం కేసులో నిందితులను రక్షించడానికి సోనియా పాలనలో లాలూ ప్రసాద్ యాదవ్ ప్రయత్నించారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎప్పుడూ "బుజ్జగింపు" రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. "ఇండియా బ్లాక్ ముస్లింలకు రిజర్వేషన్లను మళ్లించడానికి ప్రయత్నిస్తోంది. వారు అంబేద్కర్, తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయాలకు విరుద్ధంగా ఉన్నారు, వారిద్దరూ మతపరమైన రిజర్వేషన్‌లకు అనుకూలంగా లేరు" అని అన్నారు. ఢిల్లీలో ఒక యువరాజు, పాట్నాలో ఒక యువరాజు ఉన్నారని, వారు దేశాన్ని తమ జాగీర్‌గా భావిస్తారని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్‌కు సంబంధించి, సాయుధ బలగాలకు సంబంధించి చెడుగా మాట్లాడినప్పుడే వారి మనస్తత్వం బహిర్గతమైందని చెప్పారు.

ప్రధాని మోడీ షహన్‌షా

- ప్రియాంకాగాంధీ

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ 'షహన్‌షా' (రాజాధి రాజు) అని, ప్యాలెస్‌లలో నివసిస్తూ ప్రజలతో సంబంధాలు లేకుండా ఉంటారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ అన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీని 'షెహజాదా (యువరాజు)' అని ప్రధాని సంబోధించిన నేపథ్యంలో ఆమె ప్రతిస్పందించారు. గుజరాత్‌లోని బనస్కాంత లోక్‌సభ నియోజకవర్గం లఖానీ బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. "ఆయన నా సోదరుడిని 'షెహజాదా' అని పిలుస్తాడు. ఈ షెహజాదా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4,000 కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలను వినడానికి, నా సోదరులు, సోదరీమణులు, రైతులు, కూలీలను కలుసుకుని వారి సమస్యలను ఎలా పరిష్కరించాలో తెలుసుకున్నారు' అని అన్నారు. "మరోవైపు మీ 'షహన్‌షా' నరేంద్ర మోడీ. రాజభవనంలో నివసిస్తున్నాడు. దుమ్మ్ధూళి లేకుండా శుభ్రంగా ఉండే ఆయనను టివిలో చూసారా? ఆయన మీ కష్టాన్ని, మీ వ్యవసాయాన్ని ఎలా అర్థం చేసుకుంటాడు? ద్రవ్యోల్బణంతో మీపై ఎక్కువ భారం పడుతుందని ఎలా అర్థం చేసుకుంటాడు?' అని ప్రశ్నించారు. "రాజ్యాంగంలో మీకు ఇచ్చిన అన్ని హక్కులను తగ్గించాలని, బలహీనపరచాలని వారు కోరుకుంటున్నారు. పదేళ్లలో మోడీ చేసిన అతి పెద్ద పని ప్రజల హక్కులను నిర్వీర్యం చేయడమే' అని ఆమె అన్నారు. గుజరాత్ ప్రజలతో తెగతెంపులు చేసుకోకుంటే ఆయన ఎందుకు గుజరాత్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. "భారతదేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి, పాకిస్తాన్ గురించి మాట్లాడుతున్నారు... దేశ ప్రధానమంత్రి ఇంత తక్కువ స్థాయి మాటలు మాట్లాడుతున్నారా? దేశం గౌరవాన్ని చెక్కుచెదరకుండా ఉంచడానికి మీరు ప్రధానమంత్రిని ఎన్నుకున్నారు, దేశం మొత్తం ఆయన మాట్లాడే మాటల భావాన్ని చూడగలదు" అని అన్నారు. ప్రధాని అన్ని ప్రకటనలు చేస్తున్నా హిందూ-ముస్లిం సమస్యగా ఎన్నికలు మారకూడదని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. 'సమానత్వం రాజ్యాంగంలో పొందుపరచబడింది. సమానత్వం కోసం పోరాడుతున్న వారు రాజ్యాంగ వ్యతిరేకులని ప్రధానమంత్రి చెబుతున్నారు. మిమ్మల్ని ఎలా తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం చేసుకోవాలి" అని ఆమె అన్నారు.

పోలీస్ స్టేషన్ వద్ద ఘర్షణ పడుతున్న ఇరు గ్రూపులు

తారువలో ఉద్రిక్తత

- బిజెపి,వైసిపి కార్యకర్తల దాడులు
- పోలీస్ స్టేషన్ వద్ద సిఎం రమేష్ భైఠాయింపు

ప్రజాశక్తి - దేవరాపల్లి

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం తారువ గ్రామంలో శనివారం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి, వైసిపి కార్యకర్తలు పరస్పర దాడులకు దిగారు. డిప్యూటీ సిఎం, వైసిపి ఎంపి అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు గ్రామంలో ఉన్న సమయంలోనే ఈ దాడులు చోటుచేసుకోవడం, కార్యకర్తల పరామర్శ పేరిట బిజెపి అభ్యర్థి సిఎం రమేష్ కూడా అక్కడకు చేరుకోవడంతో ఉత్కంఠ నెలకొంది. వైసిపి కార్యకర్తలే తమ వారిపై దాడికి దిగారని, వారికి బదులుగా తమ కార్యకర్తలనే పోలీసులు అదుపులో తీసుకున్నారని ఆరోపిస్తూ సిఎం రమేష్ దేవరాపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట భైఠాయించారు. అక్కడ నుండి ముత్యాలనాయుడికి సమీప బంధువైన ఆర్ఎస్ఎస్ నాయకుడు గంగాధర్‌ను పరామర్శించాలంటూ గ్రామంలోకి వెళ్లడానికి ప్రయత్నించడంతో వైసిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో సిఎం రమేష్ చొక్కా చినిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు బూడి ముత్యాలనాయుడు బావమరిది, ఆర్ఎస్ఎస్‌కు చెందిన గంగాధర్ తారువలో రెండు, మూడు రోజులుగా డ్రోన్ ద్వారా బిజెపి జెండాను ఎగురవేస్తున్నారు. దీనిని ముత్యాలనాయుడుతో పాటు వైసిపి కార్యకర్తలు ప్రశ్నించారు. డ్రోన్‌ను ధ్వంసం చేసినట్లు చెబుతున్నారు. దీనిపై తమ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారని, అయితే పోలీసులు తమ వారిపైనే చర్యలు తీసుకున్నారని సిఎం రమేష్ ఆందోళనకు దిగడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన సిఎం రమేష్ వైసిపి కార్యకర్తలు తనపైన కూడా దాడి చేశారని చెప్పారు. దాడికి ఉసిగొల్పిన ముత్యాలనాయుడిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ సంఘటనను తాము తేలికగా తీసుకోబోమని, కేంద్ర బలగాల సహాయంతో గ్రామంలో ప్రచారం చేస్తామని చెప్పారు.

ప్రజ్వల్ రేవణ్ణ, బ్రిజ్‌భూషణ్, కుల్దీప్ సెంగార్

కామాంధుల కొమ్ము కాస్తున్న కమలదళం

జెడిఎస్‌తో కొనసాగుతున్న స్నేహబంధం • బ్రిజ్ భూషణ్‌పై నేటి వరకూ చర్యలే లేవు • మణిపూర్ దారుణాలపై మౌనమే

న్యూఢిల్లీ : బిజెపి నినాదం 'బేటీ బచావ్ బేటీ పఢావ్' మరోసారి ప్రశ్నార్థకమైంది. కర్ణాటకలోని హసన్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్‌డిఎ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ మనుమడు, జెడిఎస్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం, ఆయన తన డిప్లొమాటిక్ పాస్‌పోర్టు సాయంతో దేశం విడిచి పరారవడం తెలిసిందే. రేవణ్ణ విదేశాలకు పారిపోవడానికి అవకాశం ఇచ్చారంటూ బిజెపి, అధికార కాంగ్రెస్ పార్టీ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి.

కర్ణాటకలో రెండో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 7న జరుగుతుంది. రాష్ట్రంలోని మొత్తం 28 లోక్‌సభ స్థానాల్లో ఇప్పటికే 14 స్థానాలకు పోలింగ్ ముగిసింది. ప్రజ్వల్ రేవణ్ణను జెడిఎస్ బహిష్కరించినప్పటికీ ఆ పార్టీతో సంబంధాలను బిజెపి తెంచుకోలేదు. నేటి వరకూ స్పందించలేదు. రేవణ్ణ రాసలీలల విషయం తెలిసి కూడా ఆయనకే ఓటేయాలంటూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలో ప్రజలను కోరారు.

బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలపైనే అధిక కేసులు

మోడీ ప్రభుత్వం 2015 జనవరిలో హర్యానాలో 'బేటీ బచావ్.. బేటీ పఢావ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2022 ఆగస్టులో 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రకోట నుండి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'నారీ శక్తి' ప్రస్తావన చేశారు. మహిళలను అవమానించి, కించపరిచే ప్రతి సంస్కృతి, ప్రవర్తన అంతం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి నేతల మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన కుదరదు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, న్యూ ఎలక్షన్ వాచ్ సంస్థల నివేదిక ప్రకారం మహిళలపై నేరాలకు సంబంధించి 134 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలపై కేసులు నడుస్తున్నాయి. వీరిలో అత్యధికంగా 44 మంది బిజెపికి చెందిన వారే. 2014-2022 మధ్యకాలంలో మహిళలపై నేరాల సంఖ్య 31% పెరిగిందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తెలిపింది. 2014లో 3,37,922గా ఉన్న ఈ నేరాల సంఖ్య 2022 నాటికి 4,45,256కు పెరిగింది. లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నప్పటికీ రేవణ్ణ, బ్రిజ్ భూషణ్, కతువా అత్యాచార కేసు మొదలుకొని హత్రాస్, ఉన్నావ్, మణిపూర్ వరకూ బిజెపి మద్దతు, రక్షణతో రాజకీయ నాయకులు ఏ విధంగా రెచ్చిపోయి మహిళలపై అఘాయిత్యాలకు తెగబడ్డారో 'ది వైర్' పోర్టల్ పరిశీలించింది.

రేవణ్ణ అఘాయిత్యాలు

ప్రజ్వల్ రేవణ్ణ కర్ణాటకలో బిజెపికి మిత్రపక్షంగా ఉన్న జెడిఎస్ నాయకుడు. రేవణ్ణ అఘాయిత్యాల వీడియోలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మైసూరులో జరిగిన ఓ ర్యాలీలో రేవణ్ణ, దేవెగౌడలతో మోడీ ఎన్నికల వేదికను పంచుకున్నారు. రేవణ్ణపై ఆరోపణలు బిజెపి కేంద్ర నాయకత్వానికి ముందే తెలుసునని బయటపడినా మోడీ, అమిత్‌షా సభల్లో పాల్గొనడం గమనార్హం.

బ్రిజ్ భూషణ్ వేధింపులు

మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన సిట్టింగ్ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కాషాయ పార్టీ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిజ్ భూషణ్‌కు ఈసారి టిక్కెట్ నిరాకరించిన బిజెపి ఆయన కుమారుడిని అభ్యర్థిగా ప్రకటించింది. మహిళా రెజ్లర్లు ఆయనపై ఫిర్యాదు చేసినా, నిరసన ప్రదర్శనలు నిర్వహించినా, ఢిల్లీలో నెలల తరబడి నిర్బంధం నడుమ ఆందోళన సాగించినా కేంద్రానికి చీమకుట్టినట్లు కూడా లేదు.

రావణకాష్టంలా రగిలిన మణిపూర్

గత సంవత్సరం మే 3న మణిపూర్‌లో జాతి ఘర్షణలు మొదలయ్యాయి. కుకీలు, మైతీల మధ్య చెలరేగిన హింసాకాండలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయి. వారిని నగ్నంగా వీధుల్లో ఊరేగించారు. రాష్ట్రం రావణకాష్టంగా మారినా మోడీ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించింది. హింస మొదలైన 78 రోజుల తర్వాత ప్రధాని పెదవి విప్పారు. బిజెపికే చెందిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కూడా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారే తప్ప పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించలేదు. ప్రధాని నేటి వరకూ ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదు. హింసను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైన బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెనకేసుకొచ్చారు.

రేపిస్టులకు క్షమాభిక్ష

గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచారం జరిపిన 11 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధిస్తే వారికి రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం పెరోల్ మంజూరు చేసి విడుదల చేసింది. నిందితుల్లో ఒకడైన శైలేష్ భట్‌తో కలిసి బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలు వేదికను పంచుకున్నారు. శిక్షకు గురైన వారికి క్షమాభిక్ష ప్రసాదించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అనుమతించిందని, ఆ ఉత్తర్వుల ఆధారంగా వారిని విడుదల చేశామని 2022 అక్టోబరులో గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. క్షమాభిక్షను ఆ తర్వాత సుప్రీంకోర్టు రద్దు చేసింది.

సస్పెన్షన్‌తో సరి

ఉన్నావ్‌లో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిపిన వారిలో ఒకరైన ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెంగర్‌పై చర్యలు చేపట్టనందుకు 2018లో బిజెపిపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు, ప్రజల ఒత్తిడి పెరగడంతో ఎమ్మెల్యేను చాలా కాలం క్రితమే పార్టీ నుండి సస్పెండ్ చేశామంటూ 2019లో బిజెపి ఓ ప్రకటన చేసింది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సెంగర్‌ను 2018లో అరెస్ట్ చేశారు. బాధితురాలి తండ్రి మరణానికి కారకుడయ్యాడన్న ఆరోపణపై న్యాయస్థానం ఆయనకు పది సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అత్యాచార కేసులో కూడా ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష పడింది. ఇంత జరిగినా సెంగర్ రాజకీయ ప్రాభవం ఏమీ తగ్గలేదు.

వీరు సైతం...

సంచార జాతికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం జరిపి హత్య చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మూకాశ్మీర్‌లో 2018లో బిజెపి నేతలు ప్రదర్శన నిర్వహించారు. అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ శర్మ ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 2020లో 19 సంవత్సరాల దళిత యువతిపై అగ్రకులాలకు చెందిన నలుగురు ఠాకూర్లు సామూహిక అత్యాచారం జరిపి హత్య చేశారు. యువతి మృతదేహాన్ని రాత్రికి రాత్రే హడావిడిగా పోలీసులు దహనం చేశారు. కనీసం కుటుంబసభ్యులను కూడా రానీయలేదు. మెజిస్ట్రేట్ ఎదుట యువతి మరణ వాంగ్మూలం ఇచ్చినప్పటికీ బాధితులు నిర్దోషులుగా బయటపడ్డారు.

వడదెబ్బతో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

మామిడిశెట్టి వాసు(ఫైల్)

వడదెబ్బకు వేర్వేరు ప్రాంతాల్లో శనివారం ఇద్దరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండల కేంద్రానికి చెందిన మామిడిశెట్టి వాసు (45) ఎప్పటిలాగే ఉపాధి పనులకు వెళ్లారు. కొద్దిసేపటికి ఎండ తీవ్రతకు తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పని ప్రదేశంలోనే పడిపోవడంతో తోటి కార్మికులు భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వాసుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జెపి చెరువు గ్రామానికి చెందిన వేల్పుల కాటమరాజు (58) గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తుంటారు. రోజుమాదిరిగానే మేత కోసం మూగజీవాలను సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకొని వెళ్తుండగా ఎండకు తాళలేక ఓ చెట్టు కింద కూర్చున్నారు. వడదెబ్బ తగిలి అక్కడే మృతి చెందారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-బాడంగి (విజయనగరం జిల్లా)

అప్పుల బాధతో యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన విజయనగరం జిల్లా బాడంగి మండలంలోని డొంకినవలస రైల్వేబ్రిడ్జి వద్ద శనివారం చోటుచేసుకుంది. ఆర్‌పిఎఫ్ సిబ్బంది కథనం ప్రకారం... మండలంలోని కోటిపల్లి గ్రామానికి చెందిన బోను వెంకటరమణ (20) ఇంటర్మీడియట్ వరకు చదువుకుని ఇంటిదగ్గర ఉంటున్నాడు. క్రికెట్ బెట్టింగ్‌కి అలవాటు పడి స్నేహితుల వద్ద అప్పులు చేశాడు. దీంతో అప్పుల బాధతో శనివారం ఉదయం డొంకినవలస రైల్వే బ్రిడ్జి వద్ద పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన మృతదేహాన్ని బాడంగి సిహెచ్‌సికి తరలించి, పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. వెంకటరమణ తండ్రి అనారోగ్యంతో ఇదివరకే మరణించాడు. సోదరుడు, సోదరి, తల్లి ఉన్నారు. తల్లి రవణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావు తెలిపారు.

సమస్యల తిష్ట

- పాణ్యం నియోజకవర్గ అభివృద్ధి పట్టని పాలకులు
- ఏళ్లుగా పాతుకుపోయిన సమస్యలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయి. ఏళ్లుగా పాలకులు అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో సమస్యలు పేరకు పోయాయి. పాలకుల నిర్లక్షంతో ప్రజలకు సమస్యలు తప్పడం లేదు. కల్లూరు మండలంలో మంచినీరు, రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. చిన్నరాయునితిప్ప రిజర్వాయర్ పూర్తయినా కాలువలు లేవు. ఎల్‌ఎల్‌సి నీటిని గాజులదిన్నె ద్వారా నింపాలని అనుకున్నా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కాలువలు కూడా పూర్తి కావడం లేదు. హంద్రీ నది పరివాహక ప్రాంతమైన తొగర్చేడు దగ్గర రిజర్వాయర్ నిర్మిస్తే తాగునీటి సమస్య, సాగునీటి సమస్య పరిష్కరించవచ్చు. ఉలిందకొండ చెరువును హంద్రీనీవా సుజల స్రవంతి నీటి ద్వారా నింపితే వందల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. ఉలిందకొండ చెరువును నింపితే బొల్లవరం, బస్తిపాడుకు సాగునీరు, లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడుకు గ్రామాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చు. తుంగభద్ర పైపులు లీక్‌కావడం వల్ల లక్ష్మీపురానికి కలుషిత నీరు వస్తున్నాయి.

ఓర్వకల్లు మండలంలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేస్తామన్నా పరిశ్రమల జాడ లేదు. దీంతో స్థానికులకు ఉపాధి లేకుండా పోయింది. పరిశ్రమల ఏర్పాటు పేరుతో ఎపిఐఐసి భూములు తీసుకున్నారు. వాటికి సరైన పరిహారం ఇవ్వడం లేదు. హంద్రీ నది పక్కనే ఉన్న ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు కరువయ్యాయి. స్టీల్ పరిశ్రమ పేరుతో 20వేల ఎకరాలకు పైగా భూములు తీసుకున్నారు. వాటికి సరైన పరిహారం ఇవ్వడం లేదు. వ్యవసాయ భూములను తీసుకోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. ఉయ్యాలవాడలో గ్రీన్‌కో సోలార్ పరిశ్రమ పేరుతో 2వేల ఎకరాలను తీసుకున్నారు. దాంతో పశువులకు మేత లేని పరిస్థితి ఏర్పడింది. చివరికి ఊరు ఖాళీ చేయాల్సిన దుస్థితి తలెత్తింది. విద్యుత్ తీసుకుపోవడానికి కోడుమూరు వరకూ టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సాగునీటి బోర్లు వేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భూముల ధరలు కూడా పడిపోయాయి. ఉపాధినిచ్చే పరిశ్రమలు రావడం లేదు.

పాణ్యం మండలం పిన్నాపురంలో పవన, సోలార్ పేరుతో గ్రీన్‌కో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. పేదలు దగ్గర భూములు తీసుకుని పట్టాలు లేవనే పేరుతో వారికి పరిహారం ఇవ్వడం లేదు. కొండజూటూరు వద్ద నానో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చూస్తే గ్రామస్థులు అడ్డుకోవడం, పోరాటాల వల్ల వెనక్కి తగ్గారు. గోరుకల్లు వద్ద 12 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించారు. ప్రస్తుతం 3 టిఎంసిల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి నీళ్లు ఇళ్లలోనికి బుగ్గలుగా రావడంతో ఇళ్లు దెబ్బతింటున్నాయి.

పాణ్యం, ఓర్వకల్లు మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు రైతులను నిండా ముంచుతున్నాయి. గడివేముల మండలంలో గతంలో గని, పైసోముల ప్రాంతాల్లో సోలార్ కోసం భూములను లాక్కున్నారు. పరిహారం ఇవ్వడం లేదు. సోలార్ బాధితులకు పరిహారం ఇవ్వాలని సిపిఎం అగ్రనాయకులు ప్రకాష్‌కరత్, బివి రాఘవులు, పి మధు, ఎంఎ గఫూర్ పోరాటం చేసేందుకు వస్తే వారిపై 42 కేసులు నమోదు చేశారు. తెలుగు గంగ పక్కనే ఉన్నా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్ రెడ్డి.. తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించలేదు. మారుమూల గ్రామాలకు రోడ్లు లేక వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయకపోగా పేదల భూములు లాక్కున్నారన్న ఆరోపణలు వెల్లువెతున్నాయి.

ఘర్షణ పడుతున్న దగ్గుపాటి, ప్రభాకర్ చౌదరి మద్దతుదారులు

అనంతపురంలో తమ్ముళ్ల కొట్లాట..!

- రణ రంగంగా టిడిపి అర్బన్ కార్యాలయం
- చౌదరి, దగ్గుపాటి మద్దతుదారుల వాగ్వాదం
- పోలీసుల ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిడిపిలో మరోసారి విభేదాలు పొడచూపాయి. అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరిలు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో విజయవంతం కోసం సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ చౌదరి కార్యాలయంలో సమావేశం జరుగుతుండగా ఎన్నికల ప్రచారాలకు సంబంధించి ఒకరి డివిజన్‌లో మరొకరు ఎందుకు వస్తున్నారంటూ చర్చ మొదలైంది. ఇది కాస్త మాటామాటా పెరిగి మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న అనుచరులు తెలుగు యువత నాయుడు లింగారెడ్డిపై చేయి చేసుకున్నారు. దీంతో వివాదం తీవ్రమయ్యింది. దాదాపు రెండు గంటల సేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణ జరుగుతుండగానే దగ్గుపాటి ప్రసాద్, ప్రభాకర్ చౌదరి ఇద్దరూ అక్కడి నుంచి ప్రసాద్ కార్యాలయానికి వచ్చారు. ఈ సమయంలో చౌదరి వర్గీయులు ప్రసాద్ కార్యాలయంలోకి వస్తుండగా టిడిపి నాయకుడు సుధాకర్ నాయుడు, చంద్రదండు ప్రకాష్ నాయుడులు అడ్డుకున్నారు. దీంతో చౌదరి వర్గీయులు ఒక్కసారిగా తోసుకుంటూ లోపలికి వచ్చారు. అక్కడే ఉన్న మాజీ కార్పొరేటర్‌లు, నాయకులు గొడవను అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఒకరిపై ఒకరు పరుష పదజాలంతో దూషించుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రెండు వర్గాల నేతలను అక్కడి నుంచి పంపించేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపిలో నెలకొన్న విభేదాలు ఆ పార్టీ నేతలను ఆందోళనకు గురి చేస్తున్నాయి.

టిటిడికి లారీ విరాళం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారికి శనివారం ఒక లారీ విరాళంగా అందింది. చెన్నైకి చెందిన అశోక్ లేలాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ రూ.31.31 లక్షల విలువైన లారీని అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట కొత్త వాహనానికి పూజలు నిర్వహించి, తాళాలను ఇఒ ఎవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

భారీగా మద్యం పట్టివేత

- ఇద్దరు అరెస్టు : ఎస్‌పి రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - మహానంది

అక్రమంగా తరలిస్తున్న రూ. 54 లక్షల విలువ గల మద్యంను పట్టుకున్నామని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. మహారాష్ట్రకు చెందిన జితేంద్ర రాజ్ కుమార్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజేష్ మీనాలు ఎన్‌డిపిఎల్ మద్యంను గోవా నుండి విజయవాడకు ట్రక్‌లో రవాణా చేస్తుండగా గాజులపల్లి చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం నంద్యాల రూరల్ సిఐ. ఎన్.శివకుమార్ రెడ్డి, మహానంది ఎస్సై జి.నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి పట్టుకున్నారు. కార్యక్రమంలో నంద్యాల డిఎస్‌పి రవీంద్ర నాథ్ రెడ్డి, నంద్యాల రూరల్ సిఐ ఎన్.శివకుమార్, మహానంది పోలీసులు, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

శిరోముండనం తీర్పుపై తక్షణం అప్పీల్ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

శిరోముండనం కేసులో తీర్పుపై ప్రభుత్వం వెంటనే అప్పీల్ చేయాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. శిరోముండనం బాధితులతో కలిసి శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌ఒ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ ముద్దాయిలకు ట్రయల్ కోర్టు విధించిన శిక్ష నేర తీవ్రతకు సరితూగేలా లేదని, పైగా నేరస్తులే శిక్షను రద్దు చేయాలని హైకోర్టును ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వమే నేరస్తులకు కొమ్ముకాస్తే సామాన్యులకు దిక్కెవరు అని ప్రశ్నించారు. శిరోముండనం కేసులో జైలు శిక్ష పడిన తోట త్రిమూర్తులుకు ఎంఎల్‌ఎ సీటిచ్చి వైసిపి తన నైజాన్ని చాటుకుందన్నారు. ప్రభుత్వ సహకారంతోనే త్రిమూర్తులు హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లారన్నారు. అధికార యంత్రాంగం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీకి పాల్పడితే చట్ట ప్రకారం తీవ్రంగా పరిగణిస్తుందని, ఎంఎల్‌ఎ హోదాలోనే తోట త్రిమూర్తులు అట్రాసిటీ నేరానికి పాల్పడడంతో మరింత తీవ్రంగా శిక్షలు ఉండాలన్నారు. కానీ ట్రైల్ కోర్టు కేవలం 18 నెలలు సాధారణ శిక్ష విధించినందున ట్రైల్ కోర్టు తీర్పుపై ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు అమలాపురంలో జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు వినతిపత్రం అందజేసి నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విదసం ఐక్య వేదిక సహాయ కన్వీనర్ బళ్ల కుమార్, కె.రాము, వి.రామకృష్ణ, బాధితులు కె.చినరాజు, సిహెచ్.పట్టాభి రామయ్య, హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు రాజేష్, ఇక్బాల్ పాల్గొన్నారు.

ప్రచారాలు, ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

- కోనసీమ జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేశ్వర్ గోయల్

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రసారమాధ్యమాల పాత్ర అత్యంత కీలకమని ఓటర్లకు హక్కులు బాధ్యతలను మీడియా గుర్తు చేస్తూ ఉంటుందని కోనసీమ జిల్లా సాధారణ ఎన్నికల పరిశీల కులు రాజేశ్వర్ గోయల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మీడియా సర్టిఫికేషన్ కో ఆర్డినేషన్ మీడియా సెంటర్‌ను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సర్టిఫికేషన్ కేంద్రం పనితీరుపై ఆరా తీశారు. రికార్డుల ఆధారంగా చెల్లింపు వార్తలు, ప్రసార మాధ్యమాలపై నిఘా వ్యవస్థ పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు వివిధ ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్య మాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతిని ఎంసిఎంసి ద్వారా జారీ చేయాలన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మీడియా సహకారంతో అందరూ పూర్తి సమన్వయం వహించాలని సూచించారు. చెల్లింపు వార్తలను ఈ కమిటీ పర్యవేక్షణ తీరు పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు మీడియా ఉల్లంఘనలను కూడా గుర్తించి ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత రాజకీయ పార్టీ అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తూ తగు చర్యలపై ఆయన సంతప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణపై పూర్తి సమా చారాన్ని ఎగ్జిబిషన్ మాదిరిగా ప్రదర్శించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్న తీరు బాగుందన్నారు. ఎంసిఎంసి కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ పలు మీడియా అంశాలను సాధారణ పరిశీలకుల దృష్టికి తెచ్చారు. సామాజిక మాధ్యమాలు వివిధ ఛానల్స్‌లో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు సంబంధించి వీడియో రికార్డింగ్ చేస్తూ కోడ్ ఉల్లంఘనలపై సంబంధిత అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తూ ఆ ప్రకటన ఛార్జీలను అభ్యర్థి ఖాతాలో జమయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు లేదా వారి తరపున ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందడం కోసం నిర్ణీత నమూనాలో సమర్పి స్తున్నారని తెలిపారు.

తాగునీటి కోసం ట్యాంక్ ఎక్కి నిరసన

ప్రజాశక్తి-మామిడికుదురు

గోగనమఠంలో పది రోజుల నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సర్పంచ్ అల్లు విజయలక్ష్మి భర్త సురేష్ బాబు శనివారం తాగునీటి ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపారు. తాగునీటి సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అధికారుల తీరును నిరశిస్తూ సర్పంచ్ భర్త నిరసన తెలిపారు. వాటర్ ట్యాంక్ పైనుంచి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అక్కడికి వచ్చి ట్యాంకుపైకెక్కి సురేష్ బాబుతో చర్చించారు. సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ఆయన నిరసన విరమించారు.



జులై 5న జపాన్‌లో సలార్ రిలీజ్

జపాన్‌లో ఇండియన్ సినిమాలకు మంచి ఆదరణ ఉంది. అక్కడ భారతీయ సినిమాలు రికార్డు స్థాయిలో కలెక్షన్స్ రాబడుతున్నాయి. గతంలో బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ తో పాటు కేజీయఫ్ పార్ట్ 1, పార్ట్ 2 చిత్రాలు కూడా జపాన్‌లో రిలీజై మంచి విజయాన్ని సాధించాయి. హీరో ప్రభాస్ నటించి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన చిత్రం 'సలార్'. గతేడాది డిసెంబర్ 22న పాన్ ఇండియా మూవీగా విడుదలై హిట్ టాక్‌ను అందుకుంది. థియేటర్స్‌లోనే కాకుండా ఓటీటీలోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. జులై 5న ఈ చిత్రాన్ని జపాన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ ట్రైలర్‌ని చిత్ర బృందం విడుదల చేసింది. ఒక్క డైలాగ్ కూడా లేకుండా కేవలం యాక్షన్ సీన్లతోనే కట్ చేసిన ఈ ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటించగా పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు కీలక పాత్రలు పోషించారు.

దాసరి నారాయణరావుకు ఘన నివాళి

దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి కార్యక్రమాలను ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఫిలింఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, దర్శకులు అనిల్ రావిపూడి, వశిష్ట, గోపీచంద్ మలినేని, విజయ్ కనకమేడల, శంకర్, రేలంగి నరసింహారావు, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, నిర్మాత సి కల్యాణ్, ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, ఫిలింనగర్ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి, నిర్మాత ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత అందరూ ప్రాంగణంలోని దాసరి నారాయణరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నట్లుగా నిర్వాహకులు ప్రకటించారు. ఆ ఈవెంట్ డేట్ పోస్టర్ ను తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఆవిష్కరించారు. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ దాసరి దర్శకుల సంఘానికే కాదు అన్ని సినీ కార్మిక సంఘాలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుకొచ్చేవారన్నారు. సినిమా పరిశ్రమకు పెద్ద దిక్కుగా ఉండేవారన్నారు. దాసరి 151 సినిమా సందర్భంగా 151 మంది దర్శకులను సన్మానించారని గుర్తుచేశారు. ఆ రోజు కార్యక్రమంలో పాల్గొన్న కళాతపస్వి కె విశ్వనాథ్ దాసరి పుట్టినరోజుని డైరెక్టర్స్ డేగా జరపాలని సూచించారని గుర్తుచేశారు.

'విశ్వంభర'లో త్రిష

చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్‌గా వస్తున్న 'విశ్వంభర' చిత్రం నుండి తాజాగా త్రిష పోస్టర్‌ని విడుదల చేశారు. శనివారం త్రిష పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వశిష్ట దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. యువి క్రియేషన్స్ పతాకంపై వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి విక్రమ్ రెడ్డి నిర్మించారు. ఈ చిత్రానికి ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

ఐటెం సాంగ్‌కు 'నో' చెప్పిన శ్రీలీల

తమిళ హీరో దళపతి విజయ్ సినిమాలో ఐటెం సాంగ్‌లో నటించేందుకు వచ్చిన అవకాశాన్ని హీరోయిన్ శ్రీలీల తిరస్కరించారు. టాలీవుడ్‌లో అగ్రనాయికగా ఉన్న ఆమెకు తమిళంలోనూ అవకాశాలు క్యూకడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం ఆ ఇండస్ట్రీలో మొదటి సినిమాలోనే ఐటెం సాంగ్‌లో నటిస్తే మిగతా సినిమాల్లో అవకాశాలు తగ్గిపోతాయని ఆమె భావించిందట. అందుకే తిరస్కరించినట్లుగా సమాచారం. విజయ్ ప్రస్తుతం 'గోట్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఏజీ ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నటి మీనాక్షి శేషాద్రి, స్నేహ, లైలా, మైక్ మోహన్, ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్ జీ వంటి పలువురు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో నటుడు విజయ్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇందులో ఉన్న ఒక స్పెషల్ సాంగ్‌లో నటి త్రిష పేరును అనుకోగా కాల్షీట్లు లేనికారణంగా ఆమె అంగీకరించలేదు. దీంతో శ్రీలీల పేరు పరిశీలించారు. శ్రీలీల త్వరలో హీరో అజిత్ సరసన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలో కథానాయికగా నటించడానికి సిద్ధం అవుతున్న విషయం తెలిసిందే.

దిల్ రాజుతో విజయ్ కొత్త ప్రాజెక్టు



శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, దిల్ రాజు నిర్మాణంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేయబోతున్నారు. 'రాజావారు రాణిగారు' చిత్రంతో దర్శకుడిగా తనదైన మార్క్ చూపించిన రవికిరణ్ కోలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌వీసీ సంస్థ నిర్మిస్తున్న 59వ చిత్రమిది. దిల్ రాజు – శిరీష్ నిర్మాతలు. తాజాగా శనివారం ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను వేంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ ప్రకటించింది. లార్జర్ దేన్ లైఫ్ అన్నట్లు రూరల్ యాక్షన్ డ్రామాతో ఈ చిత్రం తెరకెక్కనుందని తెలిపారు. మే 9న ఈ సినిమాకు సంబంధించి ఇతర వివరాలు వెల్లడిస్తారు.

ఐఎస్‌ఎల్ సీజన్-10

టైటిల్ విజేత ముంబయి

ఫైనల్లో మోహన్ బగాన్‌పై 3-1గోల్స్ తేడాతో గెలుపు

కోల్‌కతా: ఇండియన్ సూపర్‌లీగ్(ఐఎస్‌ఎల్) సీజన్-10 టైటిల్‌ను ముంబయి సిటీ ఎఫ్‌సి జట్టు రెండోసారి ముద్దాడింది. సాల్ట్‌లేక్ స్టేడియంలో శనివారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో ముంబయి సిటీ జట్టు 3-1గోల్స్ తేడాతో మోహన్ బగాన్ సూపర్ జెయింట్స్ జట్టును ఓడించింది. తొలి అర్ధభాగం ముగిసే సరికి మోహన్ బగాన్ 1-0 ఆధిక్యతలో నిలిచినా.. రెండో అర్ధభాగంలో ముంబయి జట్టు మూడు గోల్స్ కొట్టి టైటిల్‌ను ఎగరేసుకుపోవడం విశేషం. ఇక మోహన్ బగాన్ జట్టుకు తొలి అర్ధభాగంలో మూడుసార్లు గోల్‌చేసే సువర్ణావకాశాలు లభించినా ప్రయోజనం లేకపోయింది. మోహన్ బగాన్ తరపున ఏకైక గోల్‌ను జాసన్ కమ్మింగ్స్(44వ ని.లో) చేయగా.. ముంబయి సిటీ తరపున జార్జి (53వ.), బిపిన్ సింగ్(81వ.), జాకోబ్(90+7వ ని.లో) ఒక్కో గోల్ కొట్టారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆరంభమైన ఐఎస్‌ఎల్ టోర్నీ సుమారు ఆరునెలలపాటు సాగింది. మొత్తం 12జట్లు టైటిల్‌కు పోటీపడగా.. ఒక్కో జట్టు 22మ్యాచ్‌లు ఆడిన అనంతరం టాప్-లో ఉన్న జట్లు సెమీస్‌కు చేరుకున్నాయి. ఇక సెమీస్‌లో ఎటికె మోహన్ బగాన్ జట్టు 2-0తో ఒడిషాను చిత్తుచేయగా.. రెండో సెమీస్‌లో ముంబయి సిటీ జట్టు 2-0గోల్స్‌తో గోవాను ఓడించి ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. ఇక ఈ సీజన్‌లో మోహన్ బగాన్ జట్టు ఆడిన 22 మ్యాచుల్లో 15 గెలుపు, 3 డ్రాలతో సహ 48పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచి విజేత షీల్డ్‌ను సొంతం చేసుకుంది. మోహన్ బగాన్, ముంబయి ఎఫ్‌సి జట్లు ఒక్కోసారి ఈ టైటిల్‌ను చేజిక్కించుకున్నాడు. ముంబయి జట్టు తొలిసారి 2020-21లో, మోహన్ బగాన్ 2022-23లో తొలిసారి ఐఎస్‌ఎల్ టైటిళ్లను ముద్దాడాయి.

రేసులోకి బెంగళూరు

- గుజరాత్‌పై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు
- హ్యాట్రిక్ విజయాలతో పై.. పైకి

బెంగళూరు:: ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పని గెలవాల్సిన పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటింది. తొలుత గుజరాత్ టైటాన్స్‌ను 147పరుగులకే కట్టడి చేసి.. ఆ లక్ష్యాన్ని 13.4ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్(64) అర్ధసెంచరీకి తోడు.. విరాట్ కోహ్లీ(42) బ్యాటింగ్‌లో రాణించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 92పరుగులు జతచేసి విజయ తీరాలకు చేర్చారు. చివర్లో ఫినిషర్ దినేశ్ కార్తిక్(21 నాటౌట్), యువ కరటం స్వప్నిల్ సింగ్(15 నాటౌట్)లు మిగతా పని కానిచ్చారు. ఈ గెలుపుతో బెంగళూరు ఏడో స్థానానికి ఎగబాకింది.

లిటిల్ మ్యాజిక్..

పవర్ ప్లేలో ఓపెనర్ల జోరుతో పటిష్ట స్థితిలో నిలిచిన బెంగళూరు ఒక్కసారిగా తడబడింది. 92 పరుగుల వద్ద తొలి వికెట్ పడినా.. స్టార్ ఆటగాళ్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు. జోష్ లిటిల్(4/45) ఒకే ఓవర్లో విల్ జాక్స్(1), మ్యాక్స్‌వెల్(4)లను వెనక్కి పంపాడు. కామెరూన్ గ్రీన్(1) సింపుల్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. లిట్టిల్ 4ఓవర్లు బౌలింగ్ చేసి 45 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మహ్మద్ సిరాజ్‌కు లభించింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ ఆదిలోనే కష్టాల్లో పడింది. సిరాజ్ వరుస ఓవర్లలో ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా(1) శుభ్‌మన్ గిల్(2)లను పెవిలియన్‌కు పంపాడు. మరోవైపు ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్(6) గ్రీన్ ఔట్ చేయడంతో గుజరాత్ కోలుకోలేకపోయింది. స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్(30)కి తోడు షారుక్ ఖాన్(27)లు గుజరాత్‌ను ఆదుకునేలా కనిపించినా.. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని కరణ్ శర్మ విడదీశాడు. షారుఖ్ సింగిల్ తీయబోగా.. కోహ్లీ నేరుగా వికెట్లను గురి చూసి కొట్టడంతో షారుక్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ సమయానికి గుజరాత్ జట్టు 5వికెట్లు కోల్పోయి 88పరుగులే చేసింది. ఈ క్రమంలో తెవాటియా, రషీద్‌లు బ్యాట్ ఝుళిపించి జట్టు స్కోర్ 100 పరుగులకు దాటించారు. విజయ్ ఓవర్లో రషీద్ భారీ సిక్సర్, కరన్ శర్మ వేసిన 16వ ఓవర్లో తెవాటియా వరుసగా 4, 6, 4, 4 బాది 19 పరుగులు పిండుకున్నాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 29బంతుల్లోనే 44 పరుగులు జోడించారు. దయాల్ బౌలింగ్‌లో రషీద్ బౌల్డ్ అయ్యాక వచ్చిన ఇంప్యాక్ట్ ప్లేయర్ విజయ్ శంకర్(10) ఓ బౌండరీతో మాత్రమే మెరిసాడు. దీంతో గుజరాత్ టైటాన్స్‌కు బెంగళూరు బౌలర్లు కళ్లెం వేశారు. ఒక దశలో 150కు పరుగులు కొట్టేలా కనిపించిన గుజరాత్ చివర్లో వరుసగా వికెట్లు కోల్పోయింది. 148పరుగులకు ఆలౌటైంది. బెంగళూరు బౌలర్లు సిరాజ్, యశ్ దయాల్, వి.వ్యాషక్‌లకు రెండేసి, గ్రీన్, కరణ్ శర్మలకు ఒక్కో వికెట్ దక్కాయి.

18బంతుల్లో డుప్లెసిస్ అర్ధసెంచరీ..

ఛేదనలో భాగంగా బెంగళూరు కెప్టెన్ డుప్లెసిస్ కేవలం 18బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తిచేశాడు. దీంతో ఐపిఎల్‌లో బెంగళూరు తరపున వేగంగా అర్ధసెంచరీని కొట్టి బ్యాటర్ల జాబితాలో డుప్లెసిస్ రెండోస్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్(17బంతుల్లో) రికార్డును డుప్లెసిస్ బ్రేక్ చేయడంలో విఫలమయ్యాడు. రాబిన్ ఊతప్ప, రజత్ పటీధర్ 19బంతుల్లో అర్ధసెంచరీని కొట్టి ఆ డుప్లెసిస్ తర్వాత స్థానంలో ఉన్నారు.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)...

గుజరాత్ : 147/ఆలౌట్(19.3ఓవర్లలో)
(షారుక్ ఖాన్ 37, డేవిడ్ మిల్లర్ 30; వి.వ్యాషక్ 2/23, సిరాజ్ 2/29, దయాల్ 2/21)
బెంగళూరు : 152/6(13.4ఓవర్లలో)
(డుప్లెసిస్ 64, కోహ్లీ 42; లిట్టిల్ 4/45)

ఐపిఎల్‌లో నేడు

పంజాబ్ × చెన్నై
వేదిక: ధర్మశాల; మ.3.30గం॥లకు
లక్నో × కోల్‌కతా
వేదిక: లక్నో; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	10	8	2	16	0.62
కోల్‌కతా	10	7	3	14	1.09
లక్నో	10	6	4	12	0.09
సన్‌రైజర్స్	10	6	4	12	0.07
చెన్నై	10	5	5	10	0.62
ఢిల్లీ క్యాపిటల్స్	11	5	6	10	-0.44
బెంగళూరు	11	4	7	8	-0.04
పంజాబ్‌కింగ్స్	10	4	6	8	-0.06
గుజరాత్	11	4	7	8	-1.32
ముంబయి	11	3	8	6	-0.35

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

అభ్యాసం కూసు విద్య

'పెద్దమ్మా! కథ చెప్పవూ?' అని గోముగా అడిగింది కాత్యాయని. రుద్ర ఎక్కడి నుంచో ఒక పిల్లి పిల్లను తెచ్చి 'పెద్దమ్మా పులిపిల్లని తెచ్చాను చూడు' అన్నాడు.

'భడవా! అది పులిపిల్ల కాదు, పిల్లి పిల్ల. రెండూ ఒకే జాతికి చెందినవి' అని చెప్పింది పెద్దమ్మ. 'పులులు అడవుల్లో, పిల్లులు మన దగ్గర ఎందుకు ఉంటాయి పెద్దమ్మా?' అని అడిగింది కాత్యాయని.

'పూర్వం చిరుత పులులు, పిల్లులు, అన్నీ కలిసిమెలసి జీవించేవి. స్వతహాగా పిల్లులు తెలివైనవి, వేటాడటం, చెట్లు ఎక్కడం అన్నీ తెలుసు. పాపం పులులకు ఏమీ చేతకాక ఆహారం సంపాదించుకోలేక ఆకలితో పస్తులుండేవి. ఇది తెలిసి పిల్లులన్నీ ఎంతో బాధ పడ్డాయి. 'మిత్రులారా జంతువులను వేటాడటం ఎలాగో మీకు నేర్పుతాం' అని పులులకు చెప్పాయి. 'సరే' నని ఆరోజు నుంచి పులులన్నీ పిల్లుల దగ్గర వేటాడటం, ఈత కొట్టడం మొదలైన విద్యలన్నీ నేర్చుకోవడం మొదలు పెట్టాయి. అనతి కాలంలోనే తమకు నచ్చిన జంతువులను వేటాడి తినేవి. పిల్లులతో కలిసి ఆడుతూ పాడుతూ గడిపేవి. ఇలా అనేక విద్యలు పిల్లుల నుంచి చిరుత పులులు నేర్చుకున్నాయి.

ఒకరోజు ఆడుకుంటున్న సమయంలో రెండింటి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో పులులు కోపాన్ని తట్టుకోలేక పిల్లుల మీదకి దాడికి దిగాయి. భయపడిన పిల్లులన్నీ పరుగు పరుగున దగ్గర్లో ఉన్న చెట్టుమీదకి ఎక్కాయి. చిరుత పులులు చెట్టు ఎక్కలేక చూస్తూ నిలబడి ఉండి పోయాయి. 'చెట్టు ఎక్కడం నేర్చుకుని ఉంటే మీ తాట తీసే వాళ్ళం' అన్నాయి పులులు కోపంగా. 'అందుకే మేము మీకు ఈ విద్య నేర్పలేదు' అన్నాయి పిల్లులు వేళాకోలంగా.

ఆరోజు నుంచి చిరుతపులుల్లో కసి పెరిగింది. ఎలాగైనా చెట్లు ఎక్కడం నేర్చుకోవాలి అనుకున్నాయి. 'తెలిసే వరకు బ్రహ్మవిద్య, తెలిస్తే కూసువిద్య' అనుకుని సాధన చేయడం మొదలు పెట్టాయి. 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అన్నట్లు కొద్దిరోజులకు సునాయాసంగా చెట్లు ఎక్కడం నేర్చుకున్నాయి. దాంతో పిల్లులకు పై ప్రాణాలు పైనే పోయాయి. పులుల ధాటికి భయపడి పిల్లులన్నీ 'బతుకు జీవుడా' అనుకుంటూ కొండలు, గుట్టలు దాటుకుంటూ అడవిని వదిలి గ్రామాల్లోకి వచ్చాయి. మానవుడు మచ్చిక చేయడంతో ఇక్కడే స్థిరపడి పోయాయి పిల్లులు.

ఇదర్రా కథ. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని చిరుత పులులు నుంచి మనం నేర్చుకోవాలి. 'అభ్యాసం కూసు విద్య' అంటే ఇదే' అని కథ ముగించింది పెద్దమ్మ.

- కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

బొమ్మరిల్లు

- జి.సంధ్య,
5వ తరగతి
పెద్ద గొట్టి ముక్కల
మెదక్ జిల్లా

- నీలం ఆస్మిత,
8వ తరగతి
నంద్యాల

నా రంగు

ఎరుపు ఎరుపు ఎరుపు
మందారం పువ్వు ఎరుపు
ఆకుపచ్చ ఆకుపచ్చ ఆకుపచ్చ
చిలక రంగు ఆకుపచ్చ
పసుపు పసుపు పసుపు
అరటి పండు పసుపు
నలుపు నలుపు నలుపు
కోయిలమ్మ నలుపు
నీలం నీలం నీలం
ఆకాశం రంగు నీలం

- నీలం అభిజ్ఞ, 6వ తరగతి, నంద్యాల.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా 'చిన్నారి' ఈరోజు నుంచి 'వేసవి విడిది'గా ముస్తాబవుతుంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.

మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com

- ఎడిటర్

జీవన సౌరభం

ఓడిపోయిన ప్రతిసారీ గుర్తుంచుకోవాల్సింది.. గెలుపు ఎంతో దూరంలో లేదని.

నీటి కొరత వల్ల సంక్రమించే వ్యాధులు

వర్షాకాలంలోనే కాదు, వేసవిలో కూడా జ్వరాలు, ఇన్ఫెక్షన్లు విజృంభించడం సర్వసాధారణం. ఈ వ్యాధులలో ఎక్కువ భాగం నీటి ద్వారా సంక్రమించేవే ఉంటాయి. కొన్ని ప్రాణాపాయం కానప్పటికీ, సకాలంలో సరైన చికిత్స, సంరక్షణ అందించకపోతే మాత్రం ప్రాణాంతకం కావచ్చు.

అతిసారం : వేసవిలో నీటి ద్వారా సంక్రమించే చాలా సాధారణమైన వ్యాధి ఇది. కలుషితమైన నీటిని తాగినప్పుడు ఇది సోకుతుంది. ఇది వైరల్, బ్యాక్టీరియా లేదా పరాన్నజీవుల వల్ల కావచ్చు. తేలికపాటి నుండి తీవ్రమైన లక్షణాలతో ఉంటుంది. ఈ కాలంలో పిల్లలు ఈ వ్యాధికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కడుపు నొప్పి, తిమ్మిరి, నీళ్ల విరేచనాలు, కొన్నిసార్లు, మలంలో రక్తం కనిపించడం, తరచుగా వాంతులు కావడం వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టరును సంప్రదించాలి.

కలరా : ఇది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్. కలుషితమైన ఆహారం, పానీయాల ద్వారా వ్యాపిస్తుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారుతుంది. మలం నీరు కారడం, ఆకలి లేకపోవడం, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయి. వేగవంతమైన హృదయ స్పందన రేటు, అలసట, తక్కువ రక్తపోటు, నోరు, ముక్కు పొడిగా ఉండడం వంటి లక్షణాలతో పాటు డీహైడ్రేషన్ గుర్రై, పొటాషియం లోపానికి కారణమవుతుంది. వెంటనే చికిత్స తీసుకోవాలి.

దోమల వల్ల ... : ఈ కాలంలో నీటి నిల్వలను శుభ్రంగా ఉంచకపోతే, దోమల లార్వాలు వృద్ధి చెందుతాయి. ఫలితంగా ఫైలేరియాసిస్, మలేరియా, జపనీస్ ఎన్సెఫాలిటిస్, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు సంక్రమిస్తాయి. సత్వర చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు. ఫైలేరియా, పరాన్నజీవి వ్యాధి. ఇది రోగిలో శాశ్వత వైకల్యాన్ని కూడా కలిగిస్తుంది. దోమ కాటు వల్ల వచ్చే ఈ వ్యాధుల మొదటి లక్షణాలు అధిక జ్వరం. కొన్నిసార్లు, డెంగ్యూ, చికున్‌గున్యా విషయంలో, తీవ్రమైన శరీర నొప్పిని కూడా అనుభవిస్తారు. డెంగ్యూ, మూర్ఛలకు దారితీసే మెదడులో మంటను కలిగించే జపనీస్ ఎన్సెఫాలిటిస్ వ్యాధులు అత్యంత ప్రమాదకరమైనవి. సకాలంలో చికిత్స తీసుకోవాలి.

టైఫాయిడ్ : కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. హెచ్చుతగ్గుల అధిక జ్వరం, అలసట, నిద్రలేమి, అతిసారం. టైఫాయిడ్ సాధారణ లక్షణాలు. దీన్ని నివారించడానికి సత్వర చికిత్స అవసరం.

వ్యాధులు ప్రబలకుండా : కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చు. కాచి, చల్లార్చిన నీటిని తాగాలి. ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. తినడానికి ముందు కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడగాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఇల్లు, పరిసరాలలో నీరు నిలిచిపోకుండా చూడాలి. తద్వారా దోమల వృద్ధిని అరికట్టాలి.

వేసవిలో చర్మ సంరక్షణ ఇలా..

మే నెల ప్రారంభమైంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో విపరీతమైన వేడి గాలులు, ఎండ తీవ్రత పెరిగిపోయాయి. ఈ క్రమంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ సీజన్‌లో స్కిన్ ఇన్‌ఫెక్షన్ ముప్పు కూడా పెరుగుతుంది. చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద, మంట, చర్మం నల్లబడటం వంటి సమస్యలు చాలా మంది ఎదుర్కొంటారు. ఈ సమస్యలన్నింటి నుండి రక్షణ పొందాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

వేసవిలో చర్మ కాంతి తగ్గిపోతుంది. సూర్యరశ్మి, దుమ్ము, అలర్జీ వల్ల చర్మ వ్యాధులు రావచ్చు. కొందరికి శరీరంపై ఎర్రటి దద్దుర్ల సమస్య కూడా పెరుగుతుంది. ఇది ఎక్కువగా వీపు వెనుక, ముఖం, చేతులపై కూడా కనిపిస్తుంది. ఈ రకమైన సమస్యను ఎదుర్కొంటున్నట్లైతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. తీవ్రమైన ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల చర్మం దెబ్బతిని ఇలాంటి సమస్యలు వస్తాయి.

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు ముఖాన్ని, శరీరాన్ని కప్పి ఉంచాలి. బయటికి వెళ్లడానికి 15 నిమిషాల ముందు సన్‌స్క్రీన్‌ని అప్లై చేసుకోవాలి. వీలైతే మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లడం మానుకోవాలి. బయటకు వెళ్లడం తప్పనిసరి అయితే

పదే పదే నీరు తాగుతూ ఉండాలి. అలాగే సీజనల్ పండ్లను తినాలి. వాటర్ కంటెంట్ ఉన్న పండ్లను ఎక్కువగా తీసుకోవాలి.

ఈ సీజన్‌లో చర్మంపై ఎలాంటి మచ్చలు కనిపించినా.. అకస్మాత్తుగా వీపుపై దద్దుర్లు కనిపించినా.. వెంటనే వైద్యులను సంప్రదించాలి. సకాలంలో చికిత్స చేస్తే చర్మవ్యాధులు తీవ్రతరం కాకుండా నివారించవచ్చు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68